పూర్తి రక్షణకు 'బైసన్' బ్రాండ్ టార్పాలిన్నే యెన్నుకోవండి
BISON BRAND
మాన్యుఫాక్చరర్స్: కార్గో టార్పాలిన్ ఇండస్ట్రీస్
కె. పి. ఎస్. రోడ్, పి. బి. నెం. 6566.
బెంగుళూరు - 560002. (ఫోన్: 224326)
స్పష్టమైన అక్షరాలు — ఇంగ్లీషులో వ్రాయండి.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 251 - Licenced to post Without prepayment — హైదరాబాదు - శుక్రవారం - 19-4-1985 - సంపుటం 72 - సంచిక: 19 - పుటలు: 8 - వెల: 70 పైసలు ★ HYDERABAD EDITION

అవును... శాలోఫెన్ బాధానివారిణి మాత్రలు
ఉలవ్వా, వ్రా, పంటన్నా ఒళ్లుపట్టాలంటే వెంటనే పోగొడ్తాయి

# ప్రణాళికా లక్ష్యాలపై ప్లానింగ్ కమిషన్‌తో ఎన్.టి.ఆర్. విభేదాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

ఆంధ్రప్రదేశ్ ఏడో పంచవర్ష ప్రణాళిక (1985-90) పెట్టుబడి రు. 6200 కోట్లుగాను, వార్షిక ప్రణాళిక (1985-86) పెట్టుబడి రు. 810 కోట్లుగాను ప్రణాళికా సంఘం నిర్ణయించింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా॥ మన్మోహన్‌సింగ్‌తో నేడు జరిపిన సమావేశంలో ప్రస్తుతం ఏవి జరగడానికి వీలుగా తాత్కాలికంగా ఈ నిర్ణయం జరిగినట్లు అధికార పూర్వకంగా ప్రకటించారు.

కేంద్రం అమ్మకం పన్ను, కస్టమ్స్ సెంట్ పన్నుకు ప్రవేశపెట్టడం, మార్కెట్ నుండి తీసుకునే ఋణాలను కేంద్రం, రాష్ట్రం మధ్య పంపిణీ చేయడం వంటి ముఖ్యమైన సమస్యలు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో యింకా పరిశీలనలో వున్నాయని, అవరిష్కృతంగా వున్నాయని, ఈ ఆర్థిక పరిస్థితిలో రాష్ట్ర ప్రణాళికకు లభించే వనరులు బాగా తక్కువగా వున్నట్లు కనిపిస్తాయని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి. రామారావు ప్రణాళికా సంఘానికి చెప్పారు.

అయితే భారత్‌లో ప్రణాళికా పద్ధతి కొనసాగేట్లు చూచేందుకు వార్షిక ప్రణాళికను, 7వ పంచవర్ష ప్రణాళికను రూపొందించడం అవసరమని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా॥ మన్మోహన్ సింగ్ ముఖ్యమంత్రికి వివరించారు.

చర్చల సందర్భంగా గుర్తించిన ద్రవ్యధారాల ప్రాతిపదికన నిర్మాణించిన "తాత్కాలిక ఏర్పాటు" ప్రకారం వార్షిక ప్రణాళిక పెట్టుబడి రు. 810 కోట్లుగాను ఏడో పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి రు. 6,200 కోట్లుగాను, ఖరారు చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌కు అరవ పంచవర్ష ప్రణాళిక తేలాయింపు రు. 2,100 కోట్లు 1984-85 వార్షిక ప్రణాళిక పెట్టుబడి రు. 918 కోట్లు.

## ఎన్టీఆర్ వివరణ

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని కలుసుకున్నారు.

ఆ తరువాత పత్రికలవారితో మాట్లాడుతూ తాము ప్రధానితో తెలుగుగంగ పోలవరం ప్రాజెక్టులతో సహా వివిధ పథకాలను గురించి సంప్రతింపులు జరిపామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

శాసనసభ రద్దును గురించి, వ్యవహారాలపై ప్రయోజనార్థం తమ ప్రభుత్వం సంకల్పించిన పిలిగిల్ విందో సహకారాన్ని గురించికూడా తాము ప్రధానితో చర్చించామని శ్రీ రామారావు అన్నారు.

హైదరాబాదు విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగానూ, విశాఖపట్నంలోను స్వేచ్ఛా వాణిజ్యమండలంగానూ చేయవలసిందిగకూడా తాము ప్రధానిని అర్థించామని ఆయన అన్నారు.

తమ కోర్కెలను పానుభూతితో పరిశీలించగలమని ప్రధాని చెప్పినట్లు శ్రీ రామారావు వెల్లడించారు.

తాము ఉక్కు శాఖమంత్రి శ్రీ వసంత సాఠేను కూడా కలుసుకొని విశాఖపట్నం ఉక్కు కర్మాగార నిర్మాణాన్ని త్వరితం చేయమని అర్థించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

విశాఖ కర్మాగారానికి పరిశ్రమలు కేటాయించడానికి తాము ప్రయత్నించగలమని, మొదటిదశ 1989కి పూర్తికాగలదని శ్రీ సాఠే తమకు చెప్పారని శ్రీ రామారావు అన్నారు.

రాష్ట్రం ఏడవ ప్రణాళికకు రు. 7600 కోట్లు. వార్షిక ప్రణాళికకు 1176.30 కోట్లు లక్ష్యంగా నిర్ణయించాలని తాము ప్రణాళికా సంఘానికి చెప్పామని ఈ లక్ష్యాలను దిగుమతులకు తాము సమర్థించేదిలేదనీ శ్రీ రామారావు అన్నారు.

తాము ప్రధానిని కలిసినప్పుడు రాష్ట్ర ప్రణాళికను గురించి చర్చించలేదని ఆయన అన్నారు.

7వ ప్రణాళికకు కాని వార్షిక ప్రణాళికకు కాని తాను నిశ్చయంగా ఇంత పెట్టుబడి అని తాను దేనీ ఆమోదించలేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ఇది తాత్కాలిక ఏర్పాటు మాత్రమేనన్నారు.

మూడు కీలక సమస్యలపై జాతీయాభివృద్ధి మండలి నిర్ణయం తీసుకున్నాక ఈ రెండు ప్రణాళికలను ఖరారు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మూడు సమస్యలు కేంద్ర అమ్మకపు పన్ను వసూళ్ళకవ్‌సైన్ మెంటు పన్ను ఋణాల పేరుతో ద్వారా రాష్ట్రాలకు పంపిణీ అయ్యే నిధులకు సంబంధించినవి.

ఈ సమస్యలు జాతీయ అభివృద్ధి మండలి స్థాయిలో పరిష్కారం అయితే తప్ప తమ ద్రవ్యధారాల పరిస్థితిఏమిటో తమకు తెలియదని శ్రీ రామారావు అన్నారు.

## రాయబారుల వేషంలో రహస్య గూఢచారులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

సోవియట్ యూనియన్, ఫ్రాన్స్, పోలండ్ తూర్పు జర్మనీలకు చెందిన 11 మంది దౌత్యాధికారులే తమ దేశాల తరపున గూఢచారులుగా పని చేశారని కుమార్ నారాయన్ గూఢచార కుట్రకేసుకు సంబంధించిన చార్జిషీటు వెల్లడించింది.

ప్రభుత్వ రహస్య పత్రాల వెల్లడి కేసుకు సంబంధించి కుమార్ నారాయన్‌తో సహా 19 మంది నిందితులకు యివాళ చార్జిషీటు కాపీలను అందచేశారు.

న్యూఢిల్లీలోని రాయబార కార్యాలయాల్లో ఈ దేశాల తరపున దౌత్యవేత్తలుగా పని చేయడానికి వచ్చిన 11 మంది మన ప్రభుత్వం నుండి అత్యంత కీలకమైన పత్రాలను తమ దేశాలకు చేరవేయడంలో గూఢచారులుగా ప్రవర్తించారని ఈ చార్జిషీటు పేర్కొన్నది.

పోలండ్ రాయబార కార్యాలయంలోని వాణిజ్య విభాగంలో పనిచేసే రాయబారి శ్రీ జాన్‌హిబర్కొ ఒక సందర్భంలో కుమార్ నారాయన్‌ను బెదిరించి సమాచారాన్ని రాబట్టినట్టు ప్రభుత్వం ఈ చార్జిషీటులో ఆరోపించింది.

భారత ఆర్థిక విధానాలకు విదేశీ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలు పెట్టుబడులకు సంబంధించిన సమాచారం తెలిస్తే ఇవ్వకపోయినట్లయితే, కుమార్ నారాయన్ పని చేస్తున్న మానెక్‌లాల్ ఇండస్ట్రీస్‌లో తమ దేశం పూర్తిగా తెగతెంపులు చేసుకుంటుందని పోలండ్ రాయబారి హెచ్చరించాడు. ఇప్పుడు శ్రీ హిబర్కొను మన దేశం నుండి వంపేశారు.

ఈ బెదిరింపు తర్వాత బ్రోకాయి లోని మానెక్‌లాల్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ టి. మానెక్‌లాల్ కూడా కుమార్ నారాయణ్‌ను సంప్రదించి పోలండ్ అధికారుల విన్నపాన్ని మన్నించవలసిందిగా కూడా సలహా ఇచ్చారని ఈ చార్జిషీటు వివరించింది.

తూర్పుజర్మనీ రాయబార కార్యాలయంలోని ఆర్థిక వ్యవహారాల అధికారి శ్రీ బేకర్ కూడా ఇదేరీతిగా సమాచారాన్ని అడిగారనీ మానెక్‌లాల్‌తో ఆయన సంప్రదించిన తర్వాత దానికి సంబంధించిన పత్రాలు చేతులు మారాయని కూడా ఈ చార్జిషీటు తెలిపింది.

మానెక్‌లాల్ సంస్థకు ఢిల్లీ ప్రాంతీయ మేనేజరుగా పనిచేసిన కుమార్ నారాయణ్ కార్యాలయంనుండి స్వాధీనం చేసుకొన్న ఒకటి పత్రాలలో 95 పత్రాలు అత్యంత కీలకమయినవి. వీటిని ఐయటకు పొక్కనీయడం దేశభద్రత. సంక్షేమానికే ప్రమాదకరమని ఈ చార్జిషీటులో ప్రభుత్వం తెలియచేసింది.

స్వాధీనం చేసుకున్న పత్రాలపై జరిపిన దర్యాప్తును బట్టి, ఈ పత్రాలలోని సమాచారం తమ దేశాలకు పరోక్షంగా గానీ ప్రత్యక్షంగాగానీ ఉపయోగపడగలదని ఈ చార్జిషీటులో ప్రభుత్వం వివరించింది.

స్వాధీనం చేసుకొన్న పత్రాలలో 37 పత్రాలు ప్రధానమంత్రికీ అయన ప్రిన్సిపల్ సెక్రటరీకీ మధ్యనడిపిన అధికార సంప్రదింపులకు సంబంధించినవి. ఇవి ప్రధాని కార్యాలయం నుండి కుమార్ నారాయణ్‌వద్దకు సరుచుకుంటూ వెళ్ళాయి వీటిలో 16 అత్యంత కీలకమయిన పత్రాలు.

ప్రభుత్వ రహస్యాలను బయటకు చేరవేసే ముఠా పట్టుబడేనాటికి శ్రీ ఏ. సి. అలెగ్జాండర్ ప్రధానమంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఈ కేసులోని 188 మంది సాక్షులలో ఈయన కూడా ఒకరు. పోలీసులముందిచ్చిన వాఙ్మూలంలో శ్రీ అలెగ్జాండర్ ఇచ్చిన సాక్ష్యాధారాలను కూడా ఈ చార్జిషీటులో చేర్చారు

"ప్రధాని కార్యాలయానికి వచ్చే టెలిగ్రాంలను, ముఖ్యమైన కాగితాలను నా పి.ఎ. (పర్సనల్ అసిస్టెంట్) టి.ఎన్. ఖేర్ తీసుకొని వాటిమీద ఒక డాక్‌పాడ్ తయారుచేసి నాకు పంపేవాడు. అవన్నీ చూసి, వాటిమీద నా అభ్యర్థనను వ్రాసి తిరిగి అయనకే పంపేవాడిని. ఇదంతానికి సంబంధించిన తదుపరి చర్యలుకూడా ఖేరే తీసుకునేవాడు" అని శ్రీ అలెగ్జాండర్ తన ప్రకటనలో తెలియచేశాడు. (ఈ కేసులోని 19మంది నిందితులలో టి.ఎన్. ఖేర్ కూడా ఒకడు)

ఖేర్ జోక్యం లేకుండా తన కార్యాలయం నుంచి ఒక్కపత్రం కూడా బయటకు వెళ్ళకూడదని శ్రీ అలెగ్జాండర్ తెలిపాడు.

రాష్ట్రపతి కార్యాలయం నుండి బయటకు వెళ్ళిన 28 కీలకపత్రాలు కూడా దేశ సమైక్యతకు ప్రమాదం కలిగించేదేనని ఈ చార్జిషీటులో పేర్కొన్నది.

మే 2వతేదీనాటికి నిందితుల సందర్భికి జ్యూడిషియల్ నిర్బంధాన్ని పొడిగిస్తూ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు.

## అవినీతికి పాల్పడే పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు: ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

పోలీసుశాఖలో అవినీతిని, రాజకీయాలను ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ గర్హించారు, రాజకీయనాయకులు పోలీసుశాఖలో జోక్యం కలుగ చేసుకోవటమూ, శాఖ అంతర్గత రాజకీయాలోకూడా జోక్యం కలుగుతున్నాయనీ ఈ రెండు రకాల రాజకీయాలూ, అవినీతి అంతంకావాలనీ ఆయన అన్నారు.

అవినీతి సహించబడగనే సందేశం అన్నిస్థాయిల్లోని పోలీసులకు స్పష్టం కావాలనీ, అవినీతికి పాల్పడే పోలీసులపై తీసుకునేధైర్య కఠినమైనదిగానూ, ఇతరులు అవినీతికి పూనుకోకుండా నిరోధించేదిగానూ వుండాలనీ ప్రధాని అన్నారు.

పోలీసు డైరెక్టర్ జనరల్ల, ఇన్‌స్పెక్టర్ జనరల్ల, రహస్య సమాచార శాఖల అధికారుల సమావేశంలో ప్రధాని ప్రసంగించారు. బయటివారి జోక్యాన్ని అంతర్గతంగా జరిగే మోసాన్ని అంతం చేయటానికి సమర్థమైన చర్యలు తీసుకోవాలని ప్రధాని కోరారు.

దేశంలో నేరాలూ, వీధిరౌడీకాండ పెరిగిపోతున్నాయనీ, రహస్య సమాచారశాఖ నేకరించిన సమాచారాన్ని సక్రమంగా అందింపచేయడంద్వారా ఈ పెరుగుదలను అరికట్టాలనీ ప్రధాని అన్నారు.

ఇంతవరకు పోలీసులు నిర్వహిస్తూ వచ్చిన పనులను నిర్వహించటానికి యిప్పుడు సెంట్రల్ రిజర్వ్ దళాలను, పరిహద్దు భద్రతా దళాలను, అభిరక్షా సైన్యాన్ని సైతం ఏర్పిస్తున్నారనీ, అందుకున తరమైన, అవాంఛనీయమైన ఈ పరిస్థితి అంతంకావాలనీ ప్రధాని అన్నారు.

పోలీసులు సమర్థంగా పనిచేయాలంటే వారికి అత్మవిశ్వాసం అవసరం అని ప్రధాని అన్నారు. తక్కువ ఉద్యోగ పరిస్థితులు, మేలైన వేతనాలు, గృహవసతి సదుపాయాలు మున్నగునవి కల్పించడం ద్వారా పోలీసులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని ప్రధాని కోరారు.

రహస్య సమాచారశాఖవారు సరియైన సమాచారాన్ని సకాలంలో సేకరిస్తే ఏపరిస్థితినైనా అదుపు చేయటానికి అంతగా బలప్రయోగం అవసరం వుండదని ప్రధాని అన్నారు.

ఒకరాష్ట్రపు నేరస్థులు మరో రాష్ట్రంలో ఆశ్రయం పొందకుండా వివిధరాష్ట్రాల పోలీసుశాఖల మధ్య సమన్వయం మరింత పెంపొందాలని ప్రధాని సూచించారు.

సమాజంలోని అన్నివర్గాలవారూ పోలీసులు ప్రజాబంధువులు అని భావించే స్థితి రావాలని ప్రధాని అన్నారు.

పోలీసు వ్యవస్థ మొత్తం టీటు కాన్‌స్టేబుల్‌పై ఆధారపడి వుంటుందని, అతడి సమస్యలను, ఇబ్బందులను అతడుఎదుర్కొంటే పద్ధతులను అత్యున్నతస్థాయిలోవుండే పోలీసు అధికారులు పూర్తిగా అవగాహన చేసుకోవాలనీ ప్రధాని కోరారు.

పోలీసులకు ఆధునిక పరికరాలు సమకూర్చడం చాలా అవసరమని ప్రధాని అభిప్రాయపడ్డారు.

అయితే అంతకన్నా ముఖ్యమైనది పోలీసులకు ఎన్నికకప్పుడు మేలైన పద్ధతులలో శిక్షణ యివ్వటం అని అయన అన్నారు. శిక్షణ యిచ్చేందుకు మేలైన పోలీసు అధికారులను ఎంపిక చేసుకోవాలని అన్నారు.

## ప్రభుత్వానికి కొరుకుపడని సహకార సంస్థల ఎన్నికలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18:

సహకార సంస్థలకు ఎన్నికలు జరిపే విషయం రాష్ట్రప్రభుత్వానికి కొరుకుపడని సమస్యగా తయారయింది. ఈ విషయాన్ని గురించి మంత్రివర్గం రెండు రోజులు దీర్ఘంగా చర్చించి, ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోలేక పోయింది. దీనిపై నిర్ణయం తీసికొనే బాధ్యతను ప్రధాన కార్యదర్శికి, ఆహార వ్యవసాయ శాఖ, సహకార శాఖ కార్యదర్శులకు అప్పగించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది

సహకార సంస్థలకు 82 లో ఎన్నికలు జరిగాయి, డైరెక్టర్ పదవీ కాలపరిమితి గత మార్చి 15 వ తేదీతో పూర్తయి పోయింది. వీటికి మరల ఎన్నికలు జరపవలసి ఉంది. అయితే ఎన్నికలు జరపకుండా, పెర్సన్ ఇన్ చార్జీలను నియమించాలని ముఖ్యమంత్రి భావించడం, కొందరి నియామకం జరగడం, దానిపై దాంకు అధ్యక్షులు కోందరు హైకోర్టుకు వెళ్ళడం, తిరిగి మామూలు పరిస్థితి ఏర్పడడం జరిగింది. ప్రభుత్వం ఎన్నికలు జరపవలసి వస్తుందని ఆశించి ఎన్నికలు జరపకపోవడానికి కారణం ఏమిటో తెలియదు. జిల్లా కేంద్ర సహకార బాంకుల అధ్యక్షులలో అత్యధిక సంఖ్యాకులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ఉండడం ఇష్టం లేకనే వారి పదవీ కాలం పూర్తయి పోయిందన్న కారణంపై వారిస్థానే కలెక్టర్లను పెర్సనల్ ఇన్ చార్జీలను వేసారని బాంకుల అధ్యక్షులు చెబుతున్నారు. 82 ఎన్నికలకు ముందు జిల్లా బాంకు కలెక్టరు అధ్వర్యంలోనే ఉన్నాయి. వీరి కాలంలో బాంకులు సాధించిన ప్రగతి ఏమీ లేదని రిజర్వు బాంకు నివేదికలో పేర్కొనబడినట్లు తెలుస్తోంది. సాధారణంగా జరిగేమని తరిగి ఎన్నికలయ్యేవరకు ఉన్న డైరెక్టర్లనే కొనసాగించడం శ్రీ రామారావు అధ్వర్యంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించినప్పుడు. అదే

| 6 వ పేజీ చూడండి |

## అమెరికన్ ప్రభుత్వానికి లోక్‌సభ తీవ్ర అదిక్షేపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

భారతదేశంలోని నిక్కుల పరిస్థితిపై అమెరికన్ కాంగ్రెస్‌కుచెందిన ఒక ముఠా నిర్వహించిన విచారణను లోక్‌సభ ముక్తకంఠంతో ఖండించింది. ఇలాంటి చర్యలను భారత్ సహించబోదని అమెరికన్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

అమెరికన్ కాంగ్రెస్ మానవహక్కుల సంఘం పేరిట వ్యవహరిస్తున్న ముఠా కాంగ్రెస్ భవనం ఎనెక్సీలో జరిపిన యీ విచారణపై లోక్‌సభ ప్రత్యేక చర్చ జరిపింది.

బస్తీకరణ సమాధానం యిస్తూ విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీ కుర్షీద్ ఆలం ఖాన్, "అమెరికన్ ప్రభుత్వానికి మీద నిజంగా మా మిత్రులైతే ఇలాంటివాటిని జరుగనివ్వకూడదని గట్టిగా చెప్పాం" అన్నారు.

"ఇలాంటి వ్యవహారంపై ప్రభుత్వం చర్య తీసుకోవలసివస్తే ఆవంతి దేశం ఎంత బలియమైనదైనాసరే భయపడబోము" అని ఆయన అన్నారు.

ఇలాంటి కీర్తనను అనుమతించిన అమెరికా ప్రభుత్వాన్ని లోక్‌సభలోని అన్ని పక్షాల సభ్యులూ తీవ్రంగా బండించారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో మానవ హక్కులను అణచివేసింది అమెరికాయేనని వారు అన్నారు.

అమెరికా, బ్రిటన్, కెనడాలలో నిక్కు తీవ్ర వాదుల ఎనల కనపరచబడుతున్న ఆదరణను శ్రీ ఖాన్ ఖండించారు.

నిక్కులు తమ సమస్యలకు అమెరికా కెనడా, బ్రిటన్‌లో పరిష్కారం లభించదన్న విషయాన్ని గ్రహించాలనీ, వారి సమస్యలు ఈ దేశంలో మాత్రమే పరిష్కారం కాగలవనీ శ్రీ ఖాన్ అన్నారు. నిక్కుల కోరికలను వీలైనంత మేరకు దేశ నాయకత్వం ఆమోదించిందనీ అయితే కొన్ని సిద్ధాంతాలను త్యాగం చేయటం సాధ్యంకాదని ఆయన అన్నారు.

భారతదేశపు అంతరంగిక వ్యవహారాల్లో ఎలాంటి జోక్యాన్ని సహించబోమని అయన స్పష్టంచేశారు.

ఖలిస్తాన్ నాయకులమని చెప్పుకుంటున్న చౌహాన్, ధిల్లాన్‌ల సహచరులిద్దరు రాష్ట్రపతి భవన్‌లో మకాం చేశారని శ్రీ ఠాకూర్ చేసిన ఆరోపణను ప్రస్తావించి శ్రీ ఖాన్, వారర్కడ ఎలా మకాం చేయగలిగారో చెప్పటంకష్టమన్నారు. దేశీయాంగమంత్రి తీవ్ర వ్యవహారం పరిశీలించవలసిందిగా కోరామన్నారు.

## అమెరికా కార్యాలయం వివరణ

పంజాబ్ పరిస్థితిపై అమెరికన్ కాంగ్రెస్ భవనం ఎనెక్సీలో విచారణ సమావేశాన్ని నిర్వహించింది. హ్యూమన్ రైట్స్ ఇంటర్నెట్ అర్గనైజేషన్ అనే ప్రైవేటు సంస్థ అని ఆ సంస్థతో అమెరికన్ కాంగ్రెస్‌కు ఎలాంటి సంబంధంలేదని రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో వివరించింది.

అమెరికా విదేశాంగశాఖను కాంట్రాక్టుపై పనులు చేసిపెట్టే కాలిఫోర్నియా ప్రొఫెసర్ లియోనార్డ్ విదేశాంగశాఖ మానవహక్కుల విభాగంలో శిక్షణకు కొత్తగా చేరిన ఒక మహిళ హాజరైన మాట నిజమేనని ప్రొఫెసర్ లియోనార్డ్ అభిప్రాయాలు ఆయన స్వంతమని సమావేశంలో పాల్గొన్న సహిళకు విదేశాంగ శాఖ అనుమతిలేదని ఈ ప్రకటన వివరించింది.

అమెరికన్ కాంగ్రెస్ భవనాలలోని సమావేశం హాళ్ళను ప్రజలకు అద్దెకిచ్చే అధికారం ఉన్నదనీ, పంజాబ్ పరిస్థితిపై కాంగ్రెస్ సంఘం విచారణ అటూ ఏదీ జరగలేదనీ ఈ ప్రకటన పేర్కొన్నది.

## అహ్మదాబాద్‌లో ప్రశాంత పరిస్థితి

అహ్మదాబాద్, ఏప్రిల్ 18

రెండు రోజులుగా హింసాత్మక సంఘటనలలో అట్టుడికిపోయిన అహ్మదాబాద్ నగరం తూర్పుజంటా దాదాపుప్రశాంతంగానే ఉంది. నిన్న పోలీసు కాల్పుల్లో ఒకడు మరణించిన దక్షిణ గుజరాత్‌లోని సూరత్ పట్టణంలో కూడా తూర్పు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

అహ్మదాబాద్‌లో పరిస్థితి మెరుగు పడుతున్నందువల అక్కడి రేవు కర్ఫ్యూ సడలించాలని అధికారులు ఆలోచిస్తున్నారు.

ఇదిలా వుండగా రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమకారుల విలుపు నందుకుని జైల్ భరో ఆందోళనకు సిద్ధమవుతూ రాజీవ్ గ్రామంలో 350 మంది బరోడాలో 150 మంది అరెస్టయ్యారు. అక్కడక్కడా చెదురుమదురుగా రాళ్ళుదుర్విన సంఘటనలు కూడా జరిగాయి.

## చవాన్ ప్రకటన

గత రెండు రోజులుగా దౌర్జన్య సంఘటనలు నెలకొన్న అహ్మదాబాద్‌లో పరిస్థితి అదుపులో ఉన్నప్పటికీ ఉద్రిక్తంగా ఉందని దేశీయాంగ శాఖమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

అహ్మదాబాద్‌లో రిజర్వేషన్‌ల సమస్య సృష్టించిన ఘర్షణలపై లోక్‌సభలో ఒక ప్రకటనచేస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు.

## విద్యార్థి నాయకుల విడుదల

రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమ కారులలో చర్చలు జరుపడానికి మార్గాన్ని సుగమంచేసే కృషిలో భాగంగా జాతీయ భద్రతాచట్టంక్రింద అరెస్టయిన ఒక నెల రోజులుగా అరెస్టయిన విద్యార్థి నాయకులను గుజరాత్ ప్రభుత్వం నేడు విడుదల చేసింది.

## కేంద్ర సిబ్బందికి ఐదు రోజుల వారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

వారంలో ఐదురోజులు పని పద్ధతికి ప్రభుత్వం జరగీకరించింది. ఉద్యోగులు మొత్తం 37న్నర గంటలు పనిచేయాలి.

సమిష్టి సంప్రతింపుల స్థాయి సంఘం సమావేశం 12వ తేదీన జరిగింది. అప్పుడు ప్రభుత్వం ఈ పద్ధతి ప్రవేశపెట్టడానికి అమోదం తెలిపింది.

ప్రయాణ సమస్య ఒకటి వున్నందున పని గంటలు మూడు విడతలుగా విభజిస్తారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు, ఉ 9.30 నుంచి సా. 5.30 వరకు, ఉ. 10 నుంచి సా. 6 వరకు నిర్ణయించారు. విరామం అరగంట మాత్రమే.

ఇదివరలో ఈ సూత్రంపై చర్చలు జరిగినపుడు ప్రభుత్వం పరిపాలనా సిబ్బందికి మాత్రమే పద్ధతిని గట్టిగా వాదించింది. కాని ఆపరేషనల్ సిబ్బందికి కూడా చేర్చాలని ఉద్యోగులు కోరారు.

రెండు పనిరోజుల సత్వరం పూర్తవడానికి గాను రెండు సెలవులు కోసివేయాలని ప్రభుత్వం ఇదివరలో సూచించింది. కాని ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పుడు అ తగాదా కూడా పరిష్కారమయింది.

ఉద్యోగి వారంలో ఇక నుంచి 37 1/2 గంటలు పనిచేస్తాడు. గనుక ఇదివరకు చేసేపని దంటల కంటె ఏమి తగ్గదం జరుగదని ఉద్యోగుల ప్రతినిధులు వాదించారు.

## ఎన్టీఆర్ పాలనలో అభివృద్ధి కన్నా ఎలక్షన్, సెలక్షన్, కలెక్షన్‌లు ఎక్కువ

నల్గొండ, ఏప్రిల్ 18:

రాష్ట్ర ప్రభుత్వ నడక గాలిపోయిన సైకిల్‌లాగా ఉందని అందువల్ల అభివృద్ధి కార్యక్రమాలు దుంటుపడ్డాయని కేంద్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య నేడు నల్గొండ నియోజకవర్గం ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ విమర్శించారు.

"ఎన్.టి.ఆర్, అప్పుడు తెలుగుదేశం అన్నాడు" నేడు భారతదేశం అంటున్నాడు, ఇంకా ప్రపంచదేశం అంటాడు. చివరకు దేశాన్ని ఏమి చేస్తాడో అని అంజయ్య ప్రజలను ప్రశ్నించారు.

భవనం వెంకటరాం ముఖ్యమంత్రి అయినప్పుడు శ్రీ రామారావు నోట్లో అట్టు పెట్టాడు. అప్పుడు కాంగ్రెస్ (ఐ) అట్టు బాగాఉంది. తర్వాత కాంగ్రెస్(ఐ) అట్టు బాగా లేదంట అని శ్రీ అంజయ్య చమత్కరించారు.

శ్రీ ఎన్.టి.ఆర్. క్యాబినెట్లో ఉన్నవాడు చాలావరకు కాంగ్రెస్‌వాడే అనాడు తెల్లబట్టలు వేసుకుంటే పాపాత్ములై ఇప్పుడు నలుపు బట్టలు వేసుకుంటే పుణ్యాత్ములయ్యారా అని ప్రశ్నించారు.

నిమిషానికొకసారి చొప్పున ఎన్.టి.ఆర్ అయ్యాడు ఇప్పుడు తాంత్రిక విద్యలతో ప్రజల పూజలు చేసి దేశ ప్రధాని కావాలని ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి హోదాలో తాంత్రిక విద్యలు సాగిస్తుంటే తనకు బాధాకరంగా ఉందని శ్రీ అంజయ్య అన్నారు, అలాంటి వ్యక్తికి మీత్రపజలు ఉన్నగ్రహాలుగా మారి పదవుకు ఇవ్వడంలో పనియమన్నారు.

పరిశ్రమలు ప్రాజెక్టులు స్థాపించి ఉద్యోగాలివ్వాలి కాని రక్తపాతం అంటూ మాట్లాడితే ప్రయోజనంలేదని శ్రీ రామారావుకు ఆయన సలహా ఇచ్చారు.

దేశంలో ప్రాంతీయతత్వం లేపి దేశాన్ని ముక్కచెక్కలుచేసి వెనుకటి రాజులు సామంతరాజుల పాలనలోకి తీసుకొని వెళ్ళడానికి శ్రీ రామారావు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.

నల్గొండ ప్రాంతం అభివృద్ధికి శ్రీశైలం ఎడమకాల్వకు నల్గొండ మంచినీటి పథకమయిన ముప్పారం నీటి పథకానికి తాను ముఖ్యమంత్రిగా ఉండి డబ్బు మంజూరు చేశానని అయితే ఆ పథకాలు తెలుగుదేశం పథకంలాగా కుంటుపడ్డాయని అయన విమర్శించారు.

శ్రీఎన్.టి.ఆర్ పాలనలోఅభివృద్ధికంటే శోషణం ఎలక్షన్ సెలక్షన్ కలెక్షన్‌లు ఎక్కువని అయన అన్నారు.

శ్రీ ఎన్. టి. ఆర్, తన ఆస్తులను వివరించారని పెడుతున్నారని దేనిపైన అయినా ఆయన రుస్సువడితే దానిని తన దిగా చేసుకునేదాకా నిద్రపోరని విజాం పోయిన శ్రీ రామారావు మరో నిజాం లాగా తయారవుతున్నారని శ్రీ అంజయ్య ఆరోపించారు. చిట్యాల, ఏట్టూరు తిప్పర్తి గడ్డంవాడి ఎరపెల్లి సభల్లో అంజయ్య ప్రసంగించారు. నల్గొండ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గుత్తా మోహన్‌రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కానపండలికి వైస్‌చైర్మన్ శ్రీ చక్రపాణి మాజీ మంత్రులు వి. పుడుశోత్తమరెడ్డి, సన్నవేని రాజకుమారి జిల్లా కాంగ్రెస్(ఐ) అధ్యక్షులు శ్రీ చకిలం శ్రీనివాసరావు కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి గుత్తా మోహన్ రెడ్డి ప్రసంగించారు. (కం)

## తె. గంగ పథకాన్ని రాష్ట్రం మార్చింది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

తెలుగుగంగ ప్రాజెక్టుపథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్చిందనీ, ఈ ప్రాజెక్టు మొదట సాంకేతిక పరమయిన అమోదాన్ని పొందవలసి వుందనీ, లోక్‌సభలో నేడు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ శంకరానంద్ తెలుపుతూ, ఈ పథకం అమలును ఎలాంటి హామీ ఇవ్వడానికీ నిరాకరించారు.

దీనిపై తె. దే. పక్షనేత శ్రీ మాధవ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టువల్ల విస్థాపితులయ్యే ప్రజలకు పరిహారం, పునరావాసం విషయాలపై నిపుణుల బృందం కాన్ని సిఫార్సులు చేసినట్లు నిన్ననే పత్రికలలో వార్తలు వచ్చాయనీ, దీనిని బట్టి ఈ ప్రాజెక్టుకు అతిత్వరలోనే మంజూరు లభించవచ్చునని తాము భావించామనీ, కాని ఇప్పుడు మంత్రి ఇందుకు భిన్నంగా మాట్లాడుతున్నారనీ అన్నారు.

సభ్యుడు ముందుగా ప్రాజెక్టు వివరాలను, పథకాన్ని, నిపుణుల బృందం సిఫార్సులను పరిశీలించిన తర్వాత మాట్లాడవలసినదిగా మంత్రి కోరారు.

★ మధ్

## నోటీసు

### IV అడిషనల్ జడ్జికోర్టునందు

సిటీసివిల్ కోర్టు హైద్రాబాద్‌వద్ద

O. S. No. 240 of 1978

Between

నరసింహులు —వాది

మరియు

రామకృష్ణ మరియు ఇతరులు

—ప్రతివాదులు

To

1. విజయకుమార్ s/o లేట్ బాలయ్య ఎగైన్స్ కాంట్రాక్టరు, దర్గారోడ్డు గుల్బర్గా.
2. శ్రీమతి బాసమ్మ
w/o లేట్ బాలయ్య
R/o. దర్గా రోడ్, గుల్బర్గా.

పై పేరుగల వాది రద్దుపర్చుటకు మరియు అక్కౌంట్స్ నిమిత్తం మీ మీద దావా వేసి యున్నాడు. సదరు దావా 1985 ఏప్రిల్ 20 నాటికి బాయిదా పడి వున్నది. సదరు దినము ఉ 11.00 గంటలకు మీరు కోర్టుకు హాజరు కాని పక్షంలో, మీ పరోక్షంలో విషయం చట్ట ప్రకారం తీర్మానించబడును.

ఉత్తర్వుల్లో

కె జి. శాస్త్రి

వాది తరపు అడ్వకేట్

## కంపెనీ నోటీసులు

శ్రీ మారుతీ టెక్స్‌టైల్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: స్టేషనురోడ్డు, నగరి-517590 (ఆం.ప్ర)

1956 కంపెనీల చట్టాన్ని అనుసరించి, 640-బి సెక్షను క్రింద ఇవ్వబడిన నోటీసు:

తే 25-2-1985 దిన మద్రాసులో జరిగిన బోర్డులాఫ్ డైరెక్టర్ల సమావేశంలో బోర్డు డిరక్టర్లయిన ఇరువురి మేరకు శ్రీ పి. అర. శ్రీరాములునుపై కంపెనీకి తే 1-12-1984 నుండి ఒక్క సంవత్సరము పాటు మేనేజింగ్ డైరెక్టరుగా 1956 కంపెనీ చట్టనిబంధన క్రింద 269 సెక్షన్, దాటికి అన్వయించు ఏవైనా ఇతర నిబంధనను పరించి మరల నియమించుటకు పై కంపెనీ కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు చేయుటకు తలపెట్టి ఇందు మూలముగా ఈ నోటీసు ఇవ్వబడినది.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆజ్ఞమేరకు

(సం) యిం. పి. కృష్ణారెడ్డి

మద్రాసు-600006 డైరెక్టరు

13-4-1985

## సి. పి. డబ్ల్యు. డి.

### హైదరాబాద్

అనంతపూర్ వద్ద (ఆం.ప్ర) గలరీజనల్ పెస్టిసైడ్స్ రీసెర్చి అండ్ ట్రెయినింగ్ సెంటర్ కొరకు అపరేషనల్ బిల్డింగ్స్ నిర్మాణము (సిటి సరఫరా, కాంటరీ బిగింపులు, డ్రెయినేజితో సహా) పనికి గాను అమోదిత కాంట్రాక్టర్ నుండి అయితం రేటు పెంపర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైద్రాబాద్ సెంట్రల్ డివిజన్ నెం. 1, సివిల్ డబ్ల్యు డి, నిర్మాణ్ భవన్, సుల్తాన్ బజార్, హైద్రాబాద్ వారిచే తేది 29-4-85 మ. 3 గం. వరకు కోరబడుచున్నవి. అంచనా విలువ రూ. 5,06,271.

వరకటు మరియు పెనడు ఫారములకు గాను రూ. 100 + ఎస్.టి. (తిరిగి యివ్వబడదు) చెల్లించి బిడిసి దాఖలు పర్చి ఈ కార్యాలయం నుండి 27-4-1985 సా. 4 గం. వరకు పొందవచ్చును. davp 635 (31)/85

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

### అటవీ శాఖ

నెం. యస్ 2/741/1985

తేది: 6-4-1985

అటవీ ఉప-సంరక్షణాధికారి సా. అ. కార్యాలయము సంగారెడ్డి

### టెండరు నోటీసు

దిగువ తెల్పిన ముళ్ళ తీగ (Barbed wire) సరఫరా చేయుటకు గాను, సీలువేసిన టెండర్లు దిన 26-4-1985 సాయంత్రము 3.00 గం.ల వరకు అటవీ మండలాధికారి, సామాజిక అడవులు సంగారెడ్డి వారిచే స్వీకరించబడి, అవి అదే రోజున సాయంత్రము 3.30 గంటలకు తెరవబడును. జి. ఐ బార్బెడ్ వైర్ (Barbed wire) 12×12 గేజ్, 2 ప్లై 4 బార్బర్-7 60 నెం. మీ. దూరములో (Hot dipped veriety) ..... పరిమాణము (20) మె. ట.

ప్రతి టెండరు వెంబడి మొత్తము బాపును వైద్ యొక్క విలువపై 5% ధరావతు (EMD) స్టేటుబ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి సంగారెడ్డి నుండి అటవీ మండలాధికారి, సామాజిక అడవులు సంగారెడ్డి గారి పేరున యిచ్చిన డిమాండు డ్రాఫ్ట్ టెండరు వెంబడి జత పర్చవలెను మరిన వివరముల కొరకు మా కార్యాలయమును ఏ రోజులో సంప్రదించగలరు.

(సం) యస్. మనోహరరావు

అటవీ మండలాధికారి,

సామాజిక అడవులు,

సంగారెడ్డి.

DIPR No. 1015/Adl/C2/85

## ప్రకటన

కళ్ళకోళ్ళకు, చర్మవ్యాధులకు మొగుడు మొండివ్యాధుల చికిత్సకు విశ్వేయుడు, ప్రాయుడు, డాక్టర్ సైదా, రీసర్చిసెంటర్, పేరుగురాళ్ళ-522413 క్యాంపుగుంటూరు

## ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

## కూలీలకు పింఛను

కదిరి, ఏప్రిల్ 18

కదిరి తాలూకాలో భూమిలేని వ్యవసాయ కూలీల పింఛను పథకం కింద 4101 మందికి ఎంపిక చేశారు. ఈ పథకం కింద జిల్లాలోని మిగతా తాలూకాలన్నా కదిరి తాలూకాలోనే ఎక్కువ మందిని ఎంపిక చేశారు. దూర ప్రాంతాలలో వున్నవారికి పింఛనుసొమ్ము మనియార్డర్ల ద్వారా పంపుతున్నామని తహసీల్దారు శ్రీ మాధవశెట్టి చెప్పారు.

## భూ సేకరణ ప్రకటన

యల్ఏ1/243/85 తేది: 27-3-85

ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76చే సవరించబడిన 1894 సంవత్సరపు భూసేకరణ చట్టములో 6వ సెక్షన్ క్రింద జారీచేయబడిన ముసాయిదా డిక్లరేషన్.

ఆంధ్రప్రదేశ్ చట్టము 22/76చే సవరించబడిన భూసేకరణ చట్టంలోని 6వ సెక్షన్ క్రింద వరంగల్ జిల్లా కలెక్టరువారు ఎ-6-25 సెంట్లు విస్తీర్ణముగాని కొద్ది హెచ్చుతగ్గులతోగల క్రింది పొందుపరచిన షెడ్యూల్‌దాఖలా భూమి షోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారిచే పేదవారికి ఇండ్లస్థలములకు కేటాయించుటకుగాను ప్రజోపయోగము నిమిత్తము అవసరమై వున్నదని యిందుమూలముగా డిక్లేరు చేయుచున్నారు. అదే చట్టంలోని 3, 7 సెక్షన్‌ల క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకుగాను ఘనపురం తహశీల్‌దారుగారిని నియమించబడినది. ఆయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను ఉత్తర్వులు ఈయబడినది

చట్టములోని 17వ సెక్షన్‌లోని 1, 2 ఉపసెక్షన్‌ల క్రింద వరంగల్ జిల్లా కలెక్టరు వారు చట్టములోని 9/1 సెక్షన్‌లో ఉదహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేదీ నుండి 15 రోజుల కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమి స్వాధీనము చేసికొనబడునని నిర్దేశించుచున్నారు. సదరు భూమియొక్క పటము ఘనపురం తహశీల్ వారి కార్యాలయములో యున్నది. దానిని కార్యాలయము పనిచేయు వేళలలో తనికీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: వరంగల్, తాలూకా: ఘనపురం, గ్రామము: ముప్పారం

| సర్వే నెంబరు | భూమి యొక్క వివరణ | భూమి యొక్క లేక అక్రమణదారుని యజమాని పేరు | తీసుకొనుచున్న విస్తీర్ణము ఎకరము/సెంట్లు |
|---|---|---|---|
| 617 | ఖుష్కి | దూదేకుల అంకూసు<br>గొల్లపెల్లి పెద్దరాజయ్య<br>బుర్ర ఎల్లయ్య | పట్టెదారు కాస్తుదారు<br>" 1-10 గుంటలు |
| 620 | " | నూక దుర్గయ్య | పట్టెదారు 4-12 " |
| 621 | " | చింత క్రిష్ణమూర్తి<br>నూక దుర్గయ్య | పట్టెదారు<br>కాస్తుదారు 1.04 " |
| 622 | " | బొనగాని నర్సయ్య<br>గొల్లపెల్లి పెద్దరాజయ్య<br>బుర్ర జగన్నాథం<br>గొల్లపెల్లి శంకరయ్య<br>గొల్లపెల్లి బాలరాజు<br>గొల్లపెల్లి యాదగిరి | పట్టెదారు<br>కాస్తుదార్లు<br>" 3.26 "<br>"<br>"<br>" |
| 623 | " | బొనగాని వీరమల్లు<br>గొల్లపెల్లి నారాయణ | పట్టెదారు 1-14 "<br>కాస్తుదారు |
| 624 | " | ఎర్ర రాజయ్య<br>నూక గోపయ్య | పట్టెదారు 0-01 "<br>కాస్తుదారు |
| 626 | " | దిగగ కొమరయ్య<br>నూక గోపయ్య | పట్టెదారు 0-35 "<br>కాస్తుదారు |
| | | | 12-22 " |

(సం) అర్. పి. సింగ్

DIPR No. 1024/Adl/C2/85 జిల్లా కలెక్టర్, వరంగల్

## భూ సేకరణ ప్రకటన

ఎల్ఏ/243/85 తేది: 27-3-85

1928 సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76లచే సవరించబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో సెక్షన్ 4 క్రింద జారీచేయబడిన ముసాయిదా ప్రకటన.

వరంగల్ జిల్లా ఘనపురం తాలూకా ముప్పారం గ్రామములో ఉన్న క్రింది షెడ్యూలు దాఖలాభూమి పేదవారికి ఇండ్లస్థలములకై కేటాయించుటకు ప్రజోపయోగము నిమిత్తము అవసరమై ఉన్నదని వరంగల్ జిల్లా కలెక్టరుగారు భావించుచున్నందున 1923 సంవత్సరపు 38 వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76లచే సవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో 4వ సెక్షన్ యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీచేయడమయినది. వరంగల్ జిల్లా కలెక్టరు ఇందుమూలంగా ఘనపురం తహశీల్‌దారుగారి చట్టములోని సెక్షన్ 4/2 నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను నిర్వర్తించుటకై అధికారమిచ్చుచున్నాను.

చట్టములోని 17వ సెక్షన్‌లో 4వ సెక్షన్ క్రింద ఇది చాలా జరూరు విషయమైనదృష్ట్యా చట్టములోని సెక్షన్ 5-ఎ, నిబంధనలు దీనికి వర్తించవని వరంగల్ జిల్లా కలెక్టరుగారు నిర్దేశించుచున్నారు.

షెడ్యూలు

జిల్లా: వరంగల్, తాలూకా: ఘనపురం, గ్రామము: ముప్పారం.

| సర్వే నెంబరు | భూమి యొక్క వివరణ. | అక్రమణదారుడు లేక భూమి యొక్క యజమాని పేరు | తీసుకొనుచున్న విస్తీర్ణము సుమారు ఎకరము/సెంట్లు |
|---|---|---|---|
| 617 | ఖుష్కి | దూదేకుల అంకూసు<br>గొల్లపెల్లి పెద్దరాజయ్య<br>బుర్ర ఎల్లయ్య | పట్టెదారు కాస్తుదారు<br>" 1-10 గుంటలు |
| 620 | " | నూక దుర్గయ్య | పట్టెదారు 4-12 " |
| 621 | " | చింత క్రిష్ణమూర్తి<br>నూక దుర్గయ్య | పట్టెదారు<br>కాస్తుదారు 1-04 " |
| 622 | " | బొనగాని నర్సయ్య<br>గొల్లపెల్లి పెద్దరాజయ్య<br>బుర్ర జగన్నాథము<br>గొల్లపెల్లి శంకరయ్య<br>గొల్లపెల్లి బాలరాజు<br>గొల్లపెల్లి యాదగిరి | పట్టెదారు<br>కాస్తుదార్లు<br>" 3-26 "<br>"<br>"<br>" |
| 623 | " | బొనగాని వీరమల్లు<br>గొల్లపెల్లి నారాయణ | పట్టెదారు 1-14 "<br>కాస్తుదారు |
| 624 | " | ఎర్ర రాజయ్య<br>నూక గోపయ్య | పట్టెదారు 0-01 "<br>కాస్తుదారు |
| 626 | " | దిగగ కొమరయ్య<br>నూక గోపయ్య | పట్టెదారు 0-35 "<br>కాస్తుదారు |
| | | | 1[illegible]-22 " |

(సం) అర్. పి. సింగ్

DIPR No. 1024/Adl/C2/85 జిల్లా కలెక్టర్, వరంగల్

భవాని పిక్చర్స్ వారి "బలవాన్" హిందీ పిక్చర్ నిర్మాత శ్రీమతి కె. మంజులారెడ్డి, ఫిల్మ్ డైరెక్టరు అబిత్ షా, మేనేజింగ్ పార్టనర్ టి. వి. సుబ్బారావు, కెమేరామెన్ ఎస్ ఏ. సయీద్.

## పొద్దుటూరు మునిసిపాలిటీ మీద రమణారెడ్డి పట్టు సడలుతోంది

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 18

ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి యిటీవలి ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థి గెలిచిన నాటి నుంచి ఆ పార్టీవారు ప్రొద్దుటూరు మున్సిపాలిటీ మీద కన్నేశారు.

ఈ మున్సిపాలిటీ గత మూడేళ్ళుగా డా॥ రమణారెడ్డివర్గీయులచేతుల్లోనేవుంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలకుముందువరకూ మున్సిపాలిటీలో డా॥ రెడ్డి బలానికి దోకా లేదని అందరూ భావించారు. ఆయన తెలుగుదేశం పార్టీకి రాజీనామాచేసి, కాంగ్రెస్(ఐ) విమోచన సమితి స్థాపించి, ఆ పార్టీ పక్షాన అసెంబ్లీ ఎన్నికలలో పోటీ పోయారు. తెలుగుదేశం అభ్యర్థిగా శ్రీ చెంచయ్యల వరదరాజులరెడ్డి కాంగ్రెస్(ఐ) అభ్యర్థి డా॥ రమణారెడ్డి వర్గీయులు కౌన్సిలర్లలో 17 మంది వున్నారు. టిడిపితో కలుపుకుని 16 మంది కౌన్సిలర్లు ప్రతిపక్షాలకు వుండేవారు. ప్రస్తుతం తెలుగుదేశం అభ్యర్థి ఎమ్మెల్యే కావడంతో డా॥ రెడ్డి మేయారిటీ రెండు నుంచి ఒకటికి పడిపోయింది. దానాదీనా చైర్మన్ పదవి కోసం పెనుగులాట ప్రారంభమైంది. రమణారెడ్డి వర్గంలోని శ్రీ బండారు రఘురామయ్యను తెలుగుదేశం వారు మచ్చిక చేసుకోవడానికి ఉచ్చులు వేస్తున్నట్టు వినికిడి. శ్రీ రఘురామయ్య కూడా ప్రత్యర్థి వర్గంలోకి గెంతడానికి సిద్ధంగా వున్నట్టు వార్తలు వెలువడ్డాయి. ఇదే నిజమయితే యిరువర్గాల వారి బలం సమానమవుతుంది. అంటే రెండు వర్గాలకూ 16 మంది చొప్పున వుంటారు. ఎమ్మెల్యే శ్రీ వరదరాజులురెడ్డి టిడిపి వర్గానికి మద్దతు నిచ్చే అవకాశాలున్నాయి. అంటే అప్పుడు ప్రత్యర్థి వర్గం బలం 17కు పెరుగుతుంది.

రమణారెడ్డి వర్గంలోని శ్రీ రఘురామయ్య ప్రత్యర్థి వర్గంలోకి గెంతడం జరిగితే టిడిపి, తెలుగుదేశం నాయకులు కలిసికట్టుగా మునిసిపల్ చైర్మన్ మీద అవిశ్వాస తీర్మానం ప్రతిపాదిస్తారు. అవిశ్వాస తీర్మానం నెగ్గితే టిడిపి కౌన్సిలర్ శ్రీ నరాల బారిరెడ్డి చైర్మన్ కాగలరని భావిస్తున్నారు. (కం)

## బారత్-అమెరికా సహకారం: బర్న్స్

కలకత్తా, ఏప్రిల్ 18: అమెరికా, భారత్‌ల మధ్య కలిసిమెలిసి పనిచేయడానికి విస్తృతావకాశాలు గల రంగాలు ప్రపంచంలో మరేవీ లేవని భారత్‌లో అమెరికా రాయబారి శ్రీ జార్జిబర్న్స్ విశ్వసిస్తున్నారు.

ఇక్కడ జరిగిన ఒక సభలో భారత్-అమెరికా సంబంధాలనుగురించి శ్రీ బర్న్స్ ప్రసంగిస్తూ తాను యిటీవల అమెరికా వెళ్ళినపుడు, భారత్ పట్ల తమ దేశంలో విస్తృతంగా పెరుగుతున్న ఆసక్తిని గమనించాననీ అన్నారు. భారత ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ అనుసరిస్తున్న అమెరికా వ్యతిరేక పక్షపాత అక్కడ అధిక ప్రశ్నలకు పాలయిందని ఆయన పేర్కొన్నారు.

భారత, అమెరికాలు ఎదుర్కొంటున్న సమస్యలలో కొన్ని పారస్పరికతలు కలవని శ్రీ బర్న్స్ వివరించారు. ఆఫ్ఘనిస్తాన్, కంపూచెలో పరిస్థితి అమెరికాకు సమస్యలు కాగా, భారత్‌కు పాకిస్తాన్ సమస్య అని ఎత్తిచూపారు.

బిజెపి నూనె తర్వాత టాంకర్ వచ్చినవుడే ఆవశ్యంగా కొన్ని గ్రామాల డీలర్లకు ఆయిల్ పెట్టిల్లు ఇస్తున్నట్లు తహసీల్దారు వివరించారు. ఈ పద్ధతి గత ఫిబ్రవరి నెల నుండి అమలు జరిపినట్లు ఆయన చెప్పారు. (క)

## కాశిబుగ్గ పొరసరపరా డీలరు అధికార్లతో లాలూచి?

కాశిబుగ్గ, ఏప్రిల్ 18: స్థానిక పొరసరపరా హోల్‌సేల్ డీలరు జిల్లా పొరసరపరా అధికార్లతోను, అక్కడి సిబ్బందితోను మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఎటువంటి ఆర్డరు లేకుండా హోల్‌సేల్ డీలర్‌పై వచ్చిన జిల్లా పౌరసరఫరా విభాగం అధికార్లు ఆయనకు అభయహస్తం ఇస్తున్నారని ఒక సంఘటనను ఉటంకిస్తూ తహసీల్దారు శ్రీ ఎ. నూర్యారావు చెప్పారు.

14 దఫాలలో, అక్రమంగా నిల్వచేసిన వంటనూనెను స్వయంగా తమ సిబ్బంది ఒకసారి పట్టుకొని కేసు పెట్టినప్పటికి ఆ ఆరోపణ సరిగా లేదని జిల్లా పౌరసరఫరాల అధికార్లు తిరిగి తాలూకాఅధికార్లను హెచ్చరించినట్లు తహసీల్దారు వివరించారు.

### వంటనూనె తతంగం

వలాసా తాలూకాకు నెలకు 30 వేలకిలోల వంటనూనెసరఫరా ప్రతినెలా జరుగుతోంది. అయితే మొన్నటి ఫిబ్రవరి నెలవరకూ 80 వేల కిలోల నూనె టాంకర్లద్వారా రెండు దఫాలుగా పౌరసరఫరాల డీలర్లకు అందజేయడం జరిగేది. ఆ సందర్భంలో రెండవ దఫాతీసుకొనివెళ్ళిన నూనె గ్రామ ప్రాంతాలకు తీసుకొని వెళ్ళకుండా ఎలాన కాశీబుగ్గ పట్టణాలలోనే పౌరసరఫరా డీలర్లు విక్రయించి అక్రమాలకు పాల్పడినట్లు తెలిసింది. ఈ విషయమై తహసీల్దారు వివరించారు.

20 వేల కిలోల నూనె టాంకర్ వచ్చినపుడు ఎన్ని గ్రామాలకు నిర్ణయాలప్రకారం వంటనూనె సరఫరా అవుతుందో అన్ని గ్రామాల డీలర్లకు మాత్రమే మొదట ఆయిల్ పెట్టిల్లు ఇవ్వడం జరుగుతుందని మిగిలిన 10 వేల

## ఆధ్యాత్మిక జ్యోతిష మహాసభ

హైదరాబాద్, ఏప్రిల్ 18

రవీంద్రభారతి మినీ థియేటరులో ఆధ్యాత్మిక జ్యోతిష మహాసభకు సంబంధించిన పరిచయ సమావేశము జరిగినది పలువురు పండితులు ముఖ్యమైనబదుప్రశ్నలనుగూర్చి ప్రసంగించారు. 28వ యిక్కడే పరిష్కార సమావేశము జరుగును. సమస్యయ పరిష్కార కర్తలుగా డా॥ దివాకర్ల వేంకటావధాని పాల్గొనెదరు.

పరిచయ సమావేశంలో శ్రీ పి. ఎ. శ్రీనివాసరావు రచించిన శ్రీ డి. సీతారామయ్య "ఆధ్యాత్మిక జ్యోతిష సర్వస్వం" అనే పుస్తకాన్ని విడుదలచేశారు.

## టెలివిజన్ ఈరోజు

6.45 కి వార్తలు, పల్లెగ్రామం, మల్లేష్ బాబు బృందం పాటలు, "అపాయాలకు ఉపాయం" నాటిక, నృత్యం, చిత్రహార్ ఎ జో హై జిందగి జాతీయ కార్యక్రమం.

అనంతపురం, ఏప్రిల్ 18

అనంతపురంలో శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్సిటీ ఎన్, ఎస్. ఎస్, జాతీయ యువజన వారోత్సవం జరిపారు. వి. సి. డా. ఎం. ఎబెల్ బిషేకానందుడు యువకులు అనే అంశంపై ప్రసంగించారు. అధికార భాషా సంఘం చైర్మన్ డా. సి. నారాయణరెడ్డికూడ ప్రసంగించారు.

## ఇంగ్లండ్ పర్యటించనున్న పుణ్యశీలా ప్రసాద్

తెనాలి, ఏప్రిల్ 18: ప్రముఖ తెలుగు రచయిత్రి శ్రీమతి మాదవ పెద్ది పుణ్యశీలా ప్రసాద్ ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్సువారి ఆహ్వానపు అధ్యయనకు గాను ఎప్రిల్ ఆఖరువారంలో ఇంగ్లండు వెడుతున్నారు. భారతీయ సంస్కృతి, సాహిత్యంపై అమె అక్కడ అనేకచోట్ల ప్రసంగిస్తారు. అమె రచించిన అనేక కథానికలు, నాటికలు వివిధ పత్రికలలో ప్రచురితమై పాఠకుల ప్రశంసలు పొందాయి.

అమెతోపాటు అమె భర్త, ప్రముఖ విద్యావేత్త. బరోడాలో భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూలు ప్రిన్సిపాల్ శ్రీ యం. వి. ప్రసాద్ ఇంగ్లండులోని నార్తాంప్టన్‌షైరు ఎడ్యుకేషనల్ అథారిటీ వారి ప్రత్యేక ఆహ్వానంపై ఆరువారాల పాటు ఇంగ్లండులో పర్యటిస్తారు.

తమ ఇంగ్లండు పర్యటన తరువాత, శ్రీ ప్రసాదు దంపతులు ఫ్రాన్సు, బెల్జియం హాలెండు, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండు మున్నగు దేశాలకూడా సందర్శించి, జూన్ మాసం చివరలో భారతదేశం తిరిగివస్తారు.

## భూ సేకరణ ప్రకటన

ఎల్ఏ/240/85 తేది, 27-3-85

1928 సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76లచే సవరించబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో సెక్షన్ 4 క్రింద జారీచేయబడిన ముసాయిదా ప్రకటన.

వరంగల్ జిల్లా వర్ధన్నపేట, తాలూకా చింతనెక్కొండ గ్రామములో ఉన్న క్రింది షెడ్యూలు దాఖలా భూమి పేదవారికి ఇండ్ల స్థలములకై కేటాయించుటకు ప్రజోపయోగము నిమిత్తము అవసరమయి ఉన్నదని వరంగల్ జిల్లా కలెక్టరుగారు భావించుచున్నందున 1923 సంవత్సరపు 38 వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76లచే సవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో 4వ సెక్షన్ యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీచేయడమయినది. వరంగల్ జిల్లా కలెక్టరుగారు ఇందుమూలముగా వర్ధన్నపేట తహశీల్‌దారుగారి చట్టంలోని సెక్షన్ 4/2 నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను నిర్వర్తించుటకై అధికారమిచ్చుచున్నారు.

చట్టములోని 17వ సెక్షన్‌లో 4వ సెక్షన్ క్రింద ఇది చాలా జరూరు విషయమైన దృష్ట్యా చట్టములోని సెక్షన్ 5-ఎ, నిబంధనలు దీనికి వర్తించవని వరంగల్ జిల్లా కలెక్టరుగారు నిర్దేశించుచున్నారు.

షెడ్యూలు

జిల్లా: వరంగల్, తాలూకా: వర్ధన్నపేట, గ్రామము: చింతనెక్కొండ

| సర్వే నెంబరు | భూమి యొక్క వివరణ. | అక్రమదారుడు లేక భూమి యొక్క యజమాని పేరు | తీసుకొనుచున్న విస్తీర్ణము ఎకరము సెంట్లు |
|---|---|---|---|
| 263 | ఖుష్కి | వల్లెపాటి చొక్కారావు S/o చలపతిరావు<br>వల్లెపాటి చలపతిరావు మరియు చొక్కారావు | పట్టెదారు<br>కాస్తుదారు 4-20 గుంటలు |
| | | | 4-[illegible] |

(సం) అర్. పి. సింగ్

DIPR No. 1024/Adl/C2/85 జిల్లా కలెక్టర్ వరంగల్

## భూ సేకరణ ప్రకటన

ఎల్ఏ/240/85 తేది: 27-3-85

ఆంధ్రప్రదేశ్ భూసేకరణచట్టము 22/76చే సవరించబడిన 1894 సంవత్సరపు భూసేకరణ చట్టములో 6వ సెక్షన్ క్రింద జారీచేయబడిన ముసాయిదా డిక్లరేషన్.

ఆంధ్రప్రదేశ్ చట్టము 22/76చే సవరించబడిన భూసేకరణ చట్టములోని 6వ సెక్షన్‌క్రింద వరంగల్ జిల్లాకలెక్టరువారు ఎ-6-25 సెంట్లు విస్తీర్ణముగాని కొద్ది హెచ్చుతగ్గులతోగాలిగల క్రింద పొందుపరచిన షెడ్యూల్‌దాఖలాభూమి షోషల్‌వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారిచే పేదవారికి ఇండ్లస్థలములకు కేటాయించుటకుగాను ప్రజోపయోగము నిమిత్తము అవసరమై వున్నదని ఇందు మూలముగా డిక్లేరు చేయుచున్నారు. అదే చట్టములోని 3.7 సెక్షన్‌లక్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకుగాను వర్ధన్నపేట తహశీల్‌దార్ గారిని నియమించారు. ఆయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను ఉత్తర్వులు ఈయబడినది.

చట్టములోని 17వ సెక్షన్‌లోని 1, 2 ఉపసెక్షన్‌లక్రింద వరంగల్ జిల్లా కలెక్టరువారు చట్టములోని 9/1/ సెక్షన్‌లో ఉదహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేదీ నుండి 15రోజులు కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమి స్వాధీనము చేసికొనబడునని నిర్దేశించుచున్నారు. సదరు భూమియొక్క పటము వర్ధన్నపేట తహశీల్‌దారు వారి కార్యాలయములో ఉన్నది. దానిని కార్యాలయము పనిచేయు వేళలలో తనికీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: వరంగల్, తాలూకా: వర్ధన్నపేట, గ్రామము: చింతనెక్కొండ

| సర్వే నెంబరు | భూమి యొక్క వివరణ. | అక్రమణదారుడు లేక భూమి యొక్క యజమాని పేరు | తీసుకొనుచున్న విస్తీర్ణము సుమారు ఎకరము/సెంట్లు |
|---|---|---|---|
| 263 | ఖుష్కి | వల్లెపాటి చొక్కారావు S/o చలపతిరావు<br>వల్లెపాటి చలపతిరావు మరియు చొక్కారావు | పట్టెదార్లు 4.20 (గుంటలు)<br>కాస్తుదార్లు |
| | | | 4-20 " |

(సం) అర్. పి. సింగి

DIPR No. 1024/Ad-1/C2/85 జిల్లా కలెక్టర్, వరంగల్

## భూ సేకరణ ప్రకటన

యల్. ఎ. 237/85 తేదీ 25-3-85

1928 సంవత్సరపు 38 వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76లచే సవరించబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో సెక్షన్ 4 క్రింద జారీచేయబడిన ముసాయిదా ప్రకటన.

వరంగల్ జిల్లా వర్ధన్నపేట తాలూకా రామవరం గ్రామములో ఉన్న క్రింది షెడ్యూలు దాఖలాభూమి పేదవారికి ఇండ్ల స్థలములకై కేటాయించుటకు ప్రజోపయోగము నిమిత్తము అవసరమై ఉన్నదని వరంగల్ జిల్లా కలెక్టరుగారు భావించుచున్నందున 1923 సంవత్సరపు 38 చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76లచే సవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1 వ చట్టములో 4 వ సెక్షన్‌యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీచేయడమయినది. వరంగల్ జిల్లా కలెక్టరుగారు ఇందుమూలముగా వర్ధన్నపేట తహశీల్‌దారుగారి చట్టములోని సెక్షన్ 4/2 నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను నిర్వర్తించుటకై అధికారమిచ్చుచున్నాను.

చట్టములోని 17వ సెక్షన్‌లో 4వ సెక్షన్ క్రింద ఇది చాలా జరూరు విషయమైన దృష్ట్యా చట్టములోని సెక్షన్ 5-ఎ, నిబంధనలు దీనికి వర్తించవని వరంగల్ జిల్లా కలెక్టరుగారు నిర్దేశించుచున్నారు.

షెడ్యూలు

1. జిల్లా: వరంగల్, తాలూకా: వర్ధన్నపేట, గ్రామము: రామవరం.

| సర్వే నెంబరు | భూమి యొక్క వివరణ. | భూమి యొక్క యజమాని లేక అక్రమణదారుని పేరు | తీసుకొనుచున్న విస్తీర్ణము ఎకరములు సెంట్లు |
|---|---|---|---|
| 100 | ఖుష్కి | దేవిరెడ్డి | పట్టెదారు 1-21 (గుంటలు) |
| 101 | " | కర్ర శేషరెడ్డి<br>కొండ కొమరయ్య | కాస్తుకారు<br>పట్టెదారు 2.36 " |
| 102 | " | పుడత కొమరయ్య<br>పుడత కొమరయ్య S/o నాగయ్య | కాస్తుదారు<br>1-09 " |
| 103 | " | పుడత కొమరయ్య | 1-32 " |
| 104 | " | గజ్జెల వీరయ్య<br>వ. అర్వపెల్లి | పట్టెదారు<br>1-09 " |
| | | పుడతదిన్నమల్లయ్య | కాస్తుదారు<br>8-27 " |

(సం) అర్. పి. సింగ్

DIPR No. 1024/Adl/C2/85 జిల్లా కలెక్టరు వరంగల్

# భూ సేకరణ ప్రకటన

యల్ ఎ 1 237/85 తేదీ 25-3-85

ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76చే సవరింపబడిన 1894 సంవత్సరపు భూసేకరణ చట్టములో 6వ సెక్షన్ క్రింద జారీచేయబడిన ముసాయిదా తక్షణేవన్.

ఆంధ్రప్రదేశ్ చట్టము 22/76చే సవరింపబడిన భూసేకరణ చట్టములోని 6వ సెక్షన్ క్రింద వరంగల్ జిల్లా కలెక్టరుగారు ఎ-6-25 నెంబర్లు విస్తీర్ణంగాని కొద్ది హెచ్చుతగ్గులలోగానిగల క్రింద పొందుపరచిన షెడ్యూల్ దాఖలా భూమి ఫోరెస్ట్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారిచే వేదురికి ఇండ్ల స్థలములకు కేటాయించుటకుగాను ప్రజోపయోగము నిమిత్తము అవసరమై వున్నదని ఇందు మూలముగా డిక్లేరు చేయుచున్నాడు. అది చట్టములోని 3.7 సెక్షన్ క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకుగాను వర్ధన్నపేట తహశీల్ దారుగారు నియమింపబడినాడు. ఆయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను ఉత్తర్వులు ఈయడమైనది.

చట్టములోని 17వ సెక్షన్‌లోని 1,2 ఉపసెక్షన్‌ల క్రింద వరంగల్ జిల్లాకలెక్టరు వారు చట్టములోని 9/1/ సెక్షన్‌లో ఉదహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేదీ నుండి 15రోజులు కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమి స్వాధీనము చేసికొనబడునని నిర్దేశించుచున్నాడు. సదరు భూమియొక్క పటము వర్ధన్నపేట తహశీల్ దారు వారి కార్యాలయములో ఉన్నది. దానిని కార్యాలయము పనిచేయు వేళలలో అచికి చేసుకొనవచ్చును.

షెడ్యూలు

1. జిల్లా: వరంగల్ తాలూకా: వర్ధన్నపేట గ్రామం: రామవరం

| సర్వే నెంబరు | భూమి యొక్క వివరణ: | భూమి యొక్క యజమాని లేక ఆక్రమణదారుని పేరు | | తీసుకొనబడుచున్న విస్తీర్ణము ఎకరములు నెంట్లు |
|---|---|---|---|---|
| 100 | ఖుష్కి | దేవిరెడ్డి | పట్టెదారు | 1-21 (గుంటలు) |
| | | కర్ర శేషారెడ్డి | కాస్తుదారు | |
| 101 | " | కొండ కొమరయ్య | పట్టెదారు | 2-36 " |
| | | పుడత కొమరయ్య | కాస్తుదారు | |
| 102 | " | పుడత కొమరయ్య S/o నాగయ్య | పట్టెదారు | 1-09 " |
| 103 | " | పుడత కొమరయ్య S/o నాగయ్య | " | 1-32 " |
| 104 | " | గజ్జెల వీరయ్య వ. ఆర్వపల్లి | పట్టెదారు | 1-09 " |
| | | పుడత చిన్నపుల్లయ్య | కాస్తుదారు | |
| | | | | 8.27 " |

(సం) ఆర్. పి. సింగ్
జిల్లా కలెక్టర్ వరంగల్

DIPR No. 1024/Adl/C2/85

# అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి, తాడిపత్రి

నెంబరు నం. 1/85-86 తేది: 12-4-85

## టెండరు నోటీసు

విషయం:— పెండలు నోటీసు ప్రకటన గురించి.

ఈ దిగువ తెల్పిన పనులు చేయుటకై పి.డబ్లు.డి., మార్కెటింగ్ డిపార్టుమెంట్, ఇరిగేషన్ డిపార్టుమెంట్, జిల్లా పరిషత్‌నందు రిజిష్టరై వున్న కాంట్రాక్టర్లు మరియు ప్రఖ్యాతి గాంచిన సంస్థలు వగైరాల నుండి విడివిడిగా సీలువేసిన పెండర్లు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి, తాడిపత్రిచే కోరబడుచున్నవి. పెండర్లను సెక్రటరీ, అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి, తాడిపత్రి బిడునామాకు వ్రాస్తూ వారి కార్యాలయమునకు ది. 20-5.85 నాడు మ. 3 గం.ల వరకు చేరునట్లు పంపాలి. సదరు పెండర్లు అదే రోజు మ. 3-30 గం.ల పెండర్దారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో వీరి కార్యాలయంలో తెరవబడును.

| వరుస నెం. | పని పేరు | పని సుమారు విలువ రూ. | 2½% పంపిన ధరావత్తు సొమ్ము రూ. | పెండరు షెడ్యూలు ఖరీదు రూ. | కాంట్రాక్టు స్వభావం | పని పూర్తికి సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1. | 200' × 60' సైజు గల వాపస్ ప్లాట్‌ఫారం నెం.1 కుపైకప్పువేయుట. (Covering Open Platform No. 1 of Size 200' × 60' | 88,000 | 2,200 | 52 | ఎల్.ఎస్. | 6 నెలలు |

1) పెండరు షెడ్యూళ్ళకై ఎంపే దరఖాస్తులతో పాటు పెండరు పెట్టడానికి అర్హత గల్గి వున్నట్లు తెల్పు విదర్శనమును జతపర్చి బాటిని సెక్రటరీ, అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి. తాడిపత్రి వారి బిడునామాకు పంపాలి. సదరు దరఖాస్తులతో పాటు తెలియపర్చివున్న పెండరు షెడ్యూళ్ళ ఖరీదుకు (ఇదివాపసు చేయబడదు) చైర్మన్, అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి, తాడిపత్రి పేర్న ఒక షెడ్యూల్డ్ బ్యాంకుపై డిమాండు డ్రాఫ్టు పొంది తప్పకుండా జతపర్చి పంపాలి.

2) పెండరు షెడ్యూళ్ళ సప్లయి కొరకు దరఖాస్తులు చేయుటకు ఆఖరు తేది 10-5-85

3) పెండరు షెడ్యూళ్ళను సెక్రటరి, అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి, తాడిపత్రి నుండి ది. 16-5-85 నుండి 17-5-85 వరకు ఆఫీసు వేళలలో పొందవచ్చును. పెండరు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పంపబడవు

4) షరతులతో కూడిన ఏ విధమైన పెండరు పరిగణింపబడదు. ఏ కారణము తెలియజేయకయే పెండర్లను పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకును, పనిని విభజించి దానిని చేసేవారు ఏజన్సీలకు అప్పగించుటకు కమీషనరు హర్ డెవలప్‌మెంట్ అప్ మార్కెటింగ్ & డైరెక్టరు అప్ మార్కెటింగ్, గవర్నమెంటు అప్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు & అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి. తాడిపత్రి వారికి అధికారం గలదు.

5) ప్రభుత్వమునకు ధరావతు సొమ్ము చెల్లింపు నుండి మినహాయింపబడిన వారు అనగా చిన్నతరహా పరిశ్రమలు వగైరా ధరావతు సొమ్ము చెల్లింపు నుండి మినహాయింపబడినవారు. అయినప్పటికీ అంగీకరింపబడిన పెండరుదారు చిన్నతరహా పరిశ్రమల యూనిట్లకు చెంది వున్నప్పటి వారి నుండి ధరావతు సొమ్ము తగ్గింపు చేయబడుతుంది.

6) సరైనరీతిలో ధరావతు సొమ్ము జతపరచకుండా పంపబడు పెండర్లు బహిరంగా తిరస్కరింపబడును.

చైర్మన్
అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి
తాడిపత్రి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Editor: S. Radha Krishna. Phones: 36992, 35867.

బ్రిటన్ ప్రధాని శ్రీమతి మార్గరెట్ థాచర్ న్యూఢిల్లీ వచ్చినప్పుడు ప్రధాని శ్రీ రాజీవ్‌ను కలుసుకొన్నప్పటి చిత్రం.

# గ్రామీణాభివృద్ధిపై సెమినార్

హైదరాబాద్, ఏప్రిల్ 18

నిజామాబాదులో సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై రెండు రోజుల సెమినార్ నిర్వహించారు. ఇందులో పారిశ్రామిక సేవలు, వాణిజ్యం విషయాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఈ జిల్లాకు లీడ్ బ్యాంకుగా వ్యవహరిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఈ సెమినార్‌ను నిర్వహించాయి. వాణిజ్య బ్యాంకులకు చెందిన గ్రామీణ బ్యాంకు మేనేజర్లు మండలాభివృద్ధి అధికార్లు ప్రభుత్వరంగాలకు చెందిన వివిధ సంస్థల అధికార్లు ఇందులో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తూ జిల్లా కలెక్టర్ శ్రీ కె. వి. రావ్ ఈ కార్యక్రమంవల్ల లాభం పొందుతున్నవారు ఇటువంటి సెమినార్‌లలో పాల్గొనడం అత్యావశ్యకమని అన్నారు. ఈ రకమైన సెమినార్‌లను గ్రామ స్థాయిలో నిర్వహించి, బలహీనవర్గాలకు చెందిన ప్రజలు వాటిలో పాల్గొనేట్లు చూడాలని సూచించారు. పెద్దపరిశ్రమల విషయంలో సాంకేతిక విషయంగా మార్గదర్శకం కావడానికి తగినన్ని నిధులు లభిస్తున్నాయని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీ మహమ్మద్ లీన్ సలీమ్ సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం ఆశయాలను వివరించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ శ్రీ యం. ఐ. వాకర్ అలీ ప్రైజమ్ కార్యక్రమం గురించి వివరించారు.

ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను లీడ్ బ్యాంక్ అధికారి శ్రీ బాబూరావు తెలియజేశారు. నాబార్డు సంస్థ మేనేజర్ శ్రీ దొరైస్వామి, అర్బన్‌కు చెందిన పారిశ్రామికవేత్త శ్రీ కె. గంగారెడ్డి కూడా ప్రసంగించారు.

కార్యక్రమం తర్వాత మెదక్‌లోని యంత్రపరికరాలను గూర్చి జలసంబ్రతాన్ని ప్రదర్శించారు. శ్రీ బాబూరావు వందన సమర్పణ చేశారు.

# కరీంనగర్ జిల్లా చెరువులపని పూర్తి

కరీంనగర్, ఏప్రిల్ 18

కరీంనగర్ జిల్లాలోని మహాదేవ్‌పూర్‌లో కాటారం చెరువు తవ్వకం, నాగల నింగారం పునరుద్ధరణ పూర్తిఅయినట్లు, మందెనిలో 104 ఎకరాల ఆయకట్టుపని, హరిపూర్ వద్ద చెరువులని పూర్తి అయినట్లు జిల్లాకలక్టరు తెలియజేశారు.

# 5 బంగారు నగల తయారీకాంప్లెక్సులు

కలకత్తా, ఏప్రిల్ 18

విదేశాలకు బంగారు నగలను తయారు చేసి పూర్తిగా ఎగుమతి చేసే 5 నగల తయారీ సముదాయాలను ఏర్పాటు చేయాలని కేంద్రం తలపెట్టింది.

వీటిని న్యూఢిల్లీ, కలకత్తా బొంబాయి మదరాసు, జయపూర్‌లలో ఏర్పాటు చేస్తారని కేంద్ర వాణిజ్యశాఖ సహాయ మంత్రి శ్రీ పి. ఎ. సంగ్మా తెలియచేశారు. న్యూఢిల్లీ నగల తయారీ సముదాయం ఇండేవాలాలో ఏర్పాటు వుతుందని, ఇదే ఇలాంటి మొదటి సముదాయం కావడన్నాడు. రెండోది కలకత్తాలో స్టార్ లేక్ వద్ద ఏర్పాటవుతుందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరాస్థలం కేటాయించిందనివిలేఖలకు మాట్లాడుతూఅన్నాడు.

# మునిసిపల్ పన్నుల వసూళ్లలో జాప్యం

నంద్యాల, ఏప్రిల్ 18:

నంద్యాల పట్టణ జనాభా దాదాపు లక్షకు చేరుతుంది. పట్టణంలో 28 వార్డులున్నాయి. మునిసిపల్ పన్నుల వసూళ్ళ కోసం యింత పెద్దపట్టణానికి నిల్లు కలెక్టర్లు ప్రస్తుతం తొమ్మండుగురే వున్నారు. పైగా కొత్తవారే, కర్నూలు, అదోని ప్రాంతాలనుంచి గత సంవత్సరం వీరిని యిక్కడికి బదిలీచేసి యిక్కడి వారిని ఆ ప్రాంతాలకు బదిలీ చేశారు.

నిల్లు కలెక్టర్లంతా కొత్తవాడు కావడంవల్ల మునిసిపల్ పన్నులు ఈ ఏడాది సగం కూడా వసూలు కాలేదు. ప్రభుత్వం మునిసిపాలిటీకి నిధులు ఆలస్యంగా ఆందజేస్తుంది. పైగా పన్నుల వసూళ్లలో జాప్యం జరుగుతోంది. ఈ రకంగా నిల్లు ది జీతభత్యాలు సకాలంలో చెల్లించడానికే మున్సిపాలిటీ పాలకవర్గం ఇబ్బందులు పడుతోంది.

నిల్లు కలెక్టర్ల సంసారాలు యితర ప్రాంతాల్లో వున్నాయి. వారు సరిగా పని చేయలేకపోతున్నారు. ఇక్కడినుంచి బదిలీ అయిపోయిన పాత నిల్లు కలెక్టర్లు కూడా అదోని, కర్నూలు ప్రాంతాలతో యిలాగే అవస్థలు పడుతున్నారు. అందువల్ల యితర ప్రాంతాలకు తరలించిన పాతనిల్లు కలెక్టర్లను తిరిగి యిక్కడికి బదిలీ చేయాలని మునిసిపల్ పాలకవర్గం, ప్రజలు కోరుతున్నారు. (కం)

# మహిళలకు రుణాలు పంపిణీ

హైదరాబాద్, ఏప్రిల్ 18:

కరీంనగర్ జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి ఒక ప్రకటనలో 1985 మార్చి మాసంలో వివిధ వృత్తులకు చెందిన 50 మంది మహిళలకు 20 శాతం మార్జిన్ మనీ ఇచ్చే పథకం క్రింద రూ. 22,100 పంపిణీ చేసినట్లు తెలియజేశారు. మిగతా మొత్తాన్ని బ్యాంకులు అందజేస్తాయి. గత సంవత్సరం 31 మంది షెడ్యూలు కులాల వారికి, ఒక షెడ్యూలు జాతి అభ్యర్థికి, 150 మంది వెనుకబడిన తరగతుల వారికి మొత్తం మీద 222 మంది అభ్యర్థులకు రూ. 1,07,732 మార్జిన్ మనీగా సమకూర్చాడు. 1976 లో మహిళా శిశు సంక్షేమ సంస్థ ఏర్పడినది మొదలు వివిధ జిల్లాల్లోను మహిళలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నది.

# గ్రామ పంచాయతీ అధికారి సస్పెన్షన్

కరీంనగర్ జిల్లా సిరిసిల్ల గ్రామపంచాయతీ కార్యనిర్వాహణాధికారి శ్రీ యం. దామోదర్ రెడ్డి, తమ కార్యాలయంలో శ్రీ పేరుల రాఘవయ్య అనే వ్యక్తినుండి లంచం అడిగి తీసుకుంటుండిగా అవినీతి నిరోధక శాఖ సిబ్బంది వలపన్ని పట్టుకొన్నారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. పరమహంస ఈ విషయం ప్రకటించారు. శ్రీ దామోదర్ రెడ్డిని ఉద్యోగం నుండి సస్పెండ్ చేయవలసిందిగా ఉత్తర్వులు జారీచేశారు. కేసు విచారణలో వుంది.

# మేజిస్ట్రేటు విచారణ

1985 ఏప్రిల్ 11వ తేదీన వేములవాడ జాలూకా వెంకటరావుపేట గ్రామంలో పోలీసులకు, తీవ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుబదురు కాల్పులలో 5 గురు వ్యక్తులు చనిపోవడం, అందుకు సంబంధించిన అన్ని అంశాలపై మేజిస్ట్రేటు దర్యాప్తు చేయాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టరు శ్రీ కె.ఆర్. పరమహంస తెలియజేశారు. జగిత్యాల సబ్ కలెక్టరు, సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు ఈ దర్యాప్తు నిర్వహించి ఒక నెలరోజులలోగా నివేదిక సమర్పిస్తారు.

## ★ పక్షిజాతుల వలసపై చైనాలో పరిశీలన

పక్షుల శాస్త్రాలయానాన్ని పరిశీలించడానికి చైనాలోని బెయిజింగ్‌కి వెళ్ళి మంగా షీజింగ్‌షాన్‌లో 328 పక్షుల శాస్త్రజ్ఞుడు నెంబర్లుపేసి ఆకాశంలోకి వదిలిపెట్టాడు. బైజింగ్‌లో కనబడిన 354 పక్షిజాతులలో మూడు జాతుల పక్షులను ఎంపిక చేశాడు. ఈ పక్షులు సైబీరియాలో కొంతకాలం ఉంటాయి. ఈ పక్షుల వలస విధానాన్ని గూర్చి పరిశీలించడానికి దక్షిణచైనాలో 5 పరిశీలన కేంద్రాలను తెరిచాడు. విదేశ పరిశీలకులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. కొత్త పక్షి జాతుల సంరక్షక సంఘంలో ఆదివీశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ పై విషయాన్ని తెలియజేశారు.

## ★ తెలుపు నలుపు పెళ్లిళ్ల నిషేధ చట్టం రద్దు

పాతికేళ్ళక్రిందట దక్షిణాఫ్రికాలో తెల్లవాడు నల్లవాడు మిశ్రమమై పెళ్ళిళ్ళు చేసుకోగూడదని ఒక వివాదగ్రస్తమైన చట్టాన్ని ప్రవేశపెట్టింది. విదేశాలకి పోయి కొందరు పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు. స్వదేశంలో రహస్యంగా పెళ్ళి చేసుకొన్నా సుబపడలేకపోతున్నారు వారి వివాహాలు చట్ట సమ్మతం కానందున.

ఇక కొన్ని నెలల్లో ఈ పీడ తొలగిపోతుందని చట్టాన్ని రద్దుచేస్తున్నట్లు హోంశాఖ మంత్రి క్లర్క్ పార్లమెంటులో ప్రకటించారు.

87 సంవత్సరాలనుండి అధికారంలోకి వచ్చిన నేషనల్ పార్టీ తీసుకొన్న ఈనిర్ణయంప్రశంసార్హనీయం.

## ★ ఇజ్రాయిల్ రహస్యపుజెయిల్

ఇజ్రాయిల్, దక్షిణ లెబనాన్‌లోని మిత్ర సైనిక కూటాలు సరిహద్దులో రహస్యంగా ఒక జైలును నడుపుతున్నట్లు అందులోని డిటెన్యూలను నానాచిత్రహింసలకు గురి చేయడమే కాకుండా ఎలక్ట్రిక్‌షాక్‌తో బాధపెడుతున్నట్లు బ్రిటన్‌లోని ఒక పెద్ద పత్రిక సండే టయిమ్స్ బయటపెట్టింది.

జైలు నుండి పారిపోయి వచ్చిన వాడు, అంతర్జాతీయ సహాయ అధికారుల కథనం ప్రకారం లెబనాన్ పాత దారెక్కులో సొరంగాలు తవ్వి అందులో 70, 80 మందిని బందించినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకు కూడా ఈ విషయం తెలిసింది. కాని వారి కార్యకర్తలను అనుమతించడం లేదని అన్నారు.

ప్రపంచ ఆర్థిక సదస్సు సోమవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మొదటి భారత రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి ప్రారంభించినప్పటి చిత్రం.

# పత్రికా వార్త: వాజపేయీ ఖండన

న్యూఢిల్లి, ఏప్రిల్ 18:

నిక్కు విద్యార్థి సమాఖ్యపై నిషేధం ఇది వరకే ఎత్తి వేసి వుండాల్సిందని తాము ఒక సభలో అన్నట్లుగా వెలువడిన పత్రికా వార్త నిరాధారమని బి. జె. పి. అధ్యక్షులు శ్రీ వాజపేయీ చెప్పారు. అసలు నిషేధం ఎందుకు ఎత్తివేశారో తమకర్థం కావడంలేదని మాత్రమే తాము చెప్పామని స్పష్టం చేశారు. నిక్కు విద్యార్థులలో చెక్కు మంది సమైక్య, పటిష్ఠమయిన భారతావని నిర్మాణ కృషిలో పాల్గొనడానికి ఉత్సాహ పడుతున్నారని లోక్‌సభలో హోంమంత్రి ప్రకటించడంపై వివరణ కావాలని నిక్కు విద్యార్థి నాయకులేవరూ అలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేయనే లేదని వివరించారు.

# దొహద్‌లో బస్సుదగ్ధం

బరోడా, ఏప్రిల్ 18:

దొహద్ పట్టణంలో రిజర్వేషన్ వ్యతిరేకాందోళన కారులు ఒక ప్రభుత్వ రవాణా సంస్థ బస్సుకు తగులబెట్టారు. రాళ్ళు విసిరి మరో రెండు బస్సులను తగులబెట్టారు.

సంగ్రామ్‌పూర్‌లో బంద్ జరిపారు. గోద్రా తదితర పట్టణాలలో పరీక్షలను విద్యార్థులు బహిష్కరించారు.

# మట్కా జూదరుల అరెస్టు

గుత్తి, ఏప్రిల్ 18:

గుత్తి పట్టణంలో మట్కాజూదం అడుతున్న తొమ్మిదుగురిని అరెస్టు చేశారు. మట్కా పుస్తకాలు, రు 2225లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్. ఐ. (శ్రీ) సాహెబ్ పీరా తమ సిబ్బందితో మెరుపు దాడిచేసి వీరిని అరెస్టు చేశారు.

స్థానికంగా జరిగిన దొంగతనాలతో సంబంధంవున్న శ్రీనివాసులును పోలీసులు అరెస్టు చేశారు. అతనినుంచి దొంగిలించిన సొమ్ముతోపాటు రు. 11500 లు స్వాధీనం చేసుకున్నారు. జేబుదొంగ నారాయణస్వామిని అరెస్టుచేసి రు 4500లు స్వాధీనం చేసుకున్నారు. (కం)

పూర్తి యౌవనం పొందండి

అత్యాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును. నరముల బలహీనతకు వెంటనే ప్రఖ్యాతి గాంచిన స్త్రీ-పురుషుల గుప్తరోగ స్పెషలిస్టు 16 సం. అనుభవం, డా. ఎం. ఎ. రాజాను సంప్రదించి కొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. అర్జెంటు కేసుల విషయంలో 12 గంటలు సమయం చాలును. వేళలు: ఉ. 9 నుండి 1, సా. 4 నుండి రా. 9.

రాజా డిస్పెన్సరీ

స్టేషన్ రోడ్, కాచిగూడ, ప్రభాత్ టాకీస్ వద్ద, హైదరాబాద్-27, ఫోన్:552519

ది ఆంధ్ర సిమెంట్ కంపెనీ లిమిటెడ్
గాంధీనగరం, విజయవాడ 3

స్క్రాప్ అమ్మకము

మా ఫ్యాక్టరీ స్థలం వద్ద లభించే ఈ దిగువ స్క్రాప్‌ను వార్షిక కాంట్రాక్టు పద్ధతిపై కొనుగోలు చేయుటకు సీలువేసిన పెండర్లు కోరబడుచున్నవి.

దెలివరి: యథాతథ స్థితిలో

లైట్ అండ్ హెవీ ఎం ఎస్ స్క్రాప్
స్టీల్ వైర్‌రోప్ స్క్రాప్
గ్రైండింగ్ మీడియా స్క్రాప్
కాస్ట్ ఐరన్ స్క్రాప్
ఖాళీ ఆయిల్ పీపాలు
మాంగనీస్ స్టీల్ స్క్రాప్

ఆసక్తి గలవారు తమ అభ్యర్థన ధరావతు రూ. 5000లకు డిమాండు డ్రాఫ్టుతో జతపర్చి పంపవలెను.

డిమాండు డ్రాఫ్టులను "ఆంధ్ర సిమెంటు కంపెనీ లిమిటెడ్, విజయవాడ పేర్న డ్రా చేయవలెను.

కవరుపైన "Quotation for Scrap" అని వ్రాసిన సీల్డు పెండర్లు ఈదిగువపంతకపుదారునికి 10 మే, 1985న అందేలాగా అందవలెను.

(ఆర్. కె. టపారియా)
సీనియర్ కమర్షియల్ మేనేజర్

పాండిచేరి ప్రభుత్వము
ప్రజాపనుల శాఖ, పాండిచేరి
No. 543/PW/DB 3/DY/YW 39/85

పత్రికా ప్రకటన

ఈ దిగువ తెలిపిన పనిని నిర్వహించుటకు ఈ దిగువ 5వ కాలంలో పేర్కొనబడిన విధంగా అర్హతకలిగిన మరియు పి. డబ్లు. డి. పాండిచేరిలో రిజిష్టరు లేదా రీ-రిజిష్టరు కంట్రాక్టర్ల నుండి భారత ప్రెసిడెంట్ తరపున యీ దిగువ సంతకపుదారునిచే సీల్డు పెండర్లు కోరబడుచున్నవి.

| వ. నెం. | పని పేరు | మచాతు అంచనా విలువ | ధరావతు సొమ్ము డిపాజిట్ | కాంట్రాక్టర్ల అర్హత |
|---|---|---|---|---|
| 1. | తేది: 1-4-85 నుండి 31-3-86 వరకు ఒక సంవత్సర కాలముపాటు కాకినాడ రైల్వే స్టేషనునుండి విద్యుత్తుగల రోడ్డు, యానాం వద్దకు 500 మె. టన్నుల సిమెంటు రవాణా చేయుట. | రూ. 18500 | రూ 463 | క్లాస్-5 |

పెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్-3, పి.డబ్ల్యు.డి; పాండిచేరి వారిచే తేది: 26-4-85 సా. 3.30 గంటల వరకు స్వీకరించి, అదేరోజు సా. 4.00 గంటలకు తెరువబడును.

పెండరు ఫారములు మరియు కంట్రాక్టు యొక్క వరతులను తేది: 28-4-85 సా. 5-00 గంటలవరకు అసిస్టెంట్ ఇంజనీరువారికార్యాలయము, పి.డబ్లు.డి యానాం వారి నుండి రూ. 100 (వందరూపాయలు మాత్రం) మరియు సేల్సుటాక్స్ చెల్లించి పొందవచ్చును.

కర్ణిత పద్ధతిలో ధరావతు సొమ్ము చెల్లించని కాంట్రాక్టర్ల యొక్క పెండర్లు నిరాకరింపబడును.

(సం) పి. కె. అబూబకర్ M.E.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డివిజన్-3
పి. డబ్ల్యు. డి/ పాండిచేరి.

No. Info/3204/SECT/Adet/85.86.

జననం: 1922
మరణం: 12-4-1985

# నిర్యాణము

శ్రీ కోసూరి సూర్యనారాయణరాజుగారు

జి న్నూరు, పః గోః జిల్లా

ది. 12-4-1985వ తేది శుక్రవారంనాడు మమ్ములను దుఃఖసాగరములో ముంచి స్వర్గస్థులయినారని తెలియపరచుటకు చింతించుచున్నాము. ది. 22-4-1985 తేది సోమవారం మా స్వగృహమునందు పెద్దకార్యము జరుపబడును.

ఇట్లు

భార్య: శ్రీమతి కోసూరి అప్పలనర్సయ్యమ్మ
కుమారులు: బంగార్రాజు, వరప్రసాదరాజు
సోదరుడు: రామభద్రరాజు
మరియు కుమార్తెలు, కోడళ్లు, అల్లుళ్లు, మనుమలు, బంధుమిత్రులు

# ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకులు : 1938 - 1972


## గంటల పంచాంగం

శ్రీ క్రోధననామ సం. చైత్ర బ. చతుర్దశి : శుక్రవారం

1985వ సం. ఏప్రిల్ 19 శుక్రవారం : బ. చతుర్దశి : వ. 8-10, రేత్రి : రా. 9-47 వర్జ్యం : వ. 8-13 మొదలు 10-01 వరకు.

1986వ సం. ఏప్రిల్ 20 : శనివారం. బ. అమావాస్య : వ 10-52, అశ్వని : రా 12-54, వర్జ్యం : రా. 8-29 మొదలు 10-11 వరకు.

ఇరుత్రెయవి యొనరించిన నరవర యప్రియము తనమనఁబునకిగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్
[మహాభారతము]

శ్రీ క్రోధననామ సం. చైత్ర బ. చతుర్దశి : శుక్రవారం

## అహ్మదాబాదు అల్లర్లకు బాధ్యులు

గుజరాత్ ప్రధాన నగరం అహమ్మదాబాదులో రిజర్వేషనుల విషయమయి చెలరేగిన అలజడి ఇంకా తగ్గలేదు. మంగళవారం వాడు కేంద్ర రిజర్వు పోలీసు, సైనిక దళాలు విమానాలలో ఈ ఊరికి వెళ్లవలసి వచ్చింది తుపాకి కాలుపులలో కనీసం తొమ్మిది మంది మరణించినట్లు తెలుస్తోంది. కొందరు స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు జనాన్ని ఇంకొక మతం వారిమీదికి రెచ్చగొట్టినట్లు పోలీసువారు ఆరోపిస్తున్నారు. రిజర్వేషనులకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవదీసినవారు 1989 లోపల అవి (రిజర్వేషనులు) రద్దు కావాలని అంటున్నారు విద్యార్థి నాయకులు కొందరు నిర్బంధించబడి ఉన్నారు కనుక ప్రభుత్వం వారితో చర్చలు జరపటానికి వారు నిరాకరించారు. ఇదంతా చాలా విషాదకరంగా ఉంటోంది. భారతదేశంలో కొన్ని వర్గాలవారు అనాదిగా అన్యాయాలకి గురిఅవుతూ వచ్చారు కనుక వారికి విద్య - ఉద్యోగాల విషయంలో ప్రత్యేకమయిన సదుపాయాలు కల్పించాలన్న నూతన వెలువడటంలో వింతలేదు. అయితే, ఈ రకం సదుపాయాలు తమ లక్ష్యాలని నెరవేర్చకపోగా అన్యాయాలకి దారితీస్తున్నాయని కొందరు హెచ్చరించకపోలేదు రిజర్వేషనుల పద్ధతి దుర్వినియోగాలకి గురిఅవుతోందని ఎందరో అంటున్నారు. దుర్వినియోగాల ద్వారానే రాజకీయ వాదులు "వోట్ల నిధు"లని తయారు చేసుకుంటున్నారని చెప్పబడుతూ ఉంటుంది అందుచేతనే కాకా కాలేల్కర్ ఏమి చెప్పినా, శ్రీ రాజె ఏమి చెప్పినా రిజర్వేషనుల విధానం పోయే సూచనలు అంతగా కనపడవు గుజరాత్‌లో క్షత్రియులు, హరిజనులు, ఆదివాసులు, మహమ్మదీయులు ఒక వర్గంగా ఏర్పడ్డారుట ప్రస్తుతం కాంగ్రెసు(ఐ) బలం ఈ వర్గం ద్వారా వస్తున్నదేనని చెప్పబడుతూ ఉంటుంది. బ్రాహ్మణులు, వైశ్యులు, ఇతరులు కొందరు ఈ వర్గాన్ని వ్యతిరేకిస్తున్నారుట. ఎన్నికలలో కాంగ్రెసు(ఐ) వారిదే పయిచెయ్యిగా ఉంటోంది. ఇరతరాముందు తమిళనాడులో, ఆంధ్రప్రదేశ్‌లో, పంజాబులో చెలరేగినట్లే గుజరాత్‌లో కూడా ఎన్నికలలో గెలవలేని వారు ఉద్యమాలని లేవదియ్యటానికి ప్రయత్నిస్తున్నారన్న వ్యాఖ్య వినవడుతోంది. ఈ వ్యాఖ్యలో నిజం ఉండచ్చు లేకపోవచ్చు కాని రిజర్వేషనుల విధానం ఒక రాష్ట్రంలో ఇంత పెద్ద సంచలనం రానటానికి కారణం కావటం శోచనీయం. ఇది కులానికి సంబంధించిన సమస్య కాబట్టి దాని పరిష్కారం చాలా కష్టం.

## నాయకుల వయస్సు

చీనా నాయకుడు శ్రీ డంగ్ వయస్సు 80. మార్షల్ యే ఈయనకన్నా ఏడు సంవత్సరాలు పెద్దవాడు శ్రీయుతులు చెనీ, లీలు ఇద్దరూ 79 ఏళ్లవాడు. శ్రీ హూకి 69 ఏళ్లు ఉన్నాయి శ్రీ జావ్ 65 సంవత్సరాల వ్యక్తి చీనా అగ్రనాయకుల వయస్సు వివరాలు ఇలాగ ఉంటే ఆ దేశంలోని 4.427 మంది ప్రొఫెసరుల సగటు వయసు 66 అని తెలుస్తోంది. చీనా విజ్ఞానశాస్త్రాల సంఘం యొక్క సభ్యుల సమావేశంలో పాలుగొన్నవారి సగటు వయసు 70 పయిన ఉందట. చీనాలో రిటయిర్‌మెంటు వయస్సు 60 పెద్ద పదవులలో లేదా స్థానాలలో ఉన్నవారు ఈ వయోపరిమితిని పాటించకుండా ఎలాగో అలాగ కొనసాగుతున్నారన్న ఆరోపణ అక్కడ అధికంగా వినవడుతోందిట అందుచేత శ్రీ హు(కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి) ఈ ఏడాది తమ పార్టీలో, ప్రభుత్వంలో పెద్ద పదవులలో ఉన్నవారిలో 100కి 70 మందిని రిటయిర్ చెయ్యగలమని ప్రకటించారుట [చీనాలో పల్లెటూరివారు చమత్కరిస్తూ ఉంటారుట. "నలుగురు కామ్రేడ్‌లకి అయిదు పళ్లు ఉంటా" యని కీ॥ శే॥ మావోజెడుంగ్ ఒకసారి తమ పార్టీలో వయస్సుమళ్లినవారిని గురించి వెటకారంగా మాటలాడుతూ "వాళ్లు పాదాలని కాళ్లతో కట్టుకున్న వృద్ధ పడతులు"అన్నారుట చీనాలో ఆనవారి పాదాలు పెద్దవి కాకుండా చిన్నప్పటి నుంచీ కట్టుకట్టేవారని ప్రతీతి. కీ॥ శే॥ మావో ఈ ఆచారాన్ని గురించే మాటలాడుతూ ఉండి ఉండవచ్చు.] భారతదేశంలో వలెనే చీనాలో కూడా పదవీ విరమణ వయస్సు పరిమితి తగ్గాలని అనేవారు ఈ నియమాన్ని ఇతరులకే ఎక్కువగా వర్తింపచేస్తున్నారనుకోవాలి. శ్రీ రోనాల్డ్ రీగన్ రెండవసారి అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షులుగా ఎన్నిక అయినప్పుడు రష్యాలో కొందరు అయిన 70 పయినవారిని వ్యాఖ్యానించారుట. రష్యాలో కూడా చీనాలోలాగే అగ్రరాజకీయ నాయకుల సగటు వయసు అధికంగా ఉండేది. శ్రీ గోర్బచేవ్ అధికారంలోకి వచ్చిన తరువాత అంచె తగ్గిఉండాలి భారతదేశంలో శ్రీ మొరార్జీదేశాయి సగటు అంచెను పెంచి ఉంటే శ్రీ రాజీవ్ గాంధీ దానిని బాగా తగ్గించివేశారనవచ్చు!

# 'చిత్తడినేల'కోసం సాగుతున్న యుద్ధం

అలీనోద్యమనాయకత్వం చేపట్టిన మనకు సహజంగా ఇరాన్ - ఇరాక్ యుద్ధం ఆందోళన కల్గిస్తుంది. ఈ రెండూ అలీనోద్యమ భాగస్వాములు కనుక వీటిమధ్య నున్న యుద్ధమంటల నార్పవలసిన బాధ్యత అలీనోద్యమ నాయకత్వంపై నున్నది ఈ ప్రయత్నంలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ శ్రీ భుట్టో అలంఖాన్‌ను ఇరాక్‌కు పంపించటం జరిగింది.

ఈ యుద్ధానికి ప్రధానంగా దోహదము చేసిన కారణం "షరిహద్దు" వివాదం. జూన్ 13, 1975లో బాగ్దాద్‌లో చేసుకొన్న ఒప్పందంప్రకారం 'షాత్-అల్-అరబ్' చిత్తడిప్రాంతం రెండింటికీ సరిహద్దుగా నిర్ణయించబడింది అయితే ఈ ఒప్పందంలో మార్పు తేవాలని ఈ ఒప్పందంపట్ల అసంతృప్తిని 1979 నుంచి ఇరాక్ తెలియచేయటం జరిగింది చివరకు ఇరాక్ 1975లో చేసుకొన్నఒప్పందాన్ని ఏకపక్షంగా తిరస్కరించి షాత్-అల్-అరబ్' ప్రాంతంపై సార్వభౌమాధికారాన్ని ప్రకటించింది ఇదేగాకుండా యితర సంఘటనలు గూడా వరోధంగా యుద్ధానికి పురికొల్పాయి.

అయతుల్లా ఖొమైనీ మతనాయకుడు నాయకత్వంలో ఇరాన్ పాలన వ్యతిరేకంగా విప్లవం వచ్చింది. దాని కారణంగా ఫిబ్రవరి 16 1979న 'షా' దేశంవదిలి అమెరికా వెళ్ళిపోవటంతో ఖొమైనీ నాయకత్వంలో ఏప్రియల్ 1 1979న "ఇస్లామిక్ రిపబ్లిక్ ఏర్పడింది. ఈ ఇస్లామిక్ రిపబ్లిక్‌ని ఇరాక్‌లో అధికసంఖ్యలో నున్నటువంటి "షియా"లు అయతుల్లా సదర్ నాయకత్వంలో అక్కడక్కడ "సున్నీ"లకు వ్యతిరేకంగా విన్యాసాలు చేయటం జరిగింది, ఇరాక్‌లో "సున్నీ" వర్గం అధికారంలో నున్నది, ఈ అయతుల్లా సదర్ ఇరాన్ ఇస్లామిక్ విప్లవాన్ని. అయతుల్లా ఖొమైనీని సమర్థించటమంటూ అధికారంలోనున్న "బాథిస్ట్" ప్రభుత్వం అయనను గృహనిర్బంధంలో నుంచింది.

ఇరాక్ 'ఇరెస్తాన్'లో నున్నటువంటి అరబ్బులకు ఆయుధాలను, యితర యుద్ధసామగ్రినీ దొంగతనంగా పంపినది ఇరాన్‌కు వ్యతిరేకంగా పురికొల్పుతుందని ఇరాన్ వాదన, అదే విధంగా జూన్ 4, 1979లో ఇరాక్ యుద్ధవిమానాలు పశ్చిమ అబెర్ బైజాన్ దిగ్గరనున్నటువంటి కుర్దిష్ గ్రామాలపై దాడి జరిపి ఇరాన్‌పైకి కుర్దులకు ఆస్త్రశస్త్రాలు తీవ్రవస్థం కలుగచేశాయి.

ఈ సమయంలో ఇరాక్ దౌత్యాధికారి అక్టోబర్ 31, 1979న పారీస్‌లో ఒక ప్రకటన చేసాడు. దాని ప్రకారం 1975లో చేసుకొన్నఒప్పందాన్ని రద్దుచేయాలని, మరియు ఆ ఒప్పందానికుముందు షాత్-అల్-అరబ్ ప్రాంతంపైనున్న తన సార్వభౌమాధికారాన్ని గుర్తించాలని 1971లో ఇరాన్ ఆక్రమించిన హోర్ముజ్ జలసంధికి దిగ్బంధనమున్న అబూమూసా, టుంబ్‌ద్వీపాన్ని ఖాళీచేయాలని ఇరాన్‌లో నున్నటువంటి అరబ్ శరణార్థులు మరియు అరబ్బులకు స్వతంత్రతనుయివ్వాలని ప్రకటించింది ఈ మూడింటిని ఇరాన్ అంగీకరించినవారు తను మిత్రదేశంగా ఇరాన్‌ను గుర్తిస్తామని ప్రకటించింది ఇరాన్ దీనిని తిరస్కరించటమే గాకుండా సవరించు 1 1979న తన ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటం అంతమందిగాదని ప్రకటించింది. ఈ కారణాలవల్ల ఇరాక్ 1980 మార్చిలో క్యాజిఇ-ఇ-షరీన్ ప్రాంతంపైన తరువాత సెప్టెంబరు 1980లో బెత్తాన్ తమదుగా పేర్కొనే తాడిపేసి తీవ్రదాడిని గురిచేసింది. ఇరాన్ - ఇరాక్ పరస్పరం తమ సమస్యను పరస్పరచర్చలద్వారా గాకుండా మతాన్ని ముందుకు తోడించి సమస్యను జటిలంచేసి యుద్ధమార్గాన్ని పరిష్కారమార్గంగా గైకొన్నారు ఇరాన్ దీనిని "జిహాద్" (పవిత్రయుద్ధం)గా ప్రకటించింది పొరుగుహంస్పేన్ పదవీప్రస్థుడయ్యేవరకు యుద్ధం ఆగే ప్రసక్తిలేదని ప్రకటించింది. ఈ యుద్ధాన్నివల్ల యిరాన్ సమస్యలుగూడా చోటు చేసుకొన్నాయి.

ఉభయదేశాల ఆర్థికవ్యవస్థ 'చమురు పై ఆధారపడింది. అయితే ఈ యుద్ధంవల్ల పరస్పర చమురు క్షేత్రాలు ధ్వంసమవుతున్నాయి ఆదాయంలో ఎక్కువ భాగం అయుధాల కొనుగోలుకు వెచ్చించుటవల్ల అభివృద్ధి కుంటుపడుతున్నది. ఆ దేశాలపైన ఆధారపడిన దేశాలకు చమురుకొరత ఎర్పడుతున్నది. నౌకాయానం గూడా చాలా ప్రమాదకరంగా తయారైంది. ఇరాక్ యొక్క వ్యతిరేకతవల్ల సుమారు 70 యితరదేశ నౌకలు షాత్-అల్-అరబ్ ప్రాంతంలో 1982లో ఉండిపోయాయి అదేవిధంగా ఇరాన్‌నుంచి చమురుతో వస్తున్న టైలీయా ట్యాంకర్ ఇరాక్‌దాడికి గురైంది, రెండుదేశాలకు చెందిన సుమారు 4 లక్షల మంది ఈ 53 మాసాల్లో మరణించారు ఉభయదేశాల రాజధానులు సామాన్యజనులు నివసించే ప్రాంతాలు బాళ్ళదాడులకు గురవుతున్నాయి 1984 జూన్ ఒప్పందప్రకారము సామాన్యజనులపై దాడులు చేయకూడదు.

ఈ పరిస్థితి అదుపుచేయుటకు శ్రీ రాజీవ్‌గాంధీ అలీనోద్యమ అధ్యక్షుడిగా కృషి ప్రారంభించారు. అక్టోబరు 1980లో ఈకృషి ప్రారంభమైంది అలీన దేశాలిగాకుండా ఇస్లామిక్ రాజ్యాల కాంటాక్టుమిటీలు. ఐక్యరాజ్యసమితి అర్యక్షులు తమ ఆందోళన వెలిబుచ్చారు. శ్రీ రాజీవ్‌గాంధి కృషి చుంది పరిణామాలను యివ్వగలదని ఆశిద్దాం.

— బెహర రామారావు

(గత సంచిక తరువాయి)

38 "మీరెప్పుడూ మా అమ్మ తుమ్మడం, విని వుండలేదు. చాలా భయంకరంగా వుంటుందామె తుమ్మ. ఇప్పుడే తుమ్మిందామె. ఆ తుమ్ముతో మీద దిగ్గున లేచి కూర్చున్నాడు. మామూలుగా వున్నవాళ్ళమే. ఆ తుమ్ముకు అదురుతాము, నిద్రలో వున్నారు కదూ. అదురుచేత లోత్రుపాటు పడ్డాడు. అంతేకాని, ఇక్కడేమీ ప్రమాదం జరిగ లేదిన్నిరు' అంది. దాదుమతి. భానుమతి. ఎవరనకా నవ్వుకుంటూ కేతిక కేసి చూశారు కేతికకు నవ్వు రావడం లేదు. "నుజ్జుద్ధి చిరూ నీ, 'నేను మాట్లాడితే మీకు నిద్రాభంగం కలుగుతుందని, దాదుమతి, భానుమతి లాగే. మాట్లాడకుండా కూర్చున్నాను. 'మాయదారితుమ్ము యిప్పుడే రావాలా? నా తుమ్ముతో మీకు నిద్రాభంగం కలిగింది" ఏమీ అనుకోకండి' అంది తలవంచుకుని కేతిక. సుబుద్ధి కేతికను చూసి- ఆమె మనస్సు చిన్నబుచ్చుకుందని గ్రహించి, 'మీరు మంచివనే చేశారు లేకపోతే నేను నిద్రపోతూ వుండేవాడ్ని. మీతోకూడా నిద్రలో మునిగిపోయేవాడు. నేను వచ్చిన పనైపోయింది. రేపు ఉదయానికి వైకుంఠపురం చేరుకోవాలి మీ తుమ్ము మూలంగా నాకు మేలే జరిగింది.' అంటూ దాదుమతిని చూసి. 'దాదుమతీ! ప్రయాణానికి సన్నాహం చెయ్యి" అని అన్నాడు. భానుమతి. దాదుమతి ప్రయాణ సన్నాహంలో బట్టలన్నీ సర్దుకుందుకు ప్రక్క గదిలోకి వెళ్ళారు. అప్పటికి వాలుగున్నరయిపోయింది. కేతిక తటాలున లేచి వంటింట్లోకెళ్ళింది. వంట మొదలెట్టడానికి. ఆరు గంటలయ్యేటప్పటికి వంట పూర్తిచేసి. ఇదివరకు చేసిన సున్నుండలు మూటకట్టి వుంచింది. సుబుద్ధి పూర్తి పాత పరివయస్తులను కలుసుకొని, తన ప్రయాణం ఆరాత్రే వుందని, వారికి చెప్పి, వాళ్ళింట్లోనుంచి కొలవు తీసుకుంటూ పూజారిగారింటికి వెళ్లాడు.

పూజారిగారు. సుబుద్ధిని చూసి, "రా నాయనా. ఎప్పుడొచ్చావు?" కులాసాగా వున్నావా!" అని ఆప్యాయతతో పలకరించారు. సుబుద్ధి కులాసాగే వున్నట్టు చెప్పి "నేను ప్రొద్దున్నే వచ్చానండీ! ఈరాత్రి యేడు గంటలకు ప్రయాణమై మా వూరెళ్ళిపోతున్నాను.' అన్నాడు ఆ మాటలు విన్న పూజారి. 'ప్రొద్దున్నే రావడ మేమిటి? సాయంత్రం వెళ్ళడ మేమిటి? బాబ్దారోజులుండి వెళ్ళండి, అన్నాడు.

'నేను ఒక ముఖ్య పనిమీద యీవూరొచ్చాను. పనవి పూర్తయ్యింది. రేపు పొద్దు యానికి మావూరిలో వుండాలి. అక్కడ చాలాపనున్నాయి. ఈ పని అర్జంటు కాబట్టి యీవూరొచ్చాను. యీపని తర్వాత. నాకు ముఖ్యం ఆపనే. మీదు కలిపిస్తే నేను వెళ్లొస్తా" అన్నాడు సుబుద్ధి.

పూజారి సుబుద్ధి, మాట్లాడుకుంటూ వుండగా. మధ్వపధాన్లు అక్కడికి వచ్చారు మధ్వపధాన్లుగారికి సుబుద్ధి నమస్కారంచేసి.

"మీరు కులాసాగా వున్నారండీ" అన్నాడు.

మధ్వపధాన్లు. 'కులాసాకేమిలోయ్! ఆరోగ్యంగానే వుంటున్నాను అన్నారు.

మధ్యలో పూజారి. దాదూ సుబుద్ధీ! ఇ నువెళ్ళొరా! ప్రయాణం కూడా వుందన్నావు. మంచిపోకుండా మావూరొచ్చి. క్షేమంతో బాగుండు ప్రశ్నలేకుండా వుండు. అదే నరమానందం. ఈ అభిమానం యిలాగే వుండాలని నేను కోరుకుంటున్నాను' అన్నాడు సుబుద్ధికి తలవిస్తూ

సెలవు తీసుకున్న సుబుద్ధి దాదుమతి ఇంటికి చేరాడు, అప్పటికి. ఇండివారికి భోజనం పెట్టి. ఇండి కట్టించి సిద్ధంగా వుంచారు భానుమతి. దాదుమతి. వారు భోజనం చెయ్యడానికి సుబుద్ధికోసం ఎదురు చూస్తున్నారు. "రెండు ఇక మనం బోంచేద్దాం. ప్రయాణం సమీపించింది" అన్నాడు వచ్చిన సుబుద్ధి. సుబుద్ధి మాటలనుపరిందాడు దాదుమతి భానుమతి.

అప్పటికే వారి బుగ్గరికి పెండి పళ్ళెంలు పెట్టి పీటలు పెట్టి. పీటలువేసి సిద్ధంగా వుంచింది కేతిక. కాళ్లు కడుక్కుని సుబుద్ధి. దాదుమతి. భానుమతి వారి వారి స్థానాల్లో కూర్చుని భోజనం ముగించారు.

"భోజనహాలిలో ఇంకొకవున్నారా? మని పామాన్లన్నీ ఇండెక్కించారా ఏవైనా మర్చిపోయారా' అన్న సుబుద్ధి మాటలతో దాదుమతి వచ్చి ఎమీమర్చిపోలేదండీ అన్నీ ఇండిలో సిద్ధంగా వున్నాయ్ మనం ఇండిలో కూర్చోవడమే" అంది

దాదుమతి భానుమతి సుబుద్ధిని అనుసరిస్తూ కేతిక వీధిలోకి వచ్చింది. వారు ముగ్గురూ ఇండెక్కారు

కేతిక, 'క్షేమంగా వెళ్ళి. లాభంగా రండి" అంటూ 'మంచి శకునం అయ్యింది ఇండి కదిలేవు" అని కేక వేసింది ఇండివాళ్ళని. ఇండి తోలడం మొదలెట్టాడు ఇండివాడు.

వీధివీధర ఇండి తిరిగేదాకా కేతిక అ ఇండి వంకనే చూస్తూనేవుంది. తర్వాత ఇంట్లో కెళ్ళి తలుపు వేసుకుని, 'ఈరోజు చాలా మంచిరోజు ప్రొద్దుటనుంచీ యింతవరకూ అల్లరి జరగ్గుండనేవుంది. అరె! నిద్రపోడం మర్చిపోయానే! ఇంకో వీళ్ళక్కడి కెందుకొచ్చాడ వచ్చిన వచ్చి అయ్యిందా! అయ్యే వుంటుంది. అంచేత సుబుద్ధిగాడు చాలా హుషారుగా వున్నాడు. వచ్చి కాకుండా వెళ్ళేమనిషికాదు అయన. సుబుద్ధిగాడు చాలా తెలివైనవాడు. అతనంటుడు మేలు కలిగి, అమ్మాయి యిష్ట ప్రకారం. పెళ్ళి చేసుకుంటే దాని జీవితం దక్కుతుంది వాళ్ళు వంతోవంగా వుంటుంది. చాలా కాలానికి అద్దరూ కలిసి ఒక వూళ్ళో... మన వూరు కాకపోయినా వుంటున్నారు. ఎదైనా కాలం కర్ణయిస్తుంది " అంటూ మంచంమీద ఒరిగింది కేతిక

కొన్ని క్షణాలు గడిచాక నిద్రిగుమ్మం వస్తూనేవుంది. అప్పటికి రాత్రి పొద్దుమీద స్నాయింది. కేతిక అస్థికంగా లేచి. 'ఎవరూ" అంటూ తలుపు తీసింది.

కొట్టాడు నవ్వుతూ, కేతిక బుగ్గమీద చిటిక వేసి, "వేసే, కొట్టెవి' అన్నాడు నవ్వుతూ

'పరధ్యానంలో వున్నావండీ! రండి" అని చెయ్యి పుచ్చుకుని, లోపలికి తీసుకుపోయి కూర్చోబెట్టింది. అర్థాత వారిద్దరూ పక్కాల బల్లమీద కెళ్ళారు ఒకళ్ళు ప్రక్కన ఒకళ్ళు కూర్చున్నారు.

కేతిక, యీరోజు చాలా సంతోషంగా కనిపిస్తున్నావు. ఎమిటి విశేషం? అమ్మాయి పెళ్ళిసంబంధ కాబోలు నేను చెబుతూనే ఉన్నానుగా! "అమ్మాయికి సుబుద్ధి కాదాలిలని అనుకుంటే సుబుద్ధివెంట ఆమెని పంపడం మంచిదని ముందే చెప్పాను దాని ప్రకారమే జరిగాయి. సుబుద్ధి మంచివాడు.

దాదుమతికి ఒకటి రెండురోజులలో తీసుకొచ్చి చీర చూపింది మరి పెళ్లెప్పుడని నేను చెబుతున్నా. ప్రయాణం కొచ్చుకు వస్తున్నావు—వారం రోజులనుంచీ, వైకుంఠపురం వెళ్ళాలని. దాదుమతికి చూడాలి... నేను చెప్పింది జరిగిందా! ఇంకెప్పుడూ నామాట వింటూవుండు."అని కేతిక కులాలు పట్టుకుని. తన గుండెకు హత్తుకున్నాడు కెట్టి. కేతిక పరమానంద భరితురాలయి కెట్టిగార్ని తన బాహువుల్లో బంధించింది. అలాగే కొన్ని క్షణాలు వుండిపోయింది. ఆ సమయంలో కేతికకు. కెట్టిగారికి. అపరిమితమైన ఆనందం తృప్తి అమితమైన అనుభూతితో. ఒకళ్ళనొకరు వదలేసుకుపోయి. వుయ్యాల బల్లమీద నిద్రపోయారు కెట్టిగారు కనిపించకున్నమాటకూడా మర్చిపోయారు. ఆ ఆనందంలో వొళ్లు తెలియకుండా వొకరి వొకరు మర్చిపోయారు.

ఉదయం ఎడున్నర గంట అవుతోంది. రాత్రికెట్టిగారు యింటికి రాకపోవడంతో కెట్టిగారి మనుషులు పరివారి విధాల తలబోశారు. వారు యెవ్వరు కేతికయింటికెళ్ళవ అర్థరాత్రి అయినా యింటికి వొచ్చేస్తుంటారు. కెట్టిగారు రాత్రికి యిల్లుచేరని రోజు వుండదు. అందుచేత వారి మనుషులు ఆ రోజు కేతిక యింటికి వచ్చారు. వచ్చి తలుపు కొట్టారు. అర్థంలో కేతికకు కెట్టిగారికి మేలుకువ వచ్చింది. ఆ నిద్రకళ్ళతో అలాగే వెళ్ళి తలుపు తీసింది కేతిక.

(ఇంకా వుంది)

## సినిమా కబుర్లు

ఓంగారు

### సకల కళావల్లి :

● బహుముఖప్రజ్ఞ వుండడంతూడా అంత మంచిదికాదేమో...అనిపిస్తుంది: మనకు వున్న బహుముఖ ప్రజ్ఞావంతులలో శ్రీమతి భానుమతి ఒకరు అమెనటగా,

రచయిత్రిగా. దర్శకురాలిగా. గాయనిగా ...నిర్మాతురాలిగా... అమె...సకల కళా సరస్వతి!...అనుద్య మ్రజాను రాసారా బాబ్లు అమెకు ఘన సన్మానం చేసిన రోజున డి. వి. సరసరాజు అన్నారు- భానుమతి ఎక్కువ సమయాన్ని సంగీతానికి అప్పజెప్పేసిట్టయితే ...మనకి మరో మల్లేశ్వరి... మరో పట్టమ్మాళ్ అవిర్భవించేవారు అని! ఈమాట అక్షరాలా నిజం అనిపించాయి ఇదేమాట బాలారోజాలు కిందట అడిగాను - మీ పాటలంటే... జనాలకి ఎంతోయిష్టం! వింటాం అంటే...అ పాటపాటలే వినాల్సివస్తోంది! కొత్త పాటలు పాడవచ్చుకదా ... రికార్డులు విడుదల చేయవచ్చుకదా ... అని! ఇదిగో... ఈ పనులన్నీ అవగానే... ఆంధ్ర దేశంలో పాటకత్తెలేరిలు చేద్దామనుకుంటున్నాను. అనిచెప్పారు ఆమె - మద్రాసు వమ్ముద తిరిగాగాలు ఎగ్గే దెప్పుడు? భానుమతి కచ్చేరీలు చేసే దెప్పుడు?. అందుకే ఆమె - తన పాత చిత్రాల పాటలన్నీ ఎర్పి... కూర్చి ...చిత్రమాలగా జనాలకి అందించింది. ఆ సినిమాకి పెళ్ళి... కాపోపు ... ఆ మధురి సంగీతం విరాదాలి!!

### వేసవిలో శృంగారవానలు :

● మళ్ళీ మళయాళ చిత్రాలగోం పెరిగింది! లోగడ మళయాళం చిత్రాల పోస్టర్లగురించి ప్రేక్షకుల ఆందోళన చెయ్యడంతో...హైదరాబాదులో కాస్త తగ్గింది! కాసి తరిగి శృంగార పోస్టర్లు మరిన్ని పెరిగాయి శ్రీ బ్యాన్ గుంటూరు ఇటీవ ...అనగానే విజయవాడలో కూడా మళయాళం చిత్రాల గుంపుదగ్గరగా పెరిగింది! మళయాళ చిత్రాలకు మధ్యలో బూపలింలు లాటివి ఉంటేస్తారనేది బహిరంగ రహస్యం!!

# ఏజియనగరంలో వృత్తిశిక్షణా కేంద్రం త్వరలో ఏర్పాటు

విజయనగరం: ఏప్రిల్ 18 : చదివి అందరాలని కోసం ఏర్పాటైనవిద్యాసంస్థ అభివృద్ధిని ఇటీవల యిక్కడి జరిగిన ఒక సమావేశంలో జిల్లా కలెక్టరు శ్రీ వి.శర్మా రావు కొనియాడారు.

విద్యార్థి సంస్థ విస్తరిస్తున్న చదివి. మూగ చాలు పాఠశాల మొదటి వార్షికోత్సవములో అయన ప్రసంగించారు అంగి వికలుర జాబితికల కోసం సాంఘిక సంక్షేమ శాఖ 20 ఎకరాల సంస్థలో వృత్తి శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పుతుందని కలెక్టరు వివరించారు.

ఈవారికోత్సవ సభకు శ్రీ సి.దక్షిణామూర్తి అధ్యక్షత వహించారు. ఈ పాఠశాల పిల్లలలో అభివృద్ధి కనపడుతున్నదని ఇతరులపై ఆధారపడకుండా తమ జీవనాన్ని కొనసాగించేలా వారిని శిక్షితులను చేయాలని అయన అన్నారు.

10 మంది అర్హత్తులు వున్నటయితే అందరాలని కోసం ప్రత్యేకించి ఒక పాఠశాల జూన్ నుంచి ప్రారంభించవలసి వుంటుంది పాంపిక సంక్షేమ శాఖ డెప్యూటీ డైరెక్టర్ శ్రీ వి. ఆర్. అదినారాయణ మూర్తి తెలియజేశారు. ఈ పాఠశాలలో 18 మంది విద్యార్థులకు వసతిసౌకర్యాలకి రు 240 స్కాలర్ షిప్‌గా మంజూరు చేసేందుకు అయన హామీ యిచ్చారు.

ఈ విద్యా సంస్థలో 18 మంది కార్యవర్గ సభ్యులుగా వున్నారని పాఠశాల కార్యదర్శి శ్రీ ట బిట్టు తెలియజేశారు

ఈ పాఠశాల అభివృద్ధికి ఇతోధికంగా సహాయ పడాలని అర్థయిడు శ్రీ పర్వ్ నారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

(కె)

## రు.2 కోట్లు పైన మిగులుతో తూ. గో. జి. ప. బడ్జెట్

కాకినాడ. ఏప్రిల్ 18 : తూర్పు గోదావరిజిల్లాపరిషత్ 1984-85 సవరించిన బడ్జెట్ అందరాలను 1985-86 బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించింది.

రాష్ట్ర సహకార మంత్రి శ్రీ వై. రామకృష్ణుడు ఎత్తయిజా మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం, సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ వి. చెలుర్మన్ శ్రీ పొద్దు బాస్కర రామారావు అధ్యక్షతనసింహాచలం ప్రారంభ విల్వ రు 2 కోట్లు 16 లక్షల 22 వేల 99 ఉపాల అంచనా వేసిన తాండి రు 16 కోట్ల 12 లక్షల 2 వేల 7 వందల ఎనిమిదిరూపాయలు మొత్తం 18 కోట్లుపై చిలుకు కాగా అంచనా వేసిన తర్వాత రు 16 కోట్లు పైన వుంటుంది. ఆ విధంగా రు 2 కోట్లు 19 లక్షల 91 వేల 8 వందల 49 రూపాయలు మిగులు చూపబడింది.

రష్యాలో కొందరు అయిన 70 పయినవారిని వ్యాఖ్యానించారుట. రష్యాలో కూడా చీనాలోలాగే అగ్రరాజకీయ నాయకుల సగటు వయసు అధికంగా ఉండేది. శ్రీ గోర్బచేవ్ అధికారంలోకి వచ్చిన తరువాత అంచె తగ్గిఉండాలి భారతదేశంలో శ్రీ మొరార్జీదేశాయి సగటు అంచెను పెంచి ఉంటే శ్రీ రాజీవ్ గాంధీ దానిని బాగా తగ్గించివేశారనవచ్చు!

# లేఖలు

### కథలు

నమస్తా విదితీతనక్రియాం!
అవిచేక : పరమావధం పదమ్!

ఆస్థోళాలకి నిజంగా సంపూర్ణ రూపకల్పనగా వుంది. దీనిలోనే వస్తుకు కథ దక్కగా వుంది. పై శ్లోకం దయాదికి గుర్తు రావటం. తిరిగి ఉంటేని చేడకోవటం అలాగే మమత - మురళీకృష్ణను తొందరగానే అర్థం చేసుకో గలిగి ఇంటి మంది బయటకు గెంటటం ఆరోగ్యకరమైన పందిర్నాలు.

మనుషులకు ఆ మాత్రం వివేకంతప్పని పని అనుమాత్రం అర్థమౌతోంది. బ్రహ్మశ్రీ రావుగారికి కృతజ్ఞతలు

శ్రీనివాస హరి కృష్ణ. అనంతపురం.

### క్రికెట్

29-3-85 నాటికల్లో ప్రచురించిన "ప్రపంచ రికార్డు సృష్టించిన భారత్ క్రికెట్ జట్టు" గురించి బ్రాసిన మాటలు మా కార్యదాలాలు అయితే మార్చి 8న ఆస్ట్రేలియా- ఇండియా పోటీలో ఎవరికి "మేన్ ఆఫ్ ది మేచ్" ఇచ్చినది బ్రాయలేదు.

కారణాలు మీకే స్పష్ట. కోటిబొమ్మాళి.

### వాయిదా వేయాలి

అయ్యా శ్రీ పి.వి.కె.కృష్ణ యూనివర్సిటీ వారు మే నెల నుండి డిగ్రీ మూడవ సంవత్సరం. రెండవ సంవత్సరము పరీక్షలు జరుగుతాయని ప్రకటించినట్లున్నారు. అలాగే డిగ్రీ మొదటి సం॥ పరీక్షలు జూన్ నెల నుంచి యున్నవి. కాని రెండవ సం॥ డి.గ్రీ పరీక్షలను వాయిదా వేయాలని కోరుచున్నాను కారణం ఏమంటే యూనివర్సిటీ వారు నిర్వహించిన పీజులకి ఇంకా పరీక్ష కొన్ని పోస్టులు పూర్తి కాలేదు. అదే విధంగా పార్ట్ మెంటు ఎన్నికలు. కానవసరి ఎన్నికలు జరిగి అలు ఎంపాధ్యాయులకు. ఇటు విద్యార్థులకు చాలా ఇబ్బంది పెట్టేసినవి. రెండవ సం॥ పరీక్షలు వాయిదా వేయాలని మనవి.

ఎన్. సకిలాల్‌బాబు. ఇంటి నెం 277. వార్డు నెం. 2 అదోని 518301.

### హర్షం

అయ్యా 11.4.85 ఆంధ్రపత్రికలో "రిజర్వేషనులు విధానము పునఃపరిశీలన కు గో 684240

## పిట్టలు వాలని గోపుర

# పామర్రు ఆలయభూమి అమ్మకంలో కుంభకోణం?

పామర్రు,ఏప్రిల్ 18:ఇక్కడి శ్రీ వేణుగోపాలస్వామి వారి 2 ఎకరాల భూమిని బహిరంగ వేలం వేయకుండా ప్రైవేటు పార్టీలకు అమ్మేందుకు ప్రయత్నించడంతో పెద్ద కుంభకోణం జరిగేటట్టు ఉందని ఆ దేవస్థానం ధర్మకర్త శ్రీ తమ్మా కోటిరెడ్డి తెలియ చేసారు.

ప్రస్తుతం అక్కడ చదరపు గజం 80 రూపాయలు పెట్టి కొనేందుకు వ్యాపారస్తులు ముందుకువస్తూ ఉండగా దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనరు పాత రేటు ప్రకారం గజం 35 రూపాయల చొప్పున అమ్ముతామని, కొనదలుచుకొన్న వారు ఎక్సిక్యూటివ్ ఆఫీసరుకు పేర్లు ఇవ్వమనడం కూలా విచారకరమని ఆయన అన్నారు.

డిపార్టుమెంటు కొందరితో లాలూచీపడి భూమిని వారికి కట్టబెట్టేటట్టుందని ఆయన అభిప్రాయపడ్డారు.

1985 ఫిబ్రవరి 2న కమీషనర్ నుండి అమ్మకానికి ఉత్తరువులు వస్తే ఏప్రిల్ 6 వరకు ఎక్సిక్యూటివ్ ఆఫీసరు ఏవిధంగానూ పామర్రు ప్రజానీకానికి తెలియచేయలేకపోవడంలో కూడా ఏదో అంతర్యం ఉందని ఆయన అన్నారు.

ఈ విషయంమీద పామర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీ కె. నాందారయ్య సమావేశమనుకోరగా తనకు ఈ అమ్మకం విషయం చాలా ఆశ్చర్యం కలిగించిందని ఏప్రిల్ 10 వరకు తనకే విషయం తెలియదని ఒకవేళ అమ్మకం అమ్మకంమీద ఏదైనా అభ్యంతరం తెలుపుకొనేందుకు గడువు తీరిపోయేంత వరకు ఎక్సిక్యూటివ్ ఆఫీసరు ఈ అమ్మకం గురించి బయట పెట్టలేదేమోనని ఆయన అభిప్రాయ పడ్డారు

ఈ అమ్మకం గురించి వారి కార్యాలయం తలుపుకు, పంచాయతి ఆఫీసునోటీసు బోర్డుకి దాంతి వద్ద ప్రజలకు తెలిసేందుకు నోటీసు బోర్డులపై ఆ అమ్మకం ప్రకటన ఇప్పటికీ అతికించి ఉంచే బాగుండేదని ఆయన అన్నారు.

ఈ భూమి అమ్మకం విషయమై ధర్మకర్త శ్రీ కోటిరెడ్డిని వివరణను కోరగా 1981 డిసెంబరు 21న ట్రస్టుబోర్డు దేవస్థానానికి ఉన్న 11 ఎకరాలపై కవుడాకిచ్చే అదాయం కన్న అమ్మితే ఫిక్సెడ్ డిపాజిట్ల పైవచ్చే వడ్డీ ఎక్కువగా ఉందని తీర్మానించిన మీదట 1983 జనవరి 13న బహిరంగ వేలానికిగాను దేవాదాయశాఖ డాయింట్ కమీషనర్ శ్రీ పి. ఆనందరావు మెదరియార్ బహిరంగవేలం వేస్తామని ఒక పత్రికలో ప్రకటన చేసియున్నారని, కాని రాష్ట్ర ప్రభుత్వం ఆ స్థలాన్ని ప్రజోపయోగ కార్యక్రమాలకు కొంత స్థలం వినియోగిద్దామని ఆలోచించి ఆ వేలాన్ని జరుగనివ్వలేదు ఇట్లాదేవస్థానం భూమిలో 2 ఎకరాలను ఆర్. టి. సి. బస్సుస్టాండుకు, 2ఎకరాలు ఆసుపత్రికి తీసుకునేందుకు ఒప్పందాలు కుదిరాయన్నారు. ఈ రెండింటికీపోగా మిగిలిన 7 ఎకరాలలో ఇప్పుడు కేవలం 2 ఎకరాలకు మాత్రమే ప్రైవేటు పార్టీలకు అమ్ముతామని అంటున్నారు.

అయితే గతంనుండి శ్రీ ఈటుకూరి సిద్ధయ్య వంటివ్యాపారస్థులు దేవస్థానం భూమిని బహిరంగ వేలంలో కొంటామని దరఖాస్తులు పెట్టకొనగా ఇప్పుడు వేలం వేసే పద్ధతిని మాని డిపార్టుమెంటు దేవస్థానానికి నష్టాన్ని కలిగిస్తోందని ఆయన అన్నారు

ఇప్పటికి 1982 నుండి దేవస్థానం భూమి కవులదారులకు ఇవ్వడం జరుగుతోంది. అప్పటినుండి భూములపై అదాయంగాని, ఆర్. టి. సి. కి అమ్మినదానంపై వడ్డీగాని రాకుండా పోయిందని ఆయన అన్నారు.

ఆర్. టి. సి. బస్సుస్టాండుకు అమ్మిన స్థలం డబ్బు ఇప్పటి దేవస్థానంఅకౌంటుకు

(మిగతా 8 కాలంలో)

## చలపతి-గణపతి — కళాపోశి




# ఇదా మొదటి తరగతి తెలుగువాచకం!

ఆధునిక పాఠ్యప్రణాళిక ననుసరించి ప్రాథమికస్థాయిలో తెలుగు పాఠ్యపుస్తకాలు 1984-85 సం॥నుండి ప్రభుత్వము వారిచే క్రొత్తగా ప్రవేశపెట్టబడినాయి బాలల భవిష్యత్తును పునాది అయిన మొదటి వాచకం ఎలావుందో. బోధనలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనాయో, చేయవలసిన మార్పు చేర్పు లేమిటో అలోచించడం సమంజసంగా ఉంటుంది.

మొదటితరగతి బాల బాలికలు కేవలం 5 నుండి 6 లోపు సంవత్సరముల వయస్సు గలవారై వుంటారు. ఇంటి వాతావరణం నుండి బయట ప్రపంచంలో అడుగుపెట్టిన వీరికి నిత్యజీవితంలో వాడుకలో ఉన్న భాషాపదములతో ప్రారంభించి అక్షరాన్ని బొమ్మలద్వారా కలిగించవలసి వుంటుంది. కాని క్రొత్తగా ప్రవేశపెట్టబడిన మొదటివాచకంలో బాలబాలికలకు అచ్చులను పరిచయంచేయడంలో ఒక్కొక్క అక్షరానికి ఒక్కొక్క బొమ్మవాడి వెంటనే బొమ్మలులేని మూడేసి పదాలు వాడడం జరిగింది.

అలాగే హల్లులను నేర్పడానికి కూడా పైపద్ధతే వాడబడింది. మూడు అక్షరాల పదాలలోను, నాలుగుఅక్షరాల పదాలలోను, సగానికిపైగా పదాలు పిల్లలకు అందు బాటులో అంటే పరిచయంలేనివి వాడబడినాయి.

గ్రామీణ ప్రాంతాలలో వ్యవహారిక భాషననుసరించి ఉచ్చారణలో ఎన్నో దోషాలు పిల్లలు పలుకుతూ వుంటారు. ముఖ్యంగా వత్తులుపలకడం మరీ కష్టంగా వుంటుంది.

ప్రస్తుత వాచకములో ఇ.ఫు ఛ ఝ ఠ. ఢ ఛ ధ ఫ లలతో కూర్చిన పదాలలో ఘటిక, ఘటాపథం, ఛగల, ఝుంఝు ఝువేతుకంగు, ఠవర, ఢక్కనం మొదలైన పదాలు, వత్తులతో కూడిన కర్ఫపం, కపిత్థం, విద్యల మొదలైన ఎన్నోపదాలు పసివయసుల వారికి నోరు తిరగడానికి కష్టాన్నికలిగించి, బాలమంది పిల్లలకు చీకాకు కలిగించినవనే చెప్పవలసి వుంటుంది.

రంగురంగులతో బొమ్మలు బాలు వాడి నప్పటికి చరిత్రవీరులు, పురాణ పురుషుల బొమ్మలమకూడా వాడి వుంటే పిల్లలకు మరింత ఆకర్షణగా ఉండి ఉండేది. పేజీలకువాడిన అంకెలు పెద్దవిగా ప్రచురించిన తెలుగుకొబాటు, గణితబోధనలో అంకెలను నేర్పుటకు ముఖ్యంగా ఏకోపాధ్యాయులకు సులువుగా ఉంటుంది.

వివిధ ప్రాంతాల ఉపాధ్యాయుల, పెద్దల అనుభవాలను అభిప్రాయాలను గమనించి తగు విధంగా మార్పులు, చేర్పులు ఈసారి ముద్రణలో జరుగగలవని ఆశించాలి

—కొ. ఆంజనేయులు

# అంబేద్కర్ వైదికధర్మ వ్యతిరేకి కాడు: జోషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 18: డా॥ అంబేద్కర్ వైదిక ధర్మానికి వ్యతిరేకి కాదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ తొన్నపల్లి గడ్డి జోషి స్పష్టం చేశారు. అయితే అవిద్య అజ్ఞానంలతో హిందూ సమాజం తన సహజమైన మానవత్వ స్వరూపానికి అపచారం చేయడంతో మాత్రమే విభేదించాడని అన్నారు.

"సేవా భారతి" ఆధ్వర్యంలో జరిగిన డా॥ బి.ఆర్. అంబేద్కర్ 94వ జయంతి ఉత్సవాలలో ప్రసంగిస్తూ అన్ని సమస్యలకూ వైదిక ధర్మంలోనే పరిష్కారాలు లభింపగలవని ఆయన పేర్కొన్నారు.

దేశాన్ని చిన్నా భిన్నంచేస్తూ, మన వరకి వెన్నుపోటు పొడుస్తున్న కులవ్యవస్థపై డా॥ అంబేద్కర్ దండెత్తాడని అన్నారు అంటరానితనంతో మన ధైర్యం దిగజారిపోయిందని ఆవేదనను వ్యక్తంచేశారు.

అంటరానితనం భారతీయ సంస్కృతిలో భాగం కాదని, ఇది కేవలం చట్టాల వల్ల పోదని శ్రీ జోషి పేర్కొన్నారు.

దేశంలో హరిజనులపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టకపోతే హిందువులకు అవమానకరం అని హెచ్చరించారు.

విదిగ్మముల పన్నాగాలకు లోనుగాకుండా ఈ గడ్డపైపుట్టిన ధర్మాన్ని అనుసరిస్తానని డా॥ అంబేద్కర్ ముందు చూపుతో వ్యవహరించారని హిందూ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పొన్నెకంటి హనుమంతరావు కొనియాడారు.

ఆయన సభకు అధ్యక్షత వహిస్తూ ఇప్పటికీ ప్రజలలో గల అసంతృప్తిని అవకాశంగా తీసుకొని దేశ సమగ్రతను భంగం కల్గించేందుకు కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని హెచ్చరించారు.

ఆర్థిక సమానతలు పోనిదే సాంఘిక అసమానతా సాధ్యంకాదని డా. డి.ఎ ఆర్. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు, అంబేద్కర్ తనం మన ధర్మంలో భాగం కాకపోయి నప్పటికి నేటికి గ్రామ ప్రాంతాలలో నాటుకొని ఉన్నదని తెలిపారు.

హిందూ సమాజంలోని తోటిమానవులను అంటరానివారనం పేరుతో దూరంగా ఉంచితే దేశ స్వాతంత్ర్యం అప్పుగా కూలిపోతుందని డా, అంబేద్కర్ ఎంతో ముందుగానే హెచ్చరించారని శ్రీ దానరి ఆంజనేయులు గుర్తుచేశారు.

మతాంతీకరణం పేరుతో కేవలం మత ప్రచారం కొరకుగాక తిరిగి ఇక్కడ విదేశీ సామ్రాజ్యం స్థాపించడానికి కుట్రలు జరుగుతున్నాయని సోదాహరణంగా ఉదహరించారు. హిందువులను మైనారిటీలుగా చేసి ప్రజాస్వామ్యం ద్వారానే విదేశీ శక్తులు రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోగలవని హెచ్చరించారు.

ఉపేక్షించబడిన పోరాటాలను తప్పకతో అదరణలో మనలో లీనంచేసుకోవడానికి కృషి చేయాలని కోరారు. కొలుపుల శ్రీ కొల్లా రాధాకృష్ణమూర్తి స్వాగతం పలికారు.

(2 కాలం తరువాయి)

జమవడకపోవడం వంటివి చాలా విచారింద వలసిన విషయాలని. ఆ అన్నిటి పి డబ్ల్యు. డి వారికి ట్రాన్స్ఫర్ట్ అప్లై అర్. టి.సి. వారు వారి స్థలంలో ఇండటం వంటివి ఒక లింక్ ఎస్టేప్లింజి పనులు లాగా తయారయిందని ఆయన అన్నారు.

ఇది ఇట్లా ఉండగా వ్యాపారస్థులు దుకాణాల నిర్మాణాలకోసం, గృహస్థులు ఇళ్ళను నిర్మించుకొనేందుకు, సాంఘిక సేవలు కొన్ని వర్గాలవారికి ఇళ్ళను నిర్మించేందుకుగాను ఆ స్థలం కోసం అరాటపడుతున్నారు.

ఆ స్థలం మంచి వ్యాపారస్థలంగా మారుతున్నదవటంచేత వాటి పోటీలు పడుతున్నారు. కొందరు బహిరంగ వేలానికి దక్కేందుకు ఉన్నతాధికారులకు టెలిగ్రాములు, దరఖాస్తులు పంపుతున్నారు. (క)

# సి.నా.రె. తొట్టంబేడు రాక

శ్రీకాళహస్తి ఏప్రిల్ 18 తెలుగు అధికారభాష సంఘాధ్యక్షులు శ్రీ సి. నారాయణరెడ్డి ఇప్పటకు విచ్చేసి తొట్టంబేడు సమితి కార్యాలయంలో సమావేశం జరిపారు. శ్రీకాళహస్తి తొట్టంబేడు తాలూకాలలో ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగుఅధికారభాషను ఎంతవరకు ఏ విధంగా అమలు జరుగుతుందో పరిశీలించి, తాలూకాస్థాయి వరకు అమలు పరుస్తున్నందుకు తమ సంతృప్తిని వెల్లడించారు. కాని కొందరు అధికారులు కొన్ని ఇంగ్లీషు పదాలకు సరియైన తెలుగుభాష పదాలు తోడింపలేకపోకపోవ్నారు. వారుఅధికారులతోముచ్చటిస్తూనాసరళమైనపదప్రయోగం, మిగిలిన ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో జరపాలని ఆ విధంగా చట్టం చేయబడి వున్నదనిచెప్పారు. రాష్ట్ర సాయిసుండి జిల్లాస్థాయికి ఉత్తరప్రత్యుత్తరాలు తెలుగులో వచ్చిన యెడల మేముకూడా తెలుగులో జవాబులు వ్రాయగలమని చెప్పారు. (క)

## రెవెన్యూ సర్వీసు సంఘం

చిత్తూరుజిల్లా తొట్టంబేడు తాలూకా రెవెన్యూ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ కె. బాలకృష్ణ అధ్యక్షతను దీర్మాలు చేయబడింది. అధ్యక్షులు శ్రీ టి. కృష్ణమూర్తి కార్యదర్శి కె. సుబ్రహ్మణ్యంరెడ్డి. కోశాధికారి ఎ. వి. సుబ్రమణ్యం

## 26 మంచినీటి బోర్లు

శ్రీకాళహస్తి ప్రాంతంలో మంచినీటి ఎద్దడిని, ఎదుర్కొనుటకు శ్రీకాళహస్తి పంచాయితీ సమితికి 10. తొట్టంబేడు సమితికి 16 మంచినీటి బోర్లు ప్రభుత్వం మంజూరు చేసారు, ఈ బోర్లు ముఖ్యంగా గిరిజన హరిజన ప్రాంతాలకు ప్రత్యేకంగా కేటాయించబడ్డాయి.

బోర్లు నిర్మాణం వింధాయితీరాజ్ యింజనీరింగ్ శాఖవారు చేపడుతున్నారు. (క)

# పెంచేవారు, తుంచేవారు

నీలంరాజు లక్ష్మీప్రసాద్

ఆ మధ్య ఒక హెడ్‌కానిస్టేబుల్ తన మత విధులననుసరించి తాను గడ్డం పెంచుకోవలసివున్నదని, ఈ విధ్య సర్వీసునిబంధనల నుల్లంఘించేటంతటిదైనా, తన హక్కును ఎవరూ తీసివేయ వీలులేదని వాదించినప్పుడు కోర్టువారు అలాంటి హక్కేమీలేదని తీర్పుచెప్పారు. మత విశ్వాసాలెలావున్నప్పటికి కొందరికి గడ్డం పెంచుకోడంమీద మోజు ఏర్పడుతుంది. అది తమ వ్యక్తిత్వాన్నో, తమ విశ్వాన్నో ప్రకటిస్తుందని వారి నమ్మకం. గడ్డం పెంచుకుంటే షేవ్ చేసుకోవలసిన అవసరం తీరిపోతుంది. ఆ పైమంత కలిసి వస్తుందని కొందరి అభిప్రాయం. పెంచిన గడ్డాన్ని నిత్యమూ దువ్వి పరిశుభ్రంగా వుంచడానికి చేసే ప్రయత్నంలో మరింత కాలం వృధాపోతుంది. కాబట్టి ఈ వాదన సంగీకరించలేము. ఒకవేళ పైమ్ కలిసి వస్తుందని అంగీకరించినా ఆ కలిసివచ్చిన కాలాన్ని ఈ ప్రబుద్ధులెవరూ పెద్దగా సద్వినియోగం చేస్తున్నట్లు కనుపించదు. యోగులు విరాగులు అడవుల్లో కొండల్లో నివసిస్తారు కాబట్టి తగు సదుపాయాలు లేక అవలంబించే ఈ విధానాన్ని సంఘంలో తిరుగాడే ఈ పుర్రకాదు అవలంబించడంలో ఔచిత్యమేమిటో అర్థంకాదు.

అధికంగా జుట్టుపెంచిన కొద్దీ ఇతోధికంగా దానికి సేవ జేయాల్సివస్తుంది. అలా చేయనివల్లనే అదొక దుబ్బులాగా పెరిగి పెంచినవారికే కాకుండా అతడి చుట్టూ వున్నవారికి కూడా ఆరోగ్యరీత్యా ఇబ్బంది కలిగించవచ్చు. ఇలాంటి ప్రమాదమున్నదని తమధ్యన పాశ్చాత్యదాడ్లు హెచ్చరిస్తున్నాడు. పెంట్రుకలు పెరిగే చోటల్లా పెరగనిస్తామని బెదిరించే నేటి యువతరాన్ని చూచినప్పుడు దేహభాగాల్లో కొన్నిటికి అసలు పెంట్రుకలు మొలవకపోవడమే మనకి అదృష్టమనుకోవాలి. అంతవుల్చిచూస్తే అవి తరుచు నడకకువచ్చేగింజే కాలిపాదాలమీద పెంట్రుకలు మొలవడంలేదని తెలుస్తుంది. ఏ అవయవాలతోనైతే ఆహారాన్ని లాక్కుంటయ్యో, ఏ పాదాలమీదైతే తిరుగాడుతయ్యో అలాంటి చోట పెంట్రుకలుండడం నిష్ప్రయోజనం కాబట్టి మొలవవని ఒక నిర్ధారణం. పరిణామక్రమంలో పెంట్రుకలుమొలిచే దేహభాగాల్లో వాటి బదులు మొద్దుబారిన చర్మమే ఎక్కువ ప్రయోజన మయినందువల్ల అదే నివాసం రూపొందిందని మరొకనిర్ధారణం.

## రాజుగారి సందేహం

శాస్త్రీయమైన చర్చ అటుంచి మనిషి హస్తంమీద పెంట్రుకలు లేకపోవడానికి ఒక తమాషా కథ వుంది. "నా హస్తాలమీద పెంట్రుకలు లేకపోవడానికి కారణమేమిటి?" అని ఒక మహారాజు తన వయస్యుని అడిగాడు-

"మీరు ఎదుటా మీ చేతిమీదుగా దాటిస్తుంటారు కదా మహారాజా. అందువల్ల పెంట్రుకలన్నీ రాలిపోయివుంటై" అని విస్పంకోరంగా జైర్ కొట్టేశాడు ఆ వయస్యుడు

"ఎవరి నేచూచిన ఇతర మనుష్యుల హస్తాలమీద కూడా పెంట్రుకలు కనుపించవే? వారి కెట్లా మాయమయినవంటావ్?"

"మీ దగ్గరినుంచి ఎదుటా తమ హస్తాలతో దానం తీసుకుంటుంటారు కాబట్టి అరిగిపోయి వుంటై ప్రభూ" అని నిర్భయంగా పొగిడేశాడు వయస్యుడు

"ఏమీ ఇవ్వనివాడు. ఏమీ తీసుకోనివారి సంగతేమిటంటావ్? వారి హస్తాలమీద కూడా పెంట్రుకలు కనుపించవే?"అన్నాడు మహారాజు. ఈ సారి వయస్యుడేమి చెప్తాడో చూద్దాం.

"తనిపిం పొదుగూకా ఇవ్వకుండానూ తీసుకోకుండానూ ఉండిపోయినందుకు. దిగులుతో చేతులు నలుపుకుంటూ కూచున్నందువల్ల వారికికూడా పెంట్రుకలు శూన్యమయి వుంటై మహారాజా" అని తనిపిని సమాధానం చెప్పేశాడు ఆ యుక్తిపరుడు. *

# యుద్ధకాండ

యామిజాల పద్మనాభ స్వామి

శ్రీ వాల్మీకి రామాయణం—

## 106 వ సర్గ

—: ద్రావణ రథం :—

సరథం సారథిర్భ్రష్టః సరసైన్య ప్రదర్శనం
గంధర్వ నగరాకారం సమాద్రిత పతాకినమ్
యుక్తం తురగ సంపన్నైః వాతరంహైశ్చ మారిషః
యుద్ధోపకరణైః పూర్ణం పతాకాధ్వజమాలినమ్
గ్రసంతమివదాకాశం నాదయంతం వసుందరాం
ప్రణాశం వసైన్యానాం స్వసైన్యానాం ప్రహర్షణమ్
రావణస్య రథం క్షిప్రం చోదయామాస సారథిః

రావణ రథం నగరాని బలగానికి తీయుంకరం. దాని రూపం గంధర్వనగరం లాగుంటుంది. ఎత్తయిన స్తంభంతో రెపరెపలాడుతూంది దాని పైనున్న జెండా, సర్వ శుభకరణాలతో బంగారు తీగల మిగిగలతో దగదగలాడుతున్నాయి దానిని లాగుతున్న గుర్రాలు. యుద్ధానికి కావలసిన అయుధ సామగ్రి ఉండవలసినంత ఉంది. ఆకాశాన్ని మింగుతున్నట్టుంది జెండాలతో. భూమిని దద్దరిల్లచేస్తూంది. వర సైన్యానికి నాశం కూదిస్తూ స్వసైన్యానికి సంతోషం కలిగిస్తూంది, అలాటి రథాన్ని సారథి అతి వేగంగా యుద్ధభూమికి తోలుకువెళ్ళాడు,

(చిత్రమైన వస్త్రాలు, చిత్రమైన చుట్టు గోడలు. గోపురాలు, గృహ భాగాలు, వింత వింత జెండాలు. చంద్రశాలలుకలది గంధర్వ నగరం, దానియందలి జెండాలు, యుద్ధ సాధనాలూ శత్రుభీకరాలు, రావణ రథం అలాగున్నది.)

[స శేషం]

# దినఫలం

19-4-1985 శుక్రవారం శక సం. 1907 - చైత్రం - 29

★ మేషం : అనుకొన్న విధంగా అన్నీ జరిగితే యితరం: గొప్పవారిక్రింద జమ. వ్యాపారమందో, వ్యవహారమందో ఏవో అటంకాలు, చికాకు.

★ వృషభం : మధ్యాహ్నంతో, అలస్యంగా చేసిన పనిపరిగూర్చి బాగా పశ్చాత్తాప పడుతాడు. మీకు గల రాజకీయ జ్ఞానం ప్రకాశవంతం కాకపోవటం గమనిస్తారు వాహితీ రంగావకాశాలు జారిపోతాయి.

★ మిథునం : మీ వలన మాత్రం ఉపకారం పొందినవారు. మీకు సాయపడుతూన్నది తల్లి అందులకై శ్రమించుటనవసరం. ధనరీత్యా బాగుండని దినం.

★ కర్కాటకం : తలంచిన వ్యవహారం అలాగే జరిగిపోతుంది. ప్రత్యర్థులు మీకు లొంగి యుండటం గమనిస్తారు. ఈ దినం ఎంత మెలకువతో మెలగితే అంత మేలు.

★ సింహం : మీ స్థితి పెరగటం, సుఖ సంతోషాలు లభ్యంకావటం, ఉద్యోగాన్వేషణయందు శుభ సూచక దినం, రావలసిన డబ్బు చేతికందటం కూడా దిన విశేషమే.

★ కన్య : అవసరాల తగినంత డబ్బయినా చేతికందుతుంది స్థిరాస్తి యందు పెంపు కనిపిస్తుంది. కుటుంబ కార్య ప్రస్తావనలతోనే ప్రొద్దుపోతుంది.

★ తుల : రాజకీయపు మిత్రులను కలిసికోవటం. మీకు సంబంధించిన శుభవార్త వినవస్తుంది అత్యవసరంగా ప్రయాణించుట కొందరకు సంభవం.

★ వృశ్చికం : ఒకానొక వ్యవహారం బాగా యిబ్బందిని కలిగిస్తుంది. అధిక శ్రమతో ఉద్యోగ భారం. మిత్రులతో పర్షణ యిత్యాది అనానుకూలములు ఎప్పుడుగలవు.

★ ధనుస్సు : స్థిరవరాస్థులందు కొంత పెంపుచేయు తలంపు భాసిస్తుంది. అనవసరపు అంతరాయాలు తొలగిపోతాయి, గమనించండి.

★ మకరం : మీ స్థితియందివృద్ధి చెప్పదగిన అంశం. దూర ప్రయాణాలు మానుకోవటం ఎంతైనా మంచిది. సటన, సంగీతాలందు ప్రావీణ్యతగలవారికి మంచి అవకాశాలు.

★ కుంభం : ఎందరి నాశ్రయించినా, ఎంత ప్రకటనలిచ్చి పనికు అమ్మచూపినా, ఒకవేళ విలువ తగ్గించి అమ్మచూపినా చెల్లని సరకు ఉండి ఏమి లాభం?

★ మీనం : కొందరకు ఆశించిన 'ప్రమోషన్' లభ్యంకాగలదు. మిత్రులనో, బంధువులనో కలిసికోగలరు. ఒకానొక అవకాశం చేయిజారిపోవటం కొందరు గమనించగలరు.

— విద్వాన్ కోటు సత్యరంగయ్యశాస్త్రి

# పొదుపు పేర వాహన స్థంభన న్యాయమా?

పెట్రోలు వాడకం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పొదుపుచర్యలలో ఒక భాగంగా రెవిన్యూ, నీటి పనులు, పోలీస్ శాఖ పంచాయితీరాజ్ వాహనాలు మినహాయించి, మిగతా శాఖవారి మోటారు వాహనాలను ఆయా జిల్లా కలెక్టర్లకు ఆర్. డి. ఓ. లకు పంపివేయాలని ఆదేశాలు జారీచేశారు, ఈ ఆదేశాలు ఎంతవరకు సఫలీకృతం అవుతాయో ఊహించడం కష్టం. కలెక్టరు అధ్వర్యంలో ఉంచిన ఈ వాహనాలు సక్రమంగా పనిచేయుతయో, లేవో ఊహించలేము. అవి నడిపించే బాధ్యత, అటు ఆ సంబంధిత శాఖ డిపార్టుమెంటు అధికారులకుగానీ, ఇటు కలెక్టరుకు గానీ ఉంటుందనుట అనుమానాస్పదమే.

ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ వాహనాలు ఆ శాఖకు చాలా అవసరం. దేశంలో అధిక జనాభా అరికట్టుటకు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టి ఈ క్లిష్ట సందర్భంలో వైద్య ఆరోగ్యశాఖ వాహనాలు కలెక్టరీ వద్ద మిలవ వుంటుట. జాతీయ ప్రాధాన్యంగల కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు మంటుపడుటకు అవకాశం కలదు. అంతే గాక, కలరా, విషజ్వరాలు ముప్పగు అంటువ్యాధులు అదుపు చేయుటకు, విధిగా ఆ శాఖకు ఎల్లవేళల వాహనాలు అవసరమవసరతప్పదు, ఆ శాఖకు చాలభాగం వాహనాలు 'యూనిసెఫ్' సంస్థవారి కేంద్ర ప్రభుత్వం వారు సరఫరా చేశారు. పెట్రోలు పొదుపు అనే నెపంపై ఉచితంగా సరఫరా చేసిన వాహనాలు చెడి పోవుట తథ్యం. కోట్లాది రూపాయిలు వ్యయం చేసి కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు ముమ్మరంగా అమలుచేసే ఈక్లిష్ట సమయంలో పెట్రోలు వాడకంపై పొదుపు అనే కుంటు సాకుతో వీటిని కలెక్టరు అధీనం చేయుట వివేకవంతమైన చర్య కాదనక తప్పదు.

మిగతా డిపార్టుమెంటులవారి వాహనాలు కూడా ఆయా శాఖాధికారుల వద్దనే ఉంచి, పెట్రోలు వ్యయంపై పరిమితిని విధించి వాటిని సక్రమంగా పనిచేసేలా చేయుట ప్రభుత్వ ధర్మమైఉంది. కాగా ఆయా వాహనాల డ్రైవర్లు పనిలేకుండా జీతం తీయవలసివచ్చుట అంత ఉచితం కాదు.

అన్నివర్గాల ముడిసరుకులు రేట్లు బాగా పెరిగిన ఈ సందర్భంలో అధికారుల వ్యయనపై పరిమితిని విధించాలేగాని అవి జిల్లాల డివిజనుల కేంద్రాలలో నెట్టివేసి వాటిని తప్పట్టేలాచేసి, పొదుచేసి కోట్లకొలది ప్రభుత్వ ధనాన్ని వృధా చేయుట అంత సమంజసంకాదేమో!

—ఆర్. పద్మనాభరావు

## శ్రీ నరసింహశర్మకు తాడేపల్లిలో సన్మానం

విజయవాడ, ఏప్రిల్ 18 : తాడేపల్లి సీతారామ కళ్యాణ మహోత్సవ కమిటి వాడు శ్రీ సరస్వతులవేంకటనరసింహశర్మ (తాడేపల్లి రైల్వేగూడ్స్ సూపర్‌వైజర్)ని ఘనంగా సన్మానించారు. సభకు శ్రీ రజనయ్య (సి. టి. యస్) అధ్యక్షత వహించారు. సన్మాన కమిటీ తరపున శ్రీ కాలేగంటాలు సన్మాన పత్రాన్ని సమర్పించారు. ప్రవీణా అర్థ్స కార్యదర్శి అర్పించారు. శ్రీ సెబాస్టియన్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ గురవయ్య ఎలక్ట్రికల్ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ కె. మాణిక్యాలరావు నాటక రచయిత నాగశ్రీ తమ ప్రసంగాలలో శ్రీ గుణగణాలను వారి కార్మిక సేవా తత్పరతను ప్రశంసించారు.


STAFF SELECTION COMMISSION

*Advt. No. 5/85* Applications are invited for the following posts to reach the Regional Director (SR) Staff Selection Commission, 735, Anna Salai, LIC Building, 2nd Floor, Madras-600 002 by **6.5.85**

(SR-1) **ONE ASSISTANT LIBRARIAN GRADE I:** Archaeological Survey of India PS Rs 425-700 Age: Below 30 yrs EQ. (i) Deg (ii) Dip. in Lib. Sc DQ: Knowledge of atleast one foreign language other than English. IP at Bangalore with all-India service liability. (Profi-test in Lib. Sc.).

(SR-2) **ONE TECHNICAL ASSISTANT:** Save Grain Campaign Post reserved for ExS. PS: Rs.425-700. Age: Below 25 yrs. EQ: (i) Deg. in Agri or B.Sc with Botany or Zoology. (ii) Knowledge of Telugu IP at Hyderabad with all-India service liability

(SR-3) **NINE INVESTIGATORS:** National sample Survey Organisation 5 posts reserved for ST, 4 for ExS. PS Rs. 380-640 Age: 20-26 yrs. (relaxable upto 35 yrs for Govt. servants). EQ: (i) Deg with Mathematics or Statistics or Economics as a subject (ii) Ability to read, write and speak Tamil. DQ: (i) Capacity to undertake strenuous outdoor work (ii) Knowledge of other regional languages. IP: Anywhere in Tamil Nadu with all-India service liability. (Profi-Test in (i) "Economics" or (ii) "Mathematics and Statistics"). **(Please indicate the option.).**

(SR-4) **ONE LIBRARIAN:** Central Institute of Fisheries, Nautical & Engg. Training Unit. PS Rs 330-560 Age: Below 25 yrs EQ (i) Deg. in Sc. (ii) Dip. or Certificate in Librarianship. DQ: Practical Experience in Lib. work. IP at Visakhapatinam with all-India service liabilities. (Profi-test in Lib. Sc.)

(SR-5) **ONE FIELD INVESTIGATOR:** Directorate of Plant Protection Post reserved for ST PS Rs. 330-560. Age: 18-25 yrs EQ: B Sc. in Agriculture or B.Sc. Preferably with Biology as an exclusive subject IP at Bangalore with all-India service liability. (Profi-test in Lib. Sc.I.

(SR-2) **ONE TECHNICAL ASSISTANT:** Save Grain Campaign Post reserved for ExS. PS: Rs.425-700. Age: Below 25 yrs. EQ: (i) Deg. in Agri or B.Sc with Botany or Zoology. (ii) Knowledge of Telugu IP at Hyderabad with all-India service liability

(SR-3) **NINE INVESTIGATORS:** National sample Survey Organisation 5 posts reserved for ST, 4 for ExS. PS Rs. 380-640 Age: 20-26 yrs. (relaxable upto 35 yrs for Govt. servants). EQ: (i) Deg with Mathematics or Statistics or Economics as a subject (ii) Ability to read, write and speak Tamil. DQ: (i) Capacity to undertake strenuous outdoor work (ii) Knowledge of other regional languages. IP: Anywhere in Tamil Nadu with all-India service liability. (Profi-Test in (i) "Economics" or (ii) "Mathematics and Statistics"). **(Please indicate the option.).**

(SR-4) **ONE LIBRARIAN:** Central Institute of Fisheries, Nautical & Engg. Training Unit. PS Rs 330-560 Age: Below 25 yrs EQ (i) Deg. in Sc. (ii) Dip. or Certificate in Librarianship. DQ: Practical Experience in Lib. work. IP at Visakhapatinam with all-India service liabilities. (Profi-test in Lib. Sc.)

(SR-5) **ONE FIELD INVESTIGATOR:** Directorate of Plant Protection Post reserved for ST PS Rs. 330-560. Age: 18-25 yrs EQ: B Sc. in Agriculture or B.Sc. Preferably with Biology as an exclusive subject IP at Bangalore with all-India service liability. (Profi-test in Lib. Sc.I.

(SR-6) **FOUR JUNIOR CHECKERS.** Overseas Communications Service One post reserved for ST PS: Rs 260-430 Age 18-25 yrs. EQ: Matriculation or eqv IP at Madras with all-India service liability

(SR-7) **ONE STORE CLERK:** Geological Survey of India PS Rs. 260-400. Age 18-25 yrs EQ (i) Matriculation or eqv (ii) One yr's experience in handling technical Stores in a reputed technical/Scientific orgn. IP at Mangalore

**ABBREVIATIONS USED:** EQ—Essential Qualification DQ—Desirable Qualifications SC—Scheduled Caste ST—Scheduled Tribe ExS—Ex-Servicemen PH—Physically Handicapped PS—Pay Scale IPO—Indian Postal Order IP—Initial Posting Deg—Degree Dip—Diploma Agri—Agriculture Lib—Library Sc—Science Eqv—Equivalent Profi Test—Profic

# దక్షిణాఫ్రికాతో తెగతెంపులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

నందియా గురించిన భారత్ ముసాయిదా పత్రాన్ని విఐంద దేశాల అధికారులు పరిశీలించ సాగారు. నందియాలో తిష్టవేయడాన్ని ప్రపంచ రాజ్యాలు విరవిస్తున్న దక్షిణాఫ్రికా లెక్క చేయకుండా వున్నందున ఆ దేశంతో అన్ని బంధాలు తెంచుకోవాలని ఇందుకుగాను స్వల్పం దంగా చర్యలు తీసుకోవాలని అన్ని రాజ్యాలను ఈ ముసాయిదా కోరుతున్నది. ఈ ముసాయిదాలో రెండు భాగాలున్నాయి ఒకటి ప్రకటన, మరొకటి కార్యాచరణ. కొన్ని పాశ్చాత్య రాజ్యాలు, ఇస్రాయెల్ దక్షిణాఫ్రికాతో ఆర్థిక సైనిక, రాజకీయ రంగాలలో భాగస్వామ్యం పెట్టుకోవడాన్ని ఈ ముసాయిదా విరవిస్తున్నది.

ఇటువంటి సహకారం దక్షిణాఫ్రికాకు చాలని నూచిస్తున్నది. అంగోలాలో క్యూబా సేనల ఉపసంహరణ వంటి అంశాలలో ఈ స్వాతంత్ర్య ప్రధాన వ్యవహారాన్ని ముడిపెట్టడాన్ని విఐంద రాజ్యాలు ఖండించడం సమంజసమేనని ఈ ముసాయిదా పునరుద్ఘాటించింది.

నందియాలో తిష్టవేయడం శాంతి, భద్రతలకు తీవ్ర ప్రమాదంగా ఈ ముసాయిదాలోని ప్రకటన భాగం వర్ణిస్తున్నది.

విఐంద రాజ్యాల అధికారులు న్యూఢిల్లీలో 18న సమావేశమై నందియా స్వాతంత్ర్య సాధనకు కార్యాచరణ గురించి పరిశీలిస్తున్నారు, భారత్ ముసాయిదాను కూడా పరిశీలిస్తారు. 19న విఐంద రాజ్యాల సమన్వయ విభాగం సమావేశం ప్రారంభ మవుతుంది. విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ రమేశ్ భండారి 18న జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించారు.

# ప్రభుత్వంపై దావాలో కోర్టు ఫీజు మాఫీ

వరంగల్లు, ఏప్రిల్ 18

గూడూరు తాలూకా కొత్తగూడెం గ్రామంలో గతనెల పదోతేదీన జరిగిన అగ్ని ప్రమాదానికి ప్రభుత్వాధినేతే బాధ్యత అంటూ ఆ గ్రామస్థులు కోటి ఆడు లక్షల రూపాయల నష్ట పరిహారం కోసం వేసిన దావాలో కోర్టు ఫీజు ఐదు లక్షల 13 వేల 314 రూపాయలను జిల్లా న్యాయ సహాయ సలహా సంఘం మినహాయించింది. సలహా సంఘం - చైర్మన్ అయిన జిల్లా జడ్జి శ్రీ బి. పాండు రంగారావు కేసు నిర్వహణకు అదనంగా అయ్యే ఖర్చులకుగాను రు. 7020 లు కూడా మంజూరు చేశారు.

గత నెలలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక బ్యాంకు భవనం తప్ప దాదాపు కొత్తగూడెం గ్రామమంతా తగలబడిన సంగతి పాఠకులకు తెలుసు. ఆ గ్రామంలో మొత్తం 234 కుటుంబాల వాడ కలిసి కట్టగా నష్ట పరిహారం కోసం ప్రభుత్వం మీద దావా వేశారు. (ని)

# మండలిలో తె. దే. రాజకీయాల్లో మలుపు

కరీంనగర్, ఏప్రిల్ 18

మంథనిలో తెలుగుదేశం పార్టీ ముఠా రాజకీయాలు అనక్తికరమైన మలుపు తిరిగాయి. శ్రీ గొట్ల జనార్దన్ రెడ్డి సమితిఅధ్యక్షుడు శ్రీ రాజారెడ్డి ముఠాల మధ్య నష్టగిడ్డివేస్తే భగ్గున మండుతోంది.

అసెంబ్లీ ఎన్నికల తర్వాత శ్రీ జనార్దన్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండు చేస్తారని శ్రీ రాజారెడ్డి వర్గీయులు ప్రచారం చేశారు. ఎన్నికలు ముగిసి నెల రోజులు దాటినా ఆయనను సస్పెండ్ చేయక పోవడంతో సస్పెన్షన్ ప్రచారం కట్టకథగా తేలిపోయింది.

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని కొత్తగా స్థాపించినప్పుడు కరీంనగర్ జిల్లాలో ఆ పార్టీ మొదటి శాఖ మంథనిలో ఏర్పాటుయింది. ఆ శాఖ ఏర్పాటుకు మూల కారకులయిన మంథని సర్పంచు శ్రీ విఠల్‌రావు, శ్రీ సుబ్బారావు, న్యాయవాది సత్యనారాయణలు యున్నారు అడుగుంటి పోయాడు, తెలుగుదేశం పార్టీ ప్రచారం ఊపు అందుకుంటున్న సమయంలో జనగామ సర్పంచు శ్రీ గొట్ల జనార్దన్ రెడ్డి ఆ పార్టీ అధినేత శ్రీ ఎన్టీ రామారావుతో దగ్గరి సంబంధాలు ఏర్పాటు చేసుకోగల గారు. పార్టీలో శ్రీ జనార్దన్ రెడ్డిప్రాముఖ్యం పెరిగిపోవడం సమితి అధ్యక్షుడు శ్రీ రాజారెడ్డికి కంటగింపుగా తయారైంది.

శ్రీ జనార్దన్ రెడ్డిని దెబ్బతీయడానికి శ్రీ రాజిరెడ్డి సంజయ్ మంచ్‌లో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా 1983 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి నోడిపోయాడు. పార్టీటికెటు సంపాదించుకోవడంలో పోరాటం తీవ్రమైన శ్రీ జనార్దన్ రెడ్డి జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ ప్రతిష్ఠను పెంచి శ్రీ రామారావుకు మరింత అప్తుడయ్యాడు. శ్రీ రామారావు ఆయనను ఎమ్మెల్సీని చేశాడు.

శ్రీ జనార్దనరెడ్డి ఎమ్మెల్సీ కాగానే పార్టీమీద ఆయన పెత్తనం చెలాయించడం మొదలు పెట్టాడు. దాంతో పార్టీ వర్గాలలో చీలికలు మొదలయ్యాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శ్రీ జనార్దనరెడ్డి తెలుగుదేశం టిక్కెట్టు కోసం పెట్టుకున్న దరఖాస్తును ఎమ్మెల్సీలకు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వరనే కారణం చూపి శ్రీ రామారావు తిరాకరించాడు. దాంతో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని నిర్ణయించుకొని చివరకు సంజయ్‌మంచ్ టికెట్ సంపాదించుకొన్నాడు. అయితే మళ్ళీ మనసుమార్చుకుని తనకు లభించిన మంచ్ టికెట్‌ను తన కుడిభుజమైన శ్రీ గోపాల్ రెడ్డికి దానాలు చేయించి ఆయనను రంగంలోకి పంపాడు. తానుమాత్రం తెలుగుదేశంలోనే వుండిపోయాడు. మొత్తమ్మీద శ్రీ గోపాల్ రెడ్డి వోడిపోయాడు. ఆగస్టు సంక్షోభ సమయంలో శ్రీ జనార్దనరెడ్డిలో పాయకారిగా నాదెండ్ల వర్గానికి మద్దతుపలికినట్టు వార్తలు పొక్కాయి.

శ్రీ జనార్దనరెడ్డిమీద కోపంతో శ్రీ రాజారెడ్డి వర్గం అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశానికి దాసటగా నిలబడ్డాడు. అయినా తెలుగుదేశం అభ్యర్థికి పోటమితప్పలేదు. శ్రీ జనార్దన్ రెడ్డి ముఖవంగా వుండటం వల్లనే పార్టీ అభ్యర్థి వోడియాడని ప్రచారం జరిగింది. శ్రీ రాజారెడ్డి వర్గీయులు ఈ విషయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉపేంద్ర దృష్టికి తీసుకెళ్ళారు. శ్రీ ఉపేంద్ర తమకు శ్రీ జనార్దన రెడ్డిని సస్పెండ్ చేయాలనని హామీ యిచ్చినట్టు శ్రీ రాజారెడ్డి వర్గీయులు ప్రచారం చేసుకున్నారు. మొత్తమీద తెలుగుదేశం మంథని శాఖలో ముఠా తగాదాలు రావణకాష్ఠంలా రాజుకు టూనే ఉన్నాయి.

# 2 బస్సులు గుద్దుకొని 15 మంది మృతి

నంద్యాల, ఏప్రిల్ 18

ఇవటిని 3 కి.మీ., దూరంలోని బ్రహ్మపురి గ్రామం సమీపంలో గురువారం ఉదయం రెండు ప్రయాణికుల బస్సులు గుద్దుకొని కనీసం 15 మంది మరణించారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ ప్రమాదంలో 12 మంది అక్కడికక్కడే మరణించగా, ముగ్గురు తర్వాత మరణించారు. గాయపడిన వారిని స్థానిక సివిల్ ఆస్పత్రిలో చేర్చారు.

# మంగళగూరు రేవు అభివృద్ధికి రు. 92 కోట్లు

బెంగుళూరు, ఏప్రిల్ 18

కాత్తమంగళూరు రేవు అభివృద్ధికి ఎడో పంచవర్ష రు. 92 కోట్లు ఖర్చు చేయదలచినట్లు చైర్మన్ శ్రీ ఇ. ఎస్. రాజాదాదర్ వెల్లడించారు.

# మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు అభినందన

హైదరాబాదు, ఏప్రిల్ 18:

కారణాలు నమోదు చేయకుండా పెండ్లి పిలవకుండా ఉండేందుకు పైఅధికారులు అనుమతి తీసుకోకుండా ఎంపిక పద్ధతిపై కంట్రాక్టులు ఇచ్చినందుకు ప్రభుత్వం నందాల్ డివిజన్ మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇరిగేషన్)ను అభినందించింది.

ఈ విషయమై ఏ.సి.బి. దర్యాప్తు జరిపింది.

# ప్రొద్దుటూరులో హత్య

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 18

రాజోలిబండ గ్రామస్థుడు శ్రీ కొత్తపల్లి వీరారెడ్డిని స్థానిక సూపర్ బజారు రోడ్డులో 16 వ తేదీ ఉదయం 9 గంటలకు గుర్తుతెలియని వ్యక్తులు మారణాయుధాలతో దాడిచేసి హత్యచేశారు వీరారెడ్డి మృతదేహంమీద 34 కత్తిపోట్లు వున్నాయి. ఈయన ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ నంద్యాల వరదరాజులురెడ్డి సమీప బంధువు.

తెలుగుదేశంపార్టీ కార్యాలయంనుంచి వీరారెడ్డి బ్యాంకుకు వెళుతుండగా ఈదాడి జరిగింది. దాడి జరిగినప్పుడు ఆయన వెంట వున్నవాడు ప్రాణభయంతో పరుగెత్తాడు. మృతదేహాన్ని శవపంచాయతీకి పంపారు.

డి. ఎస్. పి. శ్రీ క్యాంసుందర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటరెడ్డి పోలీసు సిబ్బందితో వెళ్ళి అనుమానం మీద నలుగురిని అరెస్టుచేశారు. హత్యా స్థలానికి పోలీసు జాగిలాలను రప్పిస్తున్నట్టు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని పరిశోధిస్తున్నారు. (కం)

# కండక్టర్ నిజాయితీ

ఈ నెల 6 వ తేదీన 22/1 రూట్‌లో బస్ నడుపుతున్న బి.హెచ్. జనార్దనరావు (నెం. 64524) ప్రయాణికులు వదలి వేసిన అస్తిని జాగ్రత్తగా రాణిగంజ్ డిపోలో డిపాజిట్ చేశాడు.

నగదు 211 75, వెండి రింగులు ఒక గుడ్డ సంచిలో పెట్టి ఉన్నాయి. వాటిని పోగొట్టుకున్నవాడు డిపోకు వచ్చి తగిన సాక్ష్యాధారాలు చూపితే తిరిగి వారికి అప్పజెప్పవచ్చు. డిపో మేనేజర్ కండక్టర్ నిజాయితీకి మెచ్చుకున్నాడు.

# వాజపేయీ ఆరోపణ: ఆరిఫ్ మహమ్మద్ ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

యు. పి. లోని బరాయిచ్ జిల్లాలో బలవంతంగా మతం మార్పిడులు జరిగాయంటూ శ్రీ వాజపేయీ చేసిన ఆరోపణలు నిర్ధారణ అయితే రాజకీయ జీవనంనుంచి విరమిస్తామని కంపెనీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ శ్రీ వాజపేయీ చేశారని ప్రకటించినట్లు లేఖలో తెలిపారు. కావలిస్తే శ్రీ వాజపేయీ లేదా శ్రీ అద్వానీ దర్యాప్తు చేయవచ్చని సూచించారు. శ్రీ ఖాన్ శ్రీ వాజపేయీని 16 సాయంత్రం స్వయంగా కలుసుకున్నారు.

ఈ ఆరోపణలో నిజం లేకపోతే ఆ వార్త అందజేసిన పార్టీ సభ్యులపై శ్రీ వాజపేయీ తగు చర్య తీసుకోవాలని కోరారు. 1984 డిసెంబరు ఎన్నికలలో తాము అక్కడనుంచి పోటీ చేసినప్పుడే మకు ఆ జిల్లాలో పరిచయం అయిందని అన్నారు.

# సత్వంత్‌కు బెయిల్: నేడే నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హంతకులలో నజీవంగాఉన్న సత్వంత్ సింగ్ బెయిల్‌కోసం పెట్టుకున్న దరఖాస్తుపై తన నిర్ణయాన్ని రేపు ప్రకటించనున్నట్లు అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ ఎస్. ఎల్. ఖన్నా నేడు ప్రకటించారు.

సెంట్రల్ తిహార్ జైల్లో జరుగుతున్న ఈ కేసు విచారణలో ఈరోజు బెయిల్ దరఖాస్తుపై వాది ప్రతివాది చెప్పుకున్న వాదనలను శ్రీ ఖన్నా ఆలకించారు.

ఆసలు అభియోగపత్రం దాఖలుచేసిన పద్ధతి సక్రమంగా అధికారికంగా లేదని దానిని పవాలుచేస్తూ విడిచిపెట్టుకున్న దరఖాస్తుపై ఈనెల 24 న తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని శ్రీ ఖన్నా తెలిపారు.

# సహకార సంస్థల ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

సాధ్యాన్ని దాటుకులకు కూడా వస్తుంద చేయవచ్చు కదా అని అధ్యక్షుల వారిని ప్రశ్నించారు. అయితే ఎన్నికలను నిర్వహించేది ఎన్నికల్లోనే కాని తాము కాదనీ అధ్యక్షులు అంటున్నారు.

నెలనెలకుంచి రైతులకు రుణాలు పంపిణీ ప్రారంభం కావలసి ఉన్నదనీ, ఇటువంటి సమయంలో కలెక్టర్లకు ఈ బాధ్యతను అప్పగిస్తే వారు తమ పనులలో మునిగి యీ బాధ్యతను నిర్వహించలేరనీ, అందువల్ల రైతులు నిరాశకు గురికావలసివస్తుందనీ సహకార బాంకు అధ్యక్షులు శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి చెప్పారు రాష్ట్రంలో మొత్తం 42 వేల సహకార సంఘాలు ఉన్నాయనీ, వీటిలన్నిటికీ పెర్సన్ ఇన్ చార్జీలను నియమించడం సాధ్యపడుతుందా అని కాకపోగా, వీటిలో ప్రాథమిక సహకార సంఘాలు గ్రామాలలో నిత్యావసర వస్తువులను సరఫరా చేస్తున్నందున ప్రజలు మరిన్ని యిబ్బందులకు లోను కావలసి వస్తుందనీ అయన అన్నారు. ప్రాథమిక సహకార సంఘాలకు సయితం అధికారుల నియామకం ఇంత వరకు సహకార చరిత్రలో జరగలేదనీ, తమిళనాడులో మాత్రం యీ పద్ధతి నుమారు 8 ఎళ్లగా కొనసాగుతోందనీ, అక్కడ అధికారులు చేతులలో సహకారోద్యమం నామ మాత్రంగానే ఉన్నదనీ, అదే పరిస్థితి మన రాష్ట్రంలోనూ ఏర్పడగలదనీ శ్రీ సుబ్బారెడ్డి హెచ్చరించారు.

రుణాలు వసూలు కూడా కలెక్టర్ల హయాంలో సంతృప్తికరంగా సాగలేదని రిజర్వు బాంకు భావించినట్లు తెలిసింది. జాతీయ బాంకులు రైతులకు పంటపై రుణాలను అంతగా పంజూరు చేయడంలేదు, అందువల్ల ప్రస్తుతం రైతులకు అందుబాటులో ఉన్న సహకార సంస్థలకు పెర్సన్ ఇన్ చార్జీలను నియమించడంవల్ల రైతులు దెబ్బతింటారని అభిప్రాయాన్ని కొందరు మంత్రులు మంత్రివర్గ సమావేశంలో వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

శ్రీ రామారావు పట్టుదలతో వ్యవహరిస్తుంటే ఆయన అభిప్రాయమే కొనసాగగలదని అనుకొంటున్నారు. అయితే యీ విధానం అమలు జరిగితే, గ్రామాలలోను రైతులలోనూ తమ పార్టీ దెబ్బతినే అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి అనుమానిస్తున్నారనీ, అందువల్లనే ఆయన స్పష్టమయిన నిర్ణయాన్ని తీసుకోలేక పోయారని అంటున్నారు. సహకార సంఘాలలో అవినీతి ప్రబలిందని ప్రభుత్వం ఆరోపించడం వల్లకూడా బ్యాంకుల అధ్యక్షులు విమర్శిస్తున్నారు. ఈ విధంగా మూకుమ్మడి ఆరోపణ చేసి పెర్సన్ ఇన్ చార్జీల నియామకానికి సాకు చెప్పడం మంచిది కాదని వారు అంటున్నారు.

ఈ పరిస్థితులలో ఎన్నికలు జరిపి, లేదా ఎన్నికలయ్యే వరకు సహకార సంస్థల డైరెక్టర్ల పదవీ కాలాన్ని పొడిగించి ప్రజాస్వామ్య పంథాలో సహకారోద్యమం అభివృద్ధి చెందడానికి ముఖ్యమంత్రి దోహదం చేస్తారో అధికారులను నియమించి యీ ఉద్యమం అభివృద్ధికి పాటు పడతారో చూడవలసి ఉన్నదని వీరు అంటున్నారు.

# ప్రపంచ ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా లేవు

వాషింగ్టన్, ఏప్రిల్ 18:

వర్తమాన దేశాల అవసరాల దృష్ట్యా ప్రపంచ ఆర్థిక వ్యవహారాలు ఎమాత్రం సంతృప్తికరంగా లేవని భారత ఆర్థిక మంత్రి శ్రీ వి. పి. సింగ్ అంతర్జాతీయ ద్రవ్యనిధి శాశ్వతాలిక సంఘం ముందు చెప్పారు,

వర్తమాన దేశాల ప్రస్తుత ఆర్థిక విధానాలు తగినట్లుగా లేవని వాటిని సవరించక పోతే 1984 లో అభివృద్ధి చెందిన దేశాలు సాధించిన అభివృద్ధిరేటు ముందు కాలంలో కిలుస్తుందను కోవడం అనుమానాస్పదమేనని ఆయన అన్నారు.

ఎక్కువ వడ్డీరేట్లు, సరియైన సంబంధం లేని, ఎమాత్రం సలకడతలేని మారకపు రేట్లు, యితర సమస్యలు వర్తమాన దేశాలపై తీవ్ర భారాన్ని వేస్తున్నాయనీ, ఆ దేశాలు తీసుకున్న ఋణాలను, ఆ ఋణాలపై వడ్డీలను అవి తిరిగి చెల్లించడం బాలా కష్టమై పోతున్నదని శ్రీ వి. పి. సింగ్ అన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలు ఋణాలను తిరిగి రాబట్టుకుంటున్నప్పటికి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కొంత మెరుగుపడినప్పటికి, వర్తమాన దేశాలకు నిజమైన ద్రవ్యాధారాలను బదలాయించే అవకాశాలను పెంచడం జరుగలేదు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ సౌష్టవంగా లేదనేది అందరికీ తెలుసునని కొన్ని సమస్యలు వున్నాయని అయితే వున్న వ్యవస్థను భగ్నపరచకుండా దానికి విఘాతం చేయకుండే లక్ష్యంగా వుండాలని అయన అన్నారు.

అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రాతిపదికనే సంస్కరించాలనేది వర్తమాన దేశాల అభిప్రాయము అమెరికా వైఖరిని అని తీవ్రంగా విమర్శించాయి.

హైదరాబాద్, ఏప్రిల్ 18

విషకలుషిత ఆహారం స్వీకరించారన్న అనుమానంపై మంగళ్‌హాట్ ప్రాంతానికి చెందిన 28మందిని హాస్పటల్లో చేర్చారు. వీరిలో 12మంది స్త్రీలు.

వీరందరూ ఒక పెళ్ళివిందులో ఇడ్డు కాకుండా మిగిలిపోయిన బియానిని భోజనం చేశారని పోలీసులు వెల్లడించారు ఇప్పుడు అందరూ ప్రమాదస్థితి నుంచి బయటపడ్డారు.

# అమెరికా వైఖరి

ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద సంస్కరణలు అవసరం లేదని అమెరికా ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ డేవిడ్ మల్‌ఫోర్డ్ అన్నారు. 10 పారిశ్రామిక దేశాల కర్జదారు కూడా యిదేనంటూ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ సౌష్టవంగా లేదనేది అందరికీ తెలుసునని కొన్ని సమస్యలు వున్నాయని అయితే వున్న వ్యవస్థను భగ్నపరచకుండా దానికి విఘాతం చేయకుండే లక్ష్యంగా వుండాలని అయన అన్నారు.

అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రాతిపదికనే సంస్కరించాలనేది వర్తమాన దేశాల అభిప్రాయము అమెరికా వైఖరిని అని తీవ్రంగా విమర్శించాయి.

# భారత్-బంగ్లాల ద్వైపాక్షిక చర్చలు

ఢాకా, ఏప్రిల్ 18:

సుహృద్భావం, సదవగాహనల వాతావరణంలో ముఖ్యమైన ద్వైపాక్షిక విషయాలపై భారత్ - బంగ్లాల చర్చలు నేడిక్కడ ముగిసాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశంతో ఉభయ దేశాల విదేశాంగ కార్యదర్శులు పాల్గొన్నారు.

భారతవిదేశాంగశాఖ కార్యదర్శి శ్రీరమేష్ భండారీ, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్. టి. దేవరే విన్నర్కడ్డకు వచ్చి, చర్చల అనంతరం ఇవ్వాళ బయల్దేరి ఢిల్లీ వెళ్ళారు.

ఈ సమావేశంలో గంగా జలాల పంపిణీ, సరిహద్దు కంచె వంటి కీలక విషయాలతో పాటు, వివిధ ద్వైపాక్షిక సమస్యలపై నిర్మాణాత్మకమైన ఫలప్రదమైన చర్చలు జరిగాయి. నిర్మాణాత్మక సహకారానికి ఉభయ దేశాలు పరస్పరం హామీ తెచ్చుకున్నాయి.

ఢిల్లీకి బయల్దేరి వెళ్ళే ముందు శ్రీ భండారీ బంగ్లా అధ్యక్షుడు సైనిక పాలకుడు లెఫ్టినెంట్ జనరల్ హెచ్. ఎం. ఎర్షాద్‌ను కలిసి, ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ తరపున శుభాకాంక్షలు తెలియచేశారు.

పొరుగు దేశాలతో సత్సంబంధాలు పెంచుకోవడానికి శ్రీ రాజీవ్ తీసుకున్న చొరవలో భాగంగా శ్రీ భండారీ బంగ్లా పర్యటన జరిపారు.

# ఎన్ కౌంటర్ హత్యలపై ఎమ్మెల్యే ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18:

కరీంనగర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ హత్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే సమగ్ర విచారణ జరిపించాలని శాసన సభ్యుడు శ్రీ గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు.

ఇందిరాగాంధి నియంతృత్వానికి వ్యతిరేకంగాపోరాడుతానని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తానని బాగ్దాదాలు చేసిన ముఖ్యమంత్రి శ్రీఎన్టీఆర్ ఎన్‌కౌంటర్‌లపేరుతో తీవ్రవాదులని హత్య చేయిస్తున్నారని శ్రీ నర్సయ్య ఆరోపించారు.

గత 11న కొండాపూర్‌లో అయిదుగురు తీవ్రవాదులు ఎదురు కాల్పుల్లో మరణించిట్లు పోలీసులు ప్రకటించడం సాధారణమయి పోయిందనీ, సంవత్సర కాలంనుంచి తెలుగుదేశం హయంలో అక్రమ అరెస్టులు, హత్యలు పెరిగిపోయినవని శ్రీ నర్సయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మధ్య కాలంలోనే కేవలం కరీంనగర్ జిల్లాలో పది ఎన్‌కౌంటర్ హత్యలు జరిగాయనీ తూర్పు గోదావరి జిల్లాలో, నల్గొండ అదిలాబాద్ మహబూబ్‌నగర్, నిజామాబాద్, జిల్లాలో అక్రమ అరెస్టుల సంఖ్య పెరిగిందనీ, రామరాజు అదిశీప్రవాదులకేకాక ప్రజలకు కూడ హానీ కలిగించవచ్చని అయన ఆందోళన వ్యక్తం చేశారు.

# 'డిస్కవరీ' ఉపగ్రహ నౌకకు మరమ్మతు

కేప్ కానవెరాల్, ఏప్రిల్ 18:

సరిగా పనిచేయని ఉప గ్రహాన్ని కాపాడడానికి వీలుగ తగు చర్యలు తీసుకోవడంలో భాగంగా "డిస్కవరీ" వదిలి వోడినుంచి శ్రీ హాఫ్‌మన్ శ్రీ డేవిడ్ గ్రిగ్స్ అంతరిక్షంలో నడక సాగించారు ఇలావారు మూడు గంటలు నడవాలి' గది ప్రదమ దశ. వారివెంట ఎన్నో పరికరాలు ఉన్నాయి, వాటిని "డిస్కవరీ"కి కల 16 మీ. పొడవు హస్తం చివర తగిలిస్తారు.

# కృష్ణాకు కొత్త ఆర్.టి.సి. ఎక్స్‌ప్రెస్

హైదరాబాదు, ఏప్రిల్ 18:

ఆర్.టి.సి. కొత్త ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ నుండి సాయంకాలం 6 గంటలకు బయలుదేరి మహబూబ్‌నగర్, మారికల్, మఖ్తల్ మీదుగా రాత్రి 10,15 నిముషాలకు కృష్ణా చేరుతుంది. తిరుగు ప్రయాణంలో కృష్ణా నుండి ఉదయం 9 గంటలకు బయలుదేరి హైదరాబాద్ 11,15కి చేరుకుంటుంది. టికెట్ రు, 16.80.

# నల్గొండ జిల్లాలో పరిశ్రమలకు కేంద్ర సబ్సిడీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

నల్గొండ జిల్లాలో అన్ని పరిశ్రమలకు కేంద్ర సబ్సిడీ పథకం అమలు చేస్తున్నారనీ, ఈ పదుపాయాన్ని నల్గొండ జిల్లాలో మిర్యాలగూడా బ్లాకు మినహా మిగతా అన్ని తాలూకాల్లో పరిశ్రమలకు కూడా విస్తరించ చేసే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ కేంద్ర పరిశ్రమలు, కంపెనీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ లోక్‌సభలో శ్రీ ఎమ్. రఘుమారెడ్డి అడిగిన ప్రశ్నలకు లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ తెలియజేశారు. మిర్యాలగూడా బ్లాకులో పెట్టుబడుల స్థాయి 1983 మార్చి 31వ తేదీ నాటికి రు. 80 కోట్లు దాటిన కారణంగా ఈ బ్లాకును మినహాయించినట్లు ఆయన చెప్పారు

# భారతీయుల నిరాహార దీక్ష

సింగపూర్, ఏప్రిల్ 18

మద్రాసు నుంచి 16 రాత్రి విమానంలో 140 మంది భారతీయులు వచ్చారు. కాని వారికి "విసా" నిరాకరించబడిందన్నదేశాలకు పంపిస్తున్నట్లు సింగపూర్ ఎయిర్ లైన్స్ అధికారి చెప్పారు. వారిలో చాలామంది 17 న నిరాహారదీక్ష సాగించారని భారత హైకమీషన్ అధికారి తెలిపారు. "విసా" నిరాకరణ కారణాలు తమకు తెలియదని ఎయిర్ లైన్స్ అధికారి అన్నారు. ఒక్కడు మినహా అంతా మలేషియా నుంచి వచ్చారు, ఇతర దేశాల వారిని, సింగపూరులో నివసిస్తున్న భారతీయులను మాత్రం అనుమతించారు. సింగపూరు అధికారుల అనుచిత వైఖరికి నిరసనగా వారంతా ఆ రాత్రి నిరాహారదీక్ష జరిపారని భారత దౌత్యాధికారి ఒకరు చెప్పారు.

అధికారులు వారిని విమానాశ్రయం నుంచి వెళ్ళనివ్వలేదు. ఎయిర్ లైన్స్ వారు హోటల్‌లో వసతి కల్పించడంతో ఆ సౌకర్యం కూడా ఇవ్వనివ్వలేదు, గంటసేపు వారి ప్రతివాదాలు సాగగా 8 వి. శాంతి గదులలో ఆ రాత్రిపుండబెట్టారు.

చలి ఎక్కువగా వుందని వారు మొర పెట్టగా ఒక వైద్యునిపంపారు. ఎయిర్ లైన్స్ వారు లోజన సౌకర్యం కల్పించగా అంగీకరించారు. మద్రాసు నుంచి వచ్చిన వారంతా నిజమయిన కీహార యాత్రీకులు కారని, ఉద్యోగాల కోసం వచ్చిన వారని అందుకే ప్రవేశం నిరాకరించడం జరిగిందని పత్రికలు వ్రాసాయి. కాని మలేషియా కార్యాలయం అవార్తపై వ్యాఖ్యానించలేదు.

మద్రాసులో వారంతా విమానం ఎక్కేటప్పుడు ఈ నిర్బంధాల గురించి హెచ్చరించకపోవడం వలన ఎయిర్ లైన్స్‌తోపాటు ఆ వచ్చిన వారుకూడా చాలా ఆశ్చర్యపడ్డారు.

# పార్టీకోసం ప్రాణత్యాగానికైనా సిద్ధంకావాలి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాద్, ఏప్రిల్ 18:

"నాయకుడు చెప్పిందే వేదవాక్కు. నాయకుడికోసం పార్టీకోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధంగా ఉండాలి" అని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు తెలుగుదేశం కార్యకర్తల శిక్షణ శిబిరంలో ప్రసంగిస్తూ చెప్పినట్లు తెలిసింది.

రామకృష్ణా స్టూడియోలో ఎంపిక చేసిన చేసిన 127 మంది కార్యకర్తలకు 15 రోజులుగా ఇస్తున్న శిక్షణ నిన్నటితో ముగిసింది.

ముగింపు కార్యక్రమంలోదాదాపుగంట సేపు కొనసాగిన ముఖ్యమంత్రి ప్రసంగం అత్యంత ఆవేశ పూరితంగానూ, కార్యకర్తలలో ఒక రకమైన తెగింపు మనస్తత్వాన్ని ప్రవేశపెట్టేందుకు ఉద్దేశించినట్లుగా ఉందని విశ్వసనీయ వర్గాలవారు తెలిపారు.

కార్యకర్తలు పూర్తిగా నాయకుడి ఆదుపాజ్ఞలలో మెలగాలని ఎడయినా సమస్యవస్తే న్యాయాన్యాయాల గురించి ఆలోచించకుండా తెగించి పనిచేయాలని అంతు తేల్చుకునే దాకా ఊపకోరాదని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

వర్దాల్ భగత్‌సింగ్ మాదిరిగాపట్టుదలను ప్రదర్శించి ప్రాణత్యాగానికి సైతం సిద్ధంగా ఉండాలని కూడా ముఖ్యమంత్రి అన్నట్లు తెలిసింది.

తెలుగుదేశంపార్టీ స్థాపించి నాటినుంచి దుడుకుగా పనిచేస్తున్న 127 మంది కార్యకర్తలను ఈ శిక్షణకోసం ఎంపిక చేశారు. శిక్షణ పొందిన కార్యకర్తలను ముఖ్యమంత్రి పేరుపేరునా పిలుస్తూ పలకరించినట్లు తెలిసింది. ప్రస్తుత శిబిరంలో శిక్షణ పొందిన కార్యకర్తలను గ్రామీణ ప్రాంతాలకు పంపి త్వరలో ఎన్నికలు చేయనున్న భారతదేశంపార్టీకి ప్రమబద్ధతిలో ప్రచారం చేయిస్తాం అంటున్నారు. ఈ నెల 23 వ తేదీన మరో శిబిరాన్ని కూడా ప్రారంభిస్తారు.

# ప్రస్తుత ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేయాలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

ప్రస్తుతం చేతిలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడానికి రాష్ట్రాలు తమ ప్రణాళికలలో నిధులను కేటాయించాలని నీటిపారుదల విద్యుత్ శాఖల మంత్రి శ్రీ వి. శంకరానంద్ సూచించారు.

లోక్‌సభలో తమ మంత్రిత్వశాఖ బడ్జెట్ పద్దులపై రెండురోజుల పాటు జరిగిన చర్చకు ఆయన జవాబిస్తూ ఈ ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉండిపోవడానికి కారణం కొన్ని రాష్ట్రాలు కేంద్రం నిధులను అలక్

# కళ్ళాటపెట్టిన

ప్రకటనదారులకు మంచి అవకాశం

రోజు రోజుకు సాంఘిక వ్యవస్థ, విలువ తీరుతెన్నులు మారుతున్నవి. మారుతున్న ధోరణులకు అనుగుణంగా వివాహ సంబంధాల కార్చి తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, త్రిప్పట, వ్యయం అధికమవుచున్నవి.

వధూవరుల సమాచారము పత్రిక ద్వారా అందజేసుకోవడం వల్ల కాంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. ఈ దృష్టితోనే ఆంధ్రపత్రిక (దిన పత్రిక) లో వధూవరులను గూర్చిన ఒక ప్రకటనల వేదికను ప్రచురిస్తున్నాము. మామూలుగా అన్యేచార్జీలపై డబ్బు 60% రాయితీతో అంటే మామూలు సంస్థాగత ప్రకటనలకు లైనుకు రు 8/- బ చార్జీకి బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున చార్జి వుంటుంది (లైనులో సుమారు 15-16 అక్షరములు ఇమడగలవు)

నాటగు లైన్లకు తక్కువ లేకుండా ప్రకటన వుండాలి.

ఈ ప్రకటన విషయము + చిత్రాలను మన ఆర్డరు/డ్రాఫ్టు ద్వారా జతపరచి (బాక్స్ నంబరు కోరువారు అదనంగా రు 5/- బ చెల్లించాలి.)




## రైళ్ళ రాకపోకలు

### హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

| | | పోక | | రాక |
|---|---|---|---|---|
| ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ | ఉ | 7-25 | రా. | 8.30 |
| బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ | మ. | 5 55 | మ. | 10.50 |
| మద్రాస్ ఎక్స్‌ప్రెస్ | మ | 4-15 | ఉ. | 8-25 |
| కాకతీయ ఎక్స్‌ప్రెస్ | సా. | 5-15 | ఉ. | 9-45 |
| హుసైనీమ ఎక్స్‌ప్రెస్ | సా. | 5.30 | ఉ | 8-40 |
| గోదావరి ఎక్స్‌ప్రెస్ | రా. | 7-10 | ఉ. | 7-45 |
| కిసాయుద్దీన్ (ఢిల్లీ) ఎక్స్‌ప్రెస్ | రా. | 8-40 | ఉ. | 6-45 |
| బొంబాయి ఎక్స్‌ప్రెస్ | రా. | 8-55 | ఉ. | 6.05 |
| నాగపూర్ పాసింజర్ | ఉ. | 6.15 | రా. | 0-55 |
| రాయపూర్ పాసింజర్ | ఉ | 6-55 | ఉ. | 10-30 |
| పూనా పాసింజర్ | సా | 3-00 | రా. | 10-30 |
| పరిపైద్యనాథ్ పాసింజర్ | రా. | 10-10 | ఉ. | 9.10 |

### సికింద్రాబాద్ (బ్రాడ్‌గేజ్)

| | | | | |
|---|---|---|---|---|
| ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ | ఉ | 8-02 | రా. | 7-45 |
| ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ | ఉ. | 7-15 | మ. | 2-35 |
| కృష్ణా ఎక్స్‌ప్రెస్ | ఉ. | 6-20 | రా. | 9-20 |
| కొనార్క్ ఎక్స్‌ప్రెస్ | మ. | 12.40 | సా. | 3-10 |
| గోల్కొండ ఎక్స్‌ప్రెస్ | మ. | 3.05 | మ. | 1-10 |
| మద్రాస్ ఎక్స్‌ప్రెస్ | సా. | 4-50 | ఉ. | 7.30 |
| మినార్ ఎక్స్‌ప్రెస్ | సా. | 3-55 | ఉ. | 12-00 |
| కాకతీయ ఎక్స్‌ప్రెస్ | సా. | 5-50 | ఉ. | 9-00 |
| గోదావరి ఎక్స్‌ప్రెస్ | రా. | 7-45 | ఉ. | 6-50 |
| నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ | రా. | 9-00 | ఉ. | 6-20 |
| కిసాయుద్దీన్ (ఢిల్లీ) ఎక్స్‌ప్రెస్ | రా. | 9-25 | ఉ. | 5-50 |
| పరిపైద్యనాథ్ ఫాస్ట్ పాసింజర్ | ఉ. | 9-15 | రా. | 7-45 |
| లింగంపల్లి షటిల్ | ఉ. | 6-20 | సా. | 5-10 |
| నాగపూర్ పాసింజర్ | ఉ. | 7-40 | రా. | 11-15 |
| నల్గొండ పాసింజర్ | సా. | 3.50 | ఉ. | 11-15 |

### గమనిక:

1. ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ వారమునకు నాలుగుసార్లు సికింద్రాబాద్ నుండి ఆది, మంగళ, బుధ, శుక్ర వారములలో బయలుదేరును. ఢిల్లీ నుండి వచ్చు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు ఆది, మంగళ, గురు, శుక్రవారములలో చేరును.

2. బెంగుళూరు-న్యూఢిల్లీల మధ్య కర్నాటక ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్ ద్వారా ప్రయాణించును. బెంగుళూరు నుండి న్యూఢిల్లీ రోవు ఎక్స్‌ప్రెస్‌లు ప్రతి సోమ, గురు వారములలో సికింద్రాబాద్‌నకు ఉ. 6.40 గం.లకు చేరి ఉ. 7.15 గం.లకు బయలుదేరును. న్యూఢిల్లీ నుండి బెంగుళూరు రోవు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు ప్రతి మంగళ, శుక్ర వారములలో ఉ. 6.30నకు చేరి, ఉ. 6.45 గం.లకు బయలుదేరును.

### సికింద్రాబాద్ (మీటర్ గేజ్)

| | | | | |
|---|---|---|---|---|
| గుంతకల్ ఎక్స్‌ప్రెస్ | రా. | 9-10 | ఉ. | 6-10 |
| వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ | సా. | 4-00 | ఉ. | 9-50 |
| అజంతా ఎక్స్‌ప్రెస్ | సా. | 6-45 | ఉ. | 10-30 |
| అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ (బి. పీ.కి) | రా. | 8-45 | ఉ | 4-30 |
| మన్మాడ్ పాసింజర్ | ఉ | 5-50 | రా. | 10-40 |
| నిజామాబాద్ పాసింజర్ | ఉ | 10-50 | ఉ. | 10-00 |
| అజ్మీర్ ఫాస్ట్ పాసింజర్ | మ. | 3-30 | మ. | 2-50 |
| మన్మాడ్ ఫాస్ట్ పాసింజర్ | రా. | 9-55 | ఉ | 6-40 |
| తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ | సా. | 5-40 | ఉ. | 10-50 |

### కాచిగూడ (మీటర్ గేజ్)

| | | | | |
|---|---|---|---|---|
| వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ | మ. | 4-23 | ఉ. | 9-25 |
| అజంతా ఎక్స్‌ప్రెస్ | సా. | 6-10 | ఉ. | 11-15 |
| అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ (బి.పి.కి) | రా | 8-05 | ఉ. | 5-10 |
| ప్రోణాబులం పాసింజర్ | ఉ. | 6-10 | రా. | 9-00 |
| మహబూబ్‌నగర్ పాసింజర్ | ఉ. | 9-15 | సా. | 5-45 |
| అజ్మీర్ ఫాస్ట్ పాసింజర్ | మ. | 2-40 | మ. | 3-35 |
| కర్నూల్‌బాద్ పాసింజర్ | సా. | 5-30 | మ. | 1-10 |
| మన్మాడ్ ఫాస్ట్ పాసింజర్ | రా | 9-15 | ఉ | 7-25 |
| గుంతకల్ ఎక్స్‌ప్రెస్ | రా. | 9-35 | ఉ | 1.53 |
| తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ | సా. | 6-06 | . | 020-ఉ5 |

## కడుపు పరిస్థితుల్లో నాకిల వసూళ్లు

కరీంనగర్, ఏప్రిల్ 18

కడుపు రగ్గిన కరాళనృత్యం చేస్తున్న కరీంనగర్ జిల్లాలో అప్పుల వసూళ్ళ కోసం బ్యాంకు సిబ్బంది, రైతులను వేధిస్తున్నారు. చెరువులు బావులలో నీరు లేక పైట్లు ఎండిపోతున్నాయి. పశువులకు మేత లేదు. మనుషులకు పశువులకు తాగడానికి నీళ్ళు లేవు. ప్రభుత్వం కడుపు నిండులు చేయట్లేదు. పరిస్థితి యింత దుర్భరంగా తీసుకున్న అప్పుల కోసం బ్యాంకు యాజమాన్యాలు ఒత్తిడి చేయడం బాధ్యం కాదని రైతులు భావిస్తున్నారు.

## ఎదురు కాల్పులలో తీవ్రవాదుల మృతి

కరీంనగర్, ఏప్రిల్ 18 :

సిరిసిల్ల తాలూకా కొండాపురం గ్రామంలో పోలీసులు తీవ్రవాదులకు మధ్య జరిగిన కాల్పులలో ఇద్దరు తీవ్రవాదులు మరణించారు. తీవ్రవాదులు సంచరిస్తున్న సమాచారం అందగానే పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లారు. తీవ్రవాదులు తప్పించుకు పారిపోయే ప్రయత్నంలో కాల్పులు జరపగా తాము ఎదురు కాల్పులు జరుపవలసి వచ్చిందని పోలీసులు తెలిపారు. ఎస్. బి. సి, బి యిద్దరూ గాయపడినట్టు తెలిసింది.

## లంచం పట్టిన కాలేజి సీనియర్ అసిస్టెంట్ అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 18

ఒక జూనియర్ లెక్చరర్ నుండి రు 500 లంచం తీసుకుంటుండగా అదేకాలేజికి చెందిన ఒక సీనియర్ అసిస్టెంట్‌ను అవినీతి నిరోధక శాఖ అధికారులు ఎ ట్టి పట్టారు.

మహబూబ్‌నగర్‌లోని ఎం. వి. ఎస్. జూనియర్ కళాశాలకు చెందిన సీనియర్ అసిస్టెంట్. అరియర్స్ బిల్లుని త్వరగా పాసు చేసేందుకు అదే కాలేజీలో పని చేసే జూనియర్ లెక్చరర్‌నుండి రు 500 లంచం తీసుకున్నాడు.

అవినీతి నిరోధక శాఖ అధికారులు వలపన్ని సింగ్‌ను పట్టుకొని అరెస్టు చేశారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే ఎదుటవ్యక్తి అరెస్టుకు సస్పెండ్ చేసింది.

## డిగ్రీ పరీక్షల తేదీలో స్వల్పమార్పు

హైదరాబాదు, ఏప్రిల్ 18 :

రాష్ట్రంలో ఈనెల 24వ తేదీన కొన్ని చోట్ల ఉపఎన్నికలు జరుగుతున్నందువల్ల, అరోజు జరగవలసిఉన్న బి. ఎ., బి.కాం., (ఎక్స్‌టర్నల్) ఈ నెల 28వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2నుండి 5 గంటల వరకు నిర్వహిస్తారు. మిగిలిన రోజులలో జరిగే పరీక్షలు యథాప్రకారం జరుగుతాయి.

అదేవిధంగా ఈనెల 24న జరగవలసి ఉన్న బి.ఎ., బి.ఎస్.సి., బి.కాం.అండర్ గ్రాడ్యుయేషన్ పరీక్షలు వచ్చేనెల 12వ తేదీ ఆదివారం ఉదయం 9నుండి 12 గంటల వరకు జరుగుతాయి. మిగిలిన రోజుల్లో జరిగే పరీక్షలు యథాప్రకారం జరుగుతాయని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన పరీక్షల విభాగం కంట్రోలర్ నేడొక పత్రికాప్రకటనలో తెలియజేశారు.

## దోన్ పోలీసులచే బాంబులు, రైఫిల్స్, రివాల్వర్లు పట్టివేత

కర్నూలు, ఏప్రిల్ 18 :

దోన్ తాలూకా దిన్న మల్కాపురం గ్రామంలో వడ్డె చిన్న ఓబులేసును అరెస్టు చేసి అతనినుండి 4 నాటు బాంబులు స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్టు చేసి కేసు దర్యాప్తు జరుపుచున్నట్లు దోన్ టి. యస్. ఐ. శ్రీ జి. కృష్ణప్రసాద్ తెలిపారు.

ఈ కేసు దోన్ పోలీస్ యస్. ఇ. శ్రీ రవీంద్రనాయక్ కేసు రిజిస్టరుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు డి. యస్. పి. తెలిపారు.

కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల బనగానపల్లె తాలూకా పెట్నికోట సర్పంచ్ శ్రీ ఉప్పేన్ రెడ్డిని అరెస్టుచేసి అతనినుండి ఒక 303 గన్, రెండు రివాల్వర్లు, 1 రైఫిల్ స్వాధీనం చేసుకొన్నట్లు అతనిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

ఈ దాడిలో బనగానపల్లె సి. ఐ. శ్రీ ఎస్. లక్ష్మణ్ నాయక్, టౌన్ యస్. ఐ శ్రీ సయ్యద్‌పరి, శ్రీ సి.యం. వింగ్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారని ఆయన తెలిపారు. (వి)

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 18 :

బాంకుల్లో అదునికీకరణ పేరుతో కంప్యూటర్ విధానాన్ని ప్రవేశ పెట్టబోతున్నందుకు నిరసనగా బాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అందోళనకు పిలుపు నిచ్చింది.



నటరాజ ఆర్ట్స్ 8 వ వార్షికోత్సవం సందర్భంగా జ్యోతిని వెలుగిస్తున్న ఇండస్ట్రియల్ థెర్మస్ శ్రీ జె. వేణుగోపాలరావు. చిత్రంలో ఆంధ్ర బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజరు శ్రీ కె. వి. భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ సముద్రాల వెంకటాచార్యులు, సహాయ కార్యదర్శి శ్రీ సముద్రాల రాజు కూడ ఉన్నారు.

## కరీంనగర్ తె.దే.పా.లో ముసలం

కరీంనగర్, ఏప్రిల్ 18

కరీంనగర్ జిల్లాలో తెలుగుదేశంపార్టీ నాయకత్వాన్ని చేజిక్కించుకోవడానికి తెరవెనక జరుగుతున్న అంతఃకలహాలు ఈ మధ్య రచ్చకెక్కుతున్నాయి. ఈ జిల్లాకు చెందిన న్యాయశాఖామంత్రి శ్రీ రాజేశ్వరగౌడ్ అభినందన సభలో ఈఅంతఃకలహాల విచ్చు భగ్గుమంది.

జిల్లా వెనుకబడిన వర్గాలనుంచి మొట్టమొదటిసారిగా మంత్రిపదవి లభించిన శ్రీరాజేశ్వరగౌడ్‌కు, జిల్లా ప్రణాళికాబద్ధ ఇన్‌చార్జి మంత్రి శ్రీ ఎం. ఎస్. కోటేశ్వరరావును అభినందించడానికి యిటీవల కొందరు ఒక సభ ఏర్పాటు చేశారు. మంత్రిపదవి దక్కని అగ్ర వర్గాలవారు ఆ సభను కథనం ప్రకారం అభాసుపాలు చేశారు.

అభినందన సభకు మంత్రికి అప్తుడయిన శ్రీ రాజేశ్వర్‌గౌడ్ అధ్యక్షత వహించాలని మొదట నిర్ణయించారు. అయితే కార్యకర్తలు కొందరు శ్రీ రాజేశ్వర్ గౌడ్ అధ్యక్షస్థానం అలంకరించడాన్ని వ్యతిరేకిస్తూ వేదికమీదికి దూసుకొచ్చారు. ఈ గొడవను శాంతింపజేయడానికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సాయిరెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారని మైకులో ప్రకటించారు. చివరకు శ్రీమతి వడ్డెపల్లి లక్ష్మి అధ్యక్షతన సభ ప్రారంభమైంది. పెద్దపల్లి, మ్యాదారం ఎమ్మెల్యేలు శ్రీ యిరుకుల రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీ సభకు రాలేదు.

జిల్లా లో తెలుగుదేశం పార్టీ మీద పెత్తనంకోసం సాగుతున్న లోపాయకారీ వ్యవహారాలు సభలో జరిగిన గొడవకు కారణంగా భావిస్తున్నారు. ఈ జిల్లా రాజకీయాలు గతంలో భాలాకాలం వెలమల చెప్పుచేతల్లో నడిచాయి. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ జిల్లానుంచి శ్రీ జీవన్‌రెడ్డి మంత్రి కాగానే జిల్లా రాజకీయాధిపత్యం వెలమలనుంచి రెడ్లకు సంక్రమించింది. గత ఆగస్టు సంక్షోభంలో శ్రీ జీవన్‌రెడ్డి నాదెండ్ల పక్షంలో చేరడంతో వెలమలకు మళ్ళీ అవకాశం లభించినట్లయింది. చేజారిపోయిన రాజకీయాధిపత్యాన్ని సంపాదించుకోవడానికి వారంతా కలిసికట్టుగా విజృంభించారు. హుజూరాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, మంథని, మెట్‌పల్లి నియోజకవర్గాలకు మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో వెలమలు తెలుగుదేశం టికెట్లు సంపాదించుకోగలిగారు. మంథనిలో తప్ప మిగతాచోట్ల విజయం సాధించారు.

ఎన్నికల తర్వాత జిల్లానుంచి మంత్రిపదవి దక్కించుకోవడానికి వెలమలు గట్టిప్రయత్నం చేశారు. గతంలో అగ్రవర్ణానికి చెందిన శ్రీ జీవన్‌రెడ్డికి మంత్రిపదవి కట్టబెడితే అయన ఎదురుతిరగడం మొదలుపెడితే అయన మంత్రిపదవి యివ్వడానికి ముఖ్యమంత్రి సందేహించారు. అందుకే అయన మంత్రిపదవికి వెనుకబడిన వర్గాలకు చెందిన శ్రీ రాజేశ్వరగౌడ్‌లు ఎన్నుకున్నారు. మంత్రిపదవి తమకు దక్కనందుకు వెలమకులస్థులు అసంతృప్తితో వున్నారు. వారి ఈ అసంతృప్తి తెలుగుదేశం పార్టీలో అంతఃకలహాలకు కారణమైంది.

మంత్రిపదవి రానందుకు కరీంనగర్ శాసనసభ్యుడు శ్రీ ఆనందరావు శాసనసభ్యత్వానికి రాజీనామా చేయనున్నారని ఆ మధ్య వదంతులు వ్యాపించాయి. ఈ వదంతి పార్టీలో అంతఃకలహాలకు శ్రీకారం చుట్టింది. శ్రీ ఆనందరావు ఈ వదంతిని స్వయంగా ఖండించకపోవడంతో దానిని వదంతిగా కాక యదార్థంగానే పలువురు స్వీకరించారు. అయితే ఆ తర్వాత శ్రీ రావు రాజీనామా యోచనను విరమించుకున్నట్టు పత్రిక ప్రకటన వెలువడింది. ఆ నాటినుంచి జిల్లాలో పార్టీ నాయకత్వంగురించి మరా రాజకీయాలు ప్రారంభమయ్యాయి.

జిల్లాలో తెలుగుదేశంపార్టీ నాయకత్వం చేజిక్కించుకోవడానికి పలువురు ఉవిళ్ళూరుతున్నారు. జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ రాజేశ్వర్‌గౌడ్ జగిత్యాల నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికై మంత్రి కావడంతో పార్టీ అధ్యక్షపదవికి ఖాళీ ఏర్పడింది. ఈ పదవికోసం శ్రీయుతులు రాజేంద్రప్రసాద్, రాజేశ్వర్‌గౌడు, చంద్రశేఖర్, మనోహర్‌లతోపాటు మరో కొందరు ఉవ్విళ్ళూరుతున్నారు. పార్టీ అధ్యక్షపదవి అభ్యర్థి ఎంపిక సందర్భంగా అంతఃకలహాలు మరోసారి భగ్గుమంటాయని పరిశీలకులు భావిస్తున్నారు.

## వాషింగ్టన్‌లో బలిస్తాన్‌వాదుల గోష్ఠిపై లోక్‌సభలో ఆగ్రహం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :

ఇటీవల వాషింగ్టన్‌లో భారతదేశంలోని సిక్కులగురించి ఏర్పాటైన గోష్ఠిపట్ల లోక్‌సభలో పలువురు కినుక తెలిపారు. ఆ గోష్ఠికి వేర్పాటు వాదులు హాజరైనారు. అమెరికాకు ఈ విషయమై తగు సమాధానం ఇవ్వాలని కోరారు.

అమెరికాకాంగ్రెసుకు చెందిన మానవ హక్కులసంఘం ఆధ్వర్యాన ఏర్పాటయిన ఆగోష్ఠి మన ఆంతరంగిక వ్యవహారాలలో కల్పించుకోవడమే అవుతుందని శ్రీ కె.కె. తివారి (ఇం.కాం.) ప్రభృతులు విమర్శించారు. సభాపతి శ్రీ జక్కర్ కూడా ఆ మాటే అందోళన వ్యక్తంచేశారు. గురువారం దీనిపై ప్రత్యేకచర్చ జరుగుతుందని ప్రకటించారు.

ఆగోష్ఠి మన దేశస్వాతంత్ర్యం, సమగ్రతలకు దెబ్బగా వర్ణిస్తూ సభవారు దీనిని ముక్తకంఠంతో ఖండించాలని శ్రీ తివారి సూచించారు. ఆ మానవహక్కుల సంఘంలో ఖలిస్తాన్ వాదులు అమెరికా విదేశాంగ అధికారులు సభ్యులుగా వున్నారు. భారత్‌లో అస్థిరత కల్పించి, విచ్ఛిన్నం చేయడానికి జరిగే ప్రయత్నమే ఆగోష్ఠి అని శ్రీ తివారీ చెప్పారు. ఆ గోష్ఠి నిర్వాహకులకు పంజాబ్ గురించి ఏమి తెలియదని శ్రీ జక్కర్ స్పష్టం చేశారు.

## లారీ యింట్లోకి దూరగా ఒకరి మరణం

అళ్లగడ్డ, ఏప్రిల్ 18

కొడాపురం గ్రామం మజరా భాస్యనగరంలో రోడ్డు ప్రక్కన వున్న యింటిలోకి ధనియాల లారీ దూసుకు వెళ్ళడంతో మంచం మీద పడుకున్న నీడుకట్టు సుబ్బారాయుడు అక్కడికక్కడే మరణించాడు. ఇంట్లోనే వున్న పాడి బర్రె కూడా ఈ ప్రమాదంలో చనిపోయింది.

డ్రైవరు లారిని ప్రమాద స్థలంలోనే వదిలేసి కొలిబంట్ల పోలీసుస్టేషనుకు వెళ్ళి లొంగిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నిరసన ప్రదర్శన

వరంగల్, ఏప్రిల్ 18 :

అఖిల భారత యువజన సమాఖ్య పిలుపు మేరకు పరకాలలో నిరసన ప్రదర్శనలు జరిపామని జిల్లాకార్యదర్శి శ్రీ వెంకటరాములు ప్రకటించారు. కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌కు నిరసనగా ఈ ప్రదర్శనలు నిర్వహించారు. యువజన నాయకులు శ్రీయుతులు కోటిన్‌దాసు, చంద్రమౌళి, సమ్మిరెడ్డి ప్రదర్శన జయప్రదం గావడానికి తోడ్పడ్డారు. (వి)

## రివాల్వరు స్వాధీనం

అళ్లగడ్డ, ఏప్రిల్ 18

ఇక్కడికి సమీపంలోని పెద్దచింతకుంట గ్రామంలో శ్రీ. దస్తగిరినుండి రివాల్వరు స్వాధీనం చేసుకున్నామని డి. ఎస్. పి. మహమ్మద్ ఖాసిం తెలిపారు. ఇంతకుపూర్వం పట్టణంలో మద్దిలేటి రెడ్డినుండి కూడా ఒక రివాల్వరు స్వాధీనం చేసుకున్నాడు. వీరిద్దరినీ రిమాండుకు పంపాడు.

అళ్లగడ్డ తాలూకాలో గ్రామ కక్షలు చెలరేగి హత్యలు జరగకుండా అగ్రత్త పడాల్సిన బాధ్యతను గ్రామపెద్దలు తమ భుజాలమీద వేసుకోవాలని డి. ఎస్. పి. అభిప్రాయపడ్డాడు గ్రామ గ్రామాలలో శాంతి సేవాసంఘాలు స్థాపించి పాఠకక్షలను సమూలంగా రూపు మాపాలన్నాడు (కం)

పారిస్, ఏప్రిల్ 18 :

ఇరాన్ పట్టణాలు, మిలటరీకి సంబంధించిన లక్ష్యాలపై బాంబులు విసిరేసే దుకు ఇరాన్ ఎప్పుడూ సిద్ధమేనని, అయితే ఇరాక్‌కూడ యిలాగే చేయాలని ఇరాన్ విదేశాంగ మంత్రి శ్రీ అలిఅక్బర్ వేలాయతి చెప్పాడు.

రవీంద్ర బాలానందం రజతోత్సవ సభలో బాలల భావ కవితా సమ్మేళనం.


## కడిరి పురపాలక సంఘము

ర. క. నం. 3144/84 a1 తేది : 9-4-1985

### టెండరు నోటీసు

ఇందుయిలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, ఈ దిగువ తెలిపిన పనులకు రిజిష్టర్డు కాంట్రాక్టర్ల నుండి దరావత్తు సొమ్ముతో సీలువేసిన టెండర్లు 29-4-1985 తేది సాయంత్రము 4.00 గంటలవరకు పురపాలక సంఘ కమీషనరుచే గాని లేక వారిచే అధికారము పొందినవారిచే గాని స్వీకరిందబడి, రాబడిన టెండర్లు అదేరోజు సాయంత్రము 4.30 గంటలకు హాజరైన కాంట్రాక్టర్ల సమక్షములో తెరవబడును. పనులకు చెల్లించవలసిన తరావత్తులు రొక్కము మూలముగా 26-4-85 తేదీరోగా పురపాలక సంఘ ఖజానాలో చెల్లించవలయును. టెండరు షెడ్యూలు షరతులు నిర్ణయించిన దినము చెల్లింది 26-4-85 వరకు ఆఫీసులో పొందవచ్చును. మిగతా వివరములు కార్యాలయపు పనివేయు వేళలందు వచ్చి తెలుసుకొనవచ్చును.

| వ. నెం. | పని వివరములు | అంచనా మొత్తము రు. | దరావత్తు మొత్తము రు. | షెడ్యూలు ఖరీదు రు. |
|---|---|---|---|---|
| 1. | దోబీఘాటు నిర్మించు నిమిత్తమై పిల్లవరిక, వ. నెం. 104-1లో, షెడ్డులు నిర్మించుట, | 43,000 | 2,150 | 46.50 |

(సం) పి. కృష్ణమూర్తి
కమీషనరు
కడిరి పురపాలక సంఘము

## ధర్మవరం మునిసిపల్ ఆఫీసు

ర. క. నం. 880/81-ని2 తేది : 12-4-85

### టెండరు నోటీసు

ఈ దిగువ కనపరచిన పనులకు కమీషనరుగారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీలు వేసిన టెండర్లు 4-5-85 సాయంత్రం 4-00 గంటల వరకు మునిసిపల్ రిజిష్టర్డు కాంట్రాక్టర్ల నుండి స్వీకరింపబడి అదే రోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు చెల్లించుటకు ఆఖరు తేదీ 2-5-85. టెండరు డిపాజిట్లు చెల్లించుటకు ఆఖరు తేదీ 2-5-85. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. టెండర్లు అమోదించుటకు మరియు తిరస్కరించుటకు కౌన్సిలుగారికి అధికారము కలదు.

| వ. నెం. | పని పేరు | పని విలువ రూ. | దరావత్తు రూ. | టెండరు షెడ్యూలు ఖరీదు రూ. | కాల పరిమితి |
|---|---|---|---|---|---|
| 1. | పట్లెంకొట్టాలలో క్రాసురోడ్డు అభివృద్ధి చేయుట | 25,000 | 625 | 25 | 1 నెల |
| 2. | పట్లెంకొట్టాలలో రోడ్లు అభివృద్ధి చేయుట | 25,000 | 625 | 25 | 1 నెల |
| 3. | పట్లెంకొట్టాలలో రోడ్లు అభివృద్ధి చేయుట. | 21000 | 525 | 25 | 1 నెల |
| 4. | పట్లెంకొట్టాలలో స. నం. 5/429ఎ2 నుండి 5/429 ఎ-26వరకు మూడవమెయిన్ రోడ్డు కాలరోడ్డు చేయుట. | 15,000 | 375 | 15 | 1 నెల |
| 5. | చిన్నూరులో మెటలు మరియు కాలు రోడ్డు చేయుట. | 12,600 | 315 | 15 | 1 నెల |

షరతులు :

1) టెండరు డిపాజిట్లు మునిసిపల్ ఖజానాలో చెల్లించవలయును.
2) డిపాజిట్లు చెల్లించని టెండర్లు తిరస్కరింపబడును.
3) గడువు దిదన వచ్చిన టెండర్లు పరిశీలింపబడవు.
4) పనులకు కావలసిన కాలు మరియు రోలరు కాంట్రాక్టరే తెచ్చుకోనవలయును. వాటిని తెచ్చుకొనుటలో జరుగు జాప్యమునకు మునిసిపాలిటికి సంబంధము లేదు.

(సం) కమీషనరు,
ధర్మవరం మునిసిపాలిటి.

భారత ప్రభుత్వము
## డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్
ఐఎస్ఆర్ఓ : షార్ సెంటర్
శ్రీహరికోట పోస్టు - 524124 ఆం. ప్ర.

Advt. No. PT/138/85 తేది : 1.4.1985

ఈ క్రింది వాటికోసం భారత రాష్ట్రపతి తరపున హెడ్, పర్చేజ్ & స్టోర్సు, షార్ సెంటర్, శ్రీహరికోట వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి.

1. No. PC/84/L-15202 :- Fabrication of Mild Steel Cylindrical welded horizontal oil storage Tank for of litres 50,000 of 5W7 Oil. Qty : 1 unit.

2. No. PD/85/Z-000.1 :- Supply of Paints : Synthetic enamel point, Oil bound distemper, Cement based paints, Plastic emulsion paints and Flat oil Paints,

3. No. PC/85/A-00058 :- Water tender with a tank capacity of not less than 6000 ltrs Qty. 1 No.

4. No. FE/85/V-10000 :- Video Projection system Qty. 3 Nos.

పై ఐటం యొక్క పూర్తి స్పెసిఫికేషన్‌లను దెబ్బ టెండరు డాక్యుమెంట్లకుగాను 1వ ఐటంకు రు. 20/- మరియు 2 నుండి 4 వరకు గల ఐటములకు ఒక్కొక్కదానికి రు. 50/- బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీహరికోటనందు చెల్లింపబడునట్లు అకౌంట్సు ఆఫీసర్, షార్ సెంటర్ పేరుతో డి. డి వాటితోపాటు అభ్యర్థన పెట్టుకొని హెడ్, పర్చేజ్ & స్టోర్సు, షార్ సెంటర్, శ్రీహరికోట పోస్టు-524124, నెల్లూరుజిల్లా (ఆం. ప్ర.) నుండి పొందవచ్చును. అటువంటి అభ్యర్థనలు గల కవరుపైన "Request for Tender Documents" అని వ్రాసి పంపాలి. టెండరు దరఖాస్తు డి. డి రూపంలో మాత్రమే పంపాలి. ఏ ఇతర విధములైన చెల్లింపులు అంగీకరించబడవు. టెండరు డాక్యుమెంట్లు కోరేటప్పుడు మా పైలు రిఫరెన్సు నెంబరును తెలియజేయాలి. స్వదేశంలో దొరకనటువంటి ఐటముల విషయంలో దిగుమతి లైసెన్సు ఇవ్వబడుతుంది. సీలువేసిన టెండర్లు చేరుటకు గడువు తేది 3-6-85 బాదు మ. 12 గం. మరియు టెండర్లు అదేరోజు మ. 3 గం.లకు తెరవబడును. గడువు తేది ఎట్టి పరిస్థితులలోను పొడిగింపబడదు. ఏ కారణములు తెలుపకుండగనే ఎదేని లేదా అన్ని టెండర్లను అంగీకరించు లేదా తిరస్కరించు అధికారము రిజర్వ్ చేసుకోబడినది.

davp 643 (10) 85

# విశాఖలో దొంగ తూనికలు కొలతల వ్యాపారం జోరు!

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విశాఖపట్నం, ఏప్రిల్ 18: ఇక్కడ ప్రైవేటు రంగంలోనూ, ప్రభుత్వ రంగంలోనూ కూడా దొంగ తూనికలు, కొలతల వ్యాపారం విస్తృతంగా సాగుతోంది. దొంగ తూనికలు కొలతల వ్యాపారాన్ని ఎప్పటికప్పుడు తనిఖీచేసి, వారిపై తగు చర్యలు తీసుకోవడానికి, జరిమానాలు వేయడానికి ప్రభుత్వంవారి తూనికలు కొలతల శాఖ అనేది ఒకటి వుంది. తూనికలు కొలతలలో ఇంత మోసం బహిరంగంగా జరుగుతూవుంటే ఈ ప్రభుత్వ శాఖ ఏమి చేస్తున్నదీ తెలియక ప్రజలు తికమకపడుతున్నారు.

ఇటీవల "తూనికలు-కొలతల శాఖ" వారు ప్రకటనలో "వినియోగదారుల హక్కులని కాపాడటమే మా శాఖ లక్ష్యం" అని ప్రకటించారు. ఇక్కడి హుర్జా మార్కెట్లలో కాని, సుదుపాం మార్కెట్‌లో కాని కూరగాయలు అమ్మే వారి వద్ద తూనిక గుర్తు వుండవు రాళ్లు, ఇనుపముక్కలు తూకానికి వాడతారు. ప్రైవేటు పాల వ్యాపారస్థులు కొలతలో రకరకాలగా సరుకు, చిన్న చిన్న గిన్నెలు వాడతారు. కొన్ని కొట్లమీద సెయ్యి మానె అమ్మినపుడు రకరకాల తూనికలు. కొలతలు వాడతారు. ఇవి అన్నీ కూడా వినియోగదారులలో అనుమానాల్ని కలిగిస్తూ వుంటాయి.

ఇది అంతా ప్రైవేటు రంగానికి సంబంధించినది. ఇక ప్రభుత్వరంగానికి వస్తే సివిల్ సప్లయి దుకాణాలు అమ్మేవాటిలోని, పంచదార విషయంలో కూడా ఇదే విధమయిన అనుమానాలు వినియోగదారులకు కలుగుతూ వుంటాయి. ఈ అనుమానాలకి కారణం మనకెరుక. పంచదారకొని ఒకరోజు ఇంటివద్ద కూర్చితే ఒక విధంగానూ, మరొక రోజున కూర్చితే మరొక విధంగానూ వుంటుంది. ఈదొంగ కొలతల విషయంలో అర్థం లేని తికమక విశృంఖలంగా సాగుతోంది. విశాఖపట్నంలో సివిల్ సప్లయిలవారి కిరోసిన్ అమ్మడానికి పట్టణం అంతటా రోడ్డుమధ్య ఏడుగురు తిరుగుతూ వుంటాయి. వీళ్ల 5 లీటర్ల కిరోసిన్ అని మనకి ఇస్తే అది 4 కాలానికి 4 లీటర్లే వుంటుంది. నిజమయిన కొలతలు ఎవరయినా తెచ్చి, దొంగలని పైటపెట్టినా వారికి అంతవుండదు. మా కొలత ఇదే, నా పేరూ చిరునామా ఇస్తాను, కలక్టర్‌కి ఫిర్యాదు చేసుకోండి!" అంటూ ధైర్యంగా చెప్తున్నాడు అటు సివిల్ సప్లయి అధికారులకాని, ఇటు "తూనికలు-కొలతలశాఖ" వారు కాని వారి తోలికి పోయినట్లు కన్పడదు.

విశాఖపట్నంలో అడోలికి వున్న మీటర్లు అలంకారప్రాయం! అడోలో వాటికి ఎటువంటి సంబంధం, అవసరం వుండదు. వినియోగదారు తామువెళ్ళవలసిన ప్రాంతం చెప్పి బేరం అడుగుకోవలసి వుంటుంది. ఈ రేటు సాధారణంగా మీటరు కనపడితే చార్జీకి ఒకటిన్నరదినుంచి రెండున్నర రెట్లు వుంటుంది. "మీటరు రేటుపై కట్టండి" అని చెప్పడం సాధారణ వివరణం. ఆటో మీటర్లుకూడా తూనికలు కొలతలశాఖ క్రిందనే వస్తాయి. అయినా ఎవరి దారిన వారు పోలేరు. సాధారణంగా ఒకరివాకి మరొకరు అడురాదు.

దొంగవ్యాపారం సాగించేవారు వినియోగదారులకి కాని, ప్రభుత్వ ఉద్యోగులకి కాని భయపడకపోవడానికి వేరే కారణాలు వున్నాయి. పైని నుదించిన దొంగ వ్యాపారాలు చేస్తున్న వారందరికీ వేరు వేరు సంఘాలు వుంటాయి. వారికి రాజకీయ కార్యకర్తలు అధ్యక్షులుగానో, కార్యదర్శులుగానో వుంటారు దొంగ తూకాలు, దొంగ కొలతలు సాగిస్తున్న వివిధ వ్యాపారులు ఇట్టి అధికారులకి అప్పగించినా చలించరు. కదా వారి కొంతమందికి సోకుతుంది. వారి సంఘాధ్యక్షుడు మరి పది మందిని వెంట పెట్టుకొని అధికారుల ముందు ప్రత్యక్షం. సదురాడు దొంగ వ్యాపారం సాగించే వారంతా సమ్మె చేయవచ్చు. అధికారులు కార్యాలయముందు "ధర్నా" చేయవచ్చు. పట్టణంలో పెద్ద ఊరేగింపుగా వచ్చి ప్రభుత్వ కార్యాలయం ముందు అల్లరి చేయవచ్చు. ఈ పరిణామాలకి భయపడి అధికారులు ప్రజల ఫిర్యాదులపై సాధారణంగా దృష్టి తీసుకోరు. దొంగ వ్యాపారం సాగించే వారి పాపాల్ని భరించే పూచీ ఒక రాజకీయపక్షం వహిస్తే ఆ పార్టీని అన్ని వేళలా బలపరచే పూచీ ఈ సంఘం వహిస్తుంది. వినియోగదారులు కూడా సంఘాలు పున్నా వారి మధ్య ఇన్నిపుట్టుకొనే 'తరంగం' ఏదీ వుండదు కనుక వినియోగదారుల సంఘాలు పటిష్టంగా పనిచేయవు.

విశాఖపట్నంలో దొంగ తూకాలు-కొలతల విషయం, ఆటో మీటర్ల విషయం వినియోగదార్లకి తలనొప్పి సమస్యగా తయారయింది. "మీ కిష్టమయిన ప్రభుత్వాధికార్లకి ఫిర్యాదు చేసుకోండి" అంటూ వినియోగదారుల్ని వీడు వదే వదే బాధలెండి చేస్తూవుండడం ప్రభుత్వ ప్రతిష్టకే భంగం. ఈ పరిస్థితులలో మార్పు రావాలంటే విశాఖపట్నంలో సివిల్ సప్లయిస్ అధికారులు, తూనికలు, కొలతల శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు శ్రద్ధ వహించి పటిష్టంగా వ్యవహరించవలసి వుంది.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో 'గాంధి కథ' మహాత్మాగాంధి జీవిత చరిత్ర గ్రంథావిష్కరణ సభలో ప్రసంగిస్తున్న సభాధ్యక్షుడు విద్యాశాఖ కార్యదర్శి శ్రీ వి.పి రామారావు. చిత్రంలో ఎడమనుంచి శ్రీ జి. నారాయణరావు (అసెంబ్లీ స్పీకరు) ప్రొఫెసర్ చంద్రశేఖరరావు, నిలయ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు.

# గాంధీ కథ ఆవిష్కరణ సభ

హైదరాబాద్ ఏప్రిల్ 18: "నేటి కలుషిత వాతావరణంలో గాంధీజీ ప్రవచించిన సిద్ధాంతాలు బోధనలు ప్రచారం చేయవలసిన అవసరం ఎంతో ఉన్నదని రాష్ట్ర విధానసభ స్పీకర్ శ్రీ జి. నారాయణరావు "గాంధీ కథ" అనే గాంధి జీవితచరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ అన్నారు. శ్రీ కె. ఎస్. అదాల్యులు ఆంగ్లంలో వ్రాసిన ఈ గ్రంథాన్ని శ్రీ ఎం.ఎల్. నరసింహారావు. శ్రీ అప్పిరాజు జనార్దనరావు తెలుగులోకి అనువదించారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో జరిగిన ఈ సభకు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ వి పి. రామారావు అధ్యక్షత వహించారు. హైదరాబాదు విశ్వవిద్యాలయం సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఆర్. వి.ఆర్. చంద్రశేఖరరావు మాట్లాడుతూ గాంధి జీవితం పరివర్తన కార్యదర్శి ఈనాడు ప్రపంచమంతటా వివిధ దేశాలలో గాంధి సిద్ధాంతాలను గురించి అత్యంత ఆసక్తితో అధ్యయనం చేయబడుతున్నదని అన్నారు. శ్రీ కె.ఎస్. అదాల్ము మాట్లాడుతూ హైస్కూలు విద్యార్థులకు ఉపయోగపడే రీతిలో సరళమైన భాషలో ఈ గ్రంథం రచించామని అన్నారు తొలుత శ్రీ ఎంఎల్. నరసింహారావు స్వాగతం చెప్పారు. రాష్ట్ర సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ వేణుగోపాలరావు వందన సమర్పణ చేసారు.

# రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవికి సన్మానం

హైదరాబాదు, ఏప్రిల్ 18 టి.వి.లో సైతం కుటుంబ సభ్యులతో చదిన చిత్రాలను చూడాలంటే చాలా ఇబ్బందిగా వుందని జస్టిస్ కె. పున్నయ్య, ప్రముఖ రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవి గారికి జరిగిన అభినందన సభలో అన్నారు. అభినందన, వంశీ, రేలంగి అల్ట్ అకాడమీ కలిసి ప్రాంతీయ సెన్సార్ బోర్డు సభ్యులుగా ఎన్నికైన కుమారి సీతాదేవిని సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ కె. పున్నయ్య మాట్లాడుతూ. సీతాదేవి గారి లాంటి గుండె ధైర్యం గల వ్యక్తి సెన్సార్ బోర్డు సభ్యులుగా నియమితులు కావటం తెలుగు చలనచిత్ర ప్రేక్షకుల అదృష్టమన్నారు. ఆమె "మరీచిక" నవలను ప్రభుత్వం నిషేధించినప్పుడు కూడా ఆమె చలించలేదన్నారు. కొన్ని ఆశయాలకు, సిద్ధాంతాలకు, నిస్వార్థ సేవకు కట్టుబడిన వ్యక్తి సీతాదేవి గారిని ప్రశంసించారు. సెన్సార్ బోర్డు కూడా ముందుగా నిక్కచ్చియిన కొన్ని సిద్ధాంతాలను చలనచిత్రాలు తీసే వారికి తెలియపరచ వలసిన అవసరం ఎంతైనా వుందని శ్రీ ఎం.వి. నారాయణరావు చెప్పారు, సెన్సార్ అయిన చిత్రాలను టి.వి. ప్రసారించడానికి తిరిగి సెన్సార్ చేసే విధానం దూరదర్శన్ ప్రవేశ పెట్టిందని, దానిలో జాతీయ సమైక్యతనికి కూడా అయన తెలియ చేశారు. ప్రస్తుతం కుటుంబ పరంగా దూరదర్శన్ చిత్రాలను ప్రేక్షకులకు చూపెట్టడమే దూరదర్శన్ లక్ష్యమన్నారు. శ్రీమతి కింద పరిచే చిత్రాలను సమూలంగా నిరసించవలసిన అవసరం సంఘంలో ప్రతివ్యక్తి బాధ్యత అవి, అది జరగర పోతే బజార్లో టి.వి.లో సైతం కుటుంబ సభ్యులతో చదిన చిత్రాలను చూడాలంటే చాలా ఇబ్బందిగా వుందని జస్టిస్ కె. పున్నయ్య, ప్రముఖ రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవి గారికి జరిగిన అభినందన సభలో అన్నారు. అభినందన, వంశీ, రేలంగి అల్ట్ అకాడమీ కలిసి ప్రాంతీయ సెన్సార్ బోర్డు సభ్యులుగా ఎన్నికైన కుమారి సీతాదేవిని సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ కె. పున్నయ్య మాట్లాడుతూ. సీతాదేవి గారి లాంటి గుండె ధైర్యం గల వ్యక్తి సెన్సార్ బోర్డు సభ్యులుగా నియమితులు కావటం తెలుగు చలనచిత్ర ప్రేక్షకుల అదృష్టమన్నారు. ఆమె "మరీచిక" నవలను ప్రభుత్వం నిషేధించినప్పుడు కూడా ఆమె చలించలేదన్నారు. కొన్ని ఆశయాలకు, సిద్ధాంతాలకు, నిస్వార్థ సేవకు కట్టుబడిన వ్యక్తి సీతాదేవి గారిని ప్రశంసించారు. సెన్సార్ బోర్డు కూడా ముందుగా నిక్కచ్చియిన కొన్ని సిద్ధాంతాలను చలనచిత్రాలు తీసే వారికి తెలియపరచ వలసిన అవసరం ఎంతైనా వుందని శ్రీ ఎం,వి. నారాయణరావు చెప్పారు, సెన్సార్ అయిన చిత్రాలను టి.వి. ప్రసారించడానికి తిరిగి సెన్సార్ చేసే విధానం దూరదర్శన్ ప్రవేశ పెట్టిందని, దానిలో జాతీయ సమైక్యతనికి కూడా అయన తెలియ చేశారు. ప్రస్తుతం కుటుంబ పరంగా దూరదర్శన్ చిత్రాలను ప్రేక్షకులకు చూపెట్టడమే దూరదర్శన్ లక్ష్యమన్నారు. శ్రీమతి కింద పరిచే చిత్రాలను సమూలంగా నిరసించవలసిన అవసరం సంఘంలో ప్రతివ్యక్తి బాధ్యత అవి, అది జరగర పోతే బజార్లో

# జంట నగరాలలో సినిమాలు

**తెలుగు:**

జాతి - కాంతి, రాజేశ్వర్, శ్రీరమణ, కల్పన, సత్యం, ఆరాధన, అమరావతి గీత
చిరంజీవి - సంధ్య-35, ప్రభాత్ మీరాడిల్స్, కోహినూర్, జ్యోతి, నర్తకి కోణార్క్, రామ్, టీమహాల్.
మహాసంగ్రామం - కాదా.
బ్రహ్మచారి - సుభాష్,మీరా.
మావాళ్లలో గోపాలుడు - శ్రీనివాస, మనోహర్, శ్రీదేవి,
మాంగల్య బంధం - సంఘం, శ్రీకృష్ణ చిత్రమందిర్ చిత్రాలు.
ఇంజర్ - దీపక్, అజంతా,
స్వయవరం - సుదర్శన్ 70.
కొంగుముడి - అమర్
మాంగల్యబలం - సంధ్య-70, అంజలి
వస్తాడ్ - వెంకటేశ్.
భార్యాభర్తల బంధం - సుదర్శన్-35
దొంగ - దేవి
మయూరి - తారకరామ,
న్యాయం మీరే చెప్పాలి - ప్రభాత్
మంగమ్మగారి మనవడు - సుదా 35
సేరిస్టుడు - దాలాజీ
సీతారాములు - యోధ

**హిందీ:**

హాకీకర్ - ప్రభాత్-70 అజా. రాజడీలక్స్, అందా. విమల్. మిలన్, రమిల్ షాడ్.
యాదోంకిబారాత్ - గోకుల్, నవరంగ్.
వక్తకేసనం - సూరజ్
దోరాహా - సాలన్
మోహబూబ్ - అజంతా
మనోహర్ - రాయల్
అందాజ - లత
జంట్లీ - విక్రాంతి
అదాలత్ - ఆనంద్
కూలీ - రామకృష్ణ-70
జుబుంది - వాణి
కర్మయుద్ధ - ప్రభాత్-35, సరదాత్, సల్మా - సప్న, మంజా.
బరిదాన్ - జమ్మూద్. అంబా
ఏయితబార్ - దిల్‌షాద్.
అందీ.నుపాన్ - సంతోష్
తవాయిఫ్ - మహేశ్వరి.
శివాజీ ఇన్‌సిఫ్ - సూర్య-70
పాహెల్ - మహేశ్వరి,
ప్యార్‌జిందగీహై - రామకృష్ణ-35,

**తమిళం:**

[illegible] - ప్రభాత్-70 [illegible]
[illegible] - సంగీత-70
[illegible] - షాలిమార్
టూస్టార్ - టివోలి
సూపర్‌మాన్ రిమూవీ - కిశోర్
పవన్ గోడ్సీ మెస్మెరిక్ తైన - లిబర్టీ
టు బెడ్ ఆర్ నాట్ టు బెడ్ - శ్రీలా దా
ప్యారిస్‌బతాయు - ప్రభాత్-70, స్టెర్లింగ్, ఆనంద్.
రెడ్‌వాలీ - పద్మావతి
మాగ్నిఫిషియంట్ బాడీగార్డ్స్ - వెంకటరమణ

# ఉదయం సినిమాలు

**తెలుగు:**

చిరంజీవి - రామకృష్ణ-70
ఇదో ప్రేమచరిత్ర - చిత్రాలి,
బ్రహ్మచారి - అజంతా
నవమోహినీ - మీరా
దేవి శ్రీదేవి - విక్రాంతి
డార్లింగ్ డార్లింగ్ - గోకుల్
కాదా - క్యాప్
పెత్తందార్లు - దీపక్
సువర్ణసుందరి - సంధ్య-70
లోగట్టుపెరుమాళ్ళకెరు - శ్రీనివాసవి
వాల్మీకి - శ్రీదే
మావాళ్లలో గోపాలుడు - సుభాష్, అమరావతి.
మాంగల్య బంధం - అంజలి, తారకరామ,
పల్లెటూరి సింహం - నవరంగ్
బంధాలు-అనుబంధాలు - బాలాజీ.
చిత్రమాల - దేవి,
మిస్సమ్మ - వెంకటేశ
అగ్నిపర్వతం - సుదర్శన్-70
వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర - రామకృష్ణ-35
వస్తాడ్ - లత, సంగం, మనోహర్

**హిందీ:**

సుదర్శన్-35
సురక్ష - విమల్
బహూకి అవాజ్ - సప్న
పూనమ్ - ఆనంద్
ప్యార్ జిందగీహై - మిలన్
గుమినామ్ - రాజడీలక్స్
మేరా ఇంతేకాం - ప్రభాత్-70. (11.00 1.30)
చోరోంకి భాదాత్ - దిల్‌షాద్
బేమిసాల్ - జమ్మూద్.
గుంగుగాకి అవాజ్ - పాలస్.
ఆరోకి అవాజ్ - వంతోష్
కసం పైదాకర్నే వాలెకి - పరిమేశ్
లోరీ - అంజా
కర్మాని - మహేశ్వరి

# శానిటరీ ఇన్‌స్పెక్టర్ల పరీక్షలు

హైదరాబాదు, ఏప్రిల్ 18: శానిటరీ ఇన్‌స్పెక్టర్ సర్టిఫికేట్ కోర్సుకు 1975 మే లో జరిగే అనుబంధ పరీక్షలకు దరఖాస్తులను పంపుకొనడానికి ఆఖరు తేదీని ఏప్రిల్ 20 వ తేదీ వరకు పొడిగించారని, ఆ తేదీలోపల దరఖాస్తులను ఆయా వైద్య కళాశాలల ప్రిన్సిపాల్‌కు పంపించుకోవాలని వైద్య సంక్షేమ శాఖ డైరెక్టరు తెలియ చేస్తున్నారు.

# కార్యాలయం మార్పు

రంగారెడ్డి వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కార్యాలయాన్ని మహావీర్ మార్గలో 16-1-200 సంఖ్యగల గృహంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ సేఫ్టి అండ్ ఫ్రొడక్టివిటీ కార్యాలయం ఆవరణలోనికి మార్చారు.

# సైన్యంలో రిక్రూట్‌మెంట్

సికిందరాబాద్‌లోని ప్రాంతి రిక్రూట్ మెంట్ ఆఫీసరు ఈ నెల 26 నుండి 29 వరకు విశాఖపట్నంలో సైన్యంలోకి రిక్రూట్ చెయ్యడానికి వెడుతున్నారు.

శారీర ఆరోగ్య పరీక్ష జరిగిన తరవాత అభ్యర్థులకు రెక్కల రాత పరీక్ష ఉంటుంది. ఎంపిక అయిన అభ్యర్థులకు ఉద్యోగపత్రాలు, రైలు టికెట్లిచ్చి డ్యూటీలో చేరవలసిన స్థలాలకు పంపుతారు.

9 వ తరగతి వరకు చదువుకొంటే అభ్యర్థుల వయసు 16 నుండి 20 మధ్య ఉండాలి. ఎస్. ఎస్. సి. పాసయిన వారికి 21 దాకా ఉండవచ్చు. 8 చదువు చదువుకొన్న వారికి భాగాలు లేవు.

# మెజిస్ట్రేటు విచారణ

హైదరాబాద్, ఏప్రిల్ 18: కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకా కార్యాలయంలో ఏప్రిల్ 20వ తేదీన ఉదయం 11 గంటలకు ఆదోని సబ్ డివిజనల్ మెజిస్ట్రేటు గత మార్చి 18వ తేదీన ఈ తాలూకాకు చెందిన గద్దికాల గ్రామములో మారెమ్మ జాతర సందర్భంగా పోలీసు కాల్పులకు దారితీసిన సంఘర్షణలపై దర్యాప్తు చేస్తాడు. ఆసక్తిగల వ్యక్తులు ఆదోని సబ్‌డివిజనల్ మెజిస్ట్రేటు ముందు పత్తికొండ తాలూకా కార్యాలయములో ఏప్రిల్ 20వ తేదీ ఉదయం 11గం. లకు వ్యక్తిగతంగా కలిసి వివరాలు తెలుపవచ్చును.

# 250 గొట్టపు బావులు

కర్నూలు సమితిలో 250 గొట్టపు బావులు ఏర్పాటు చేశారని సమితి అధ్యక్షుడు శ్రీ రామచంద్రారెడ్డి తెలియచేశారు. స్థానిక గొట్టపుబావులనింటిని అన్ని గ్రామాలకు వెళ్లి తనిఖీ చేసిన అనంతరం యుద్ధప్రాతిపదికపై వాటికి మరమత్తులు చేశారని అన్నారు. డు. 6లక్షల అంచనా వ్యయంతో ఎర్రకృష్ణ తాండ సుదిరెడ్డి పల్లి, ఆదంపల్లి, పశుపుల గ్రామాలతో 40 సాముదాయిక టిపిపాడుదల బావులు చేపట్టారు.

పానాజి, ఏప్రిల్ 18

గోవా మంత్రివర్గంలో మరో ముగ్గురు మంత్రులను నేర్పుకున్నారు. దీనితోమంత్రి వర్గ సభ్యులసంఖ్య 6కు పెరిగింది.

లెఫ్టినెంట్ గవర్నరు డాక్టర్ గోపాల్ సింగ్ కొత్తమంత్రులచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

# భారత ఆర్థికస్థితికి అమెరికా పత్రిక ప్రశంస

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ ఏప్రిల్ 18: 7వ ప్రణాళిక మొదటి సంవత్సరంలోకి ప్రవేశించిన భారత ఆర్థిక వ్యవస్థను పొగిడి పొగిడి అని అమెరికా పత్రిక ప్రశంసించింది.

1960వ దశకంలోను, అంతర్యాతను విలకడయిన అభివృద్ధి సాధించడానికి భారత ఆర్థిక వ్యవస్థ అనుగుణంగా ఉందని వాషింగ్టన్ నుండి వెలువడే ఆ వైమానిక పత్రిక కితాబు నిచ్చింది.

గత దశాబ్దమును గురించి ఆ పత్రిక అనుకోలిస్తూ గత పదేండ్లలోను ఆర్థికశాస్త్ర వృద్ధిని సాధించడమేగాక వైవిధ్యాన్ని ఎక్కువ చేయడం అటుపోట్లకు దెబ్బతిని స్థితిని తగ్గించడం జరిగిందని వ్రాసింది.

విస్తరించిన విదేశీ పెట్టుబడుల, భారత ఆర్థిక వ్యవస్థ దిటవు. దేశ ఆర్థిక విధాన పరిధిలో దానికి అనువయ స్వరూపం కల్గించింది.

భారతదేశంలో ప్రత్యక్ష పెట్టుబడి పెరిగిందనీ, భారత సంస్థలు విదేశాలలోకి వెళ్ళడం, విదేశీ సంస్థలు భారతదేశంలో కొత్త ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పడం జరిగిందని ఆ పత్రిక వ్రాసింది.

భారతదేశంలో పెట్టుబడి అవకాశాలు జపానకు ఉత్సాహం కల్గించాయి, అని ఆ పత్రిక వ్రాసింది.

ప్రస్తుత ఆర్థికాభివృద్ధి స్థాయి దేశంలో జీవన ప్రమాణాన్ని దాగా పెంచే అవకాశం కల్పిస్తోందని, ప్రపంచంలో భాషా ప్రతిష్టమ పెంచుతుందని కూడా అందులో సూచించబడింది. భారతదేశాన్ని పేద సమాజంగా పరిగణించడం ఇక వాస్తవికం కాకపోవచ్చని ఆ పత్రిక సంస్కృతి వ్యక్తం చేసింది.

అయితే ప్రపంచస్థాయిలోనూ అంతర్జాతీయ వివిధ వస్తువుల ధరల పరిణామంలో అసమర్థత చూపుతూ కొన్ని పెద్ద పబ్లిక్ రంగసంస్థల్లో ఎక్కువగా ఉందని కూడా ఆ పత్రిక వ్రాసింది.

విదేశీ సంస్థల సహాయం కోరే వర్ధమాన దేశాలలో భారతదేశం పోటీలో ఉన్నందువల్ల భారతదేశంతనకిందినలను సవరించుకొని అంతర్జాతీయ సంస్థలు భారతదేశంలో పెట్టుబడుల్ని ఎక్కువ అభివృద్ధిచేయవచ్చు అని ఆ పత్రిక వాదించింది.

భారతదేశం వివిధ వస్తువుల ధరల పతనాలను తగ్గించకపోతే ఎగుమతులలో పోటీని ఎక్కువచేసే సామర్థ్యంమీద చాలా ఆధారపడి ఉంటుందని ఆ పత్రిక సూచించింది.

అంతర్జాతీయ పరిస్థితి భారతదేశంతో అనుసంధిస్తూ ఆ పత్రిక - రెండూ పెద్దగా పడడానికి వ్యతిరేకపడుతుందని, అది భారత దేశం తీసుకున్న తర్కబద్ధమేనగాక ప్రపంచ ఆర్థికస్థితి అభివృద్ధి చెందడం మీద, పారిశ్రామిక దేశాలు దిగుమతులకు సిద్ధపడడంమీద ఆధారపడి ఉంటుందని ఆ పత్రిక వ్రాసింది.

భారతదేశంలో పెట్టుబడి అవకాశాలు జపానకు ఉత్సాహం కల్గించాయి, అని ఆ పత్రిక వ్రాసింది.

ప్రస్తుత ఆర్థికాభివృద్ధి స్థాయి దేశంలో జీవన ప్రమాణాన్ని దాగా పెంచే అవకాశం కల్పిస్తోందని, ప్రపంచంలో భాషా ప్రతిష్టమ పెంచుతుందని కూడా అందులో సూచించబడింది. భారతదేశాన్ని పేద సమాజంగా పరిగణించడం ఇక వాస్తవికం కాకపోవచ్చని ఆ పత్రిక సంస్కృతి వ్యక్తం చేయబడింది.


నేడే బ్రహ్మాండమయిన విడుదల!

ఒళ్లు గగుర్పొడిచే సన్నివేశాలతో కూడిన గొప్ప యాక్షన్ చిత్రం.

"మరీచిక"

కా॥ జితేంద్ర, జయప్రద, రాజ్‌బబ్బర్, ప్రసన్న, అప్రాణి, బిందు, ప్రేంచోప్రా, ఓం శివపురి & సుజిత్ కుమార్.

నేడు, రేపు & ఆదివారం రోజూ 4 ఆటలు

ప్రభాత్ 70 ఎంఎం.ఎ/సి 11-30 3-00 6-00 9-00
లంబా 70 ఎంఎం 3-00 6-00 9-00
విమల్ 70 ఎంఎం, ఎ/సి
రాజాడీలక్స్ 12.00 3-30 6-30 9-30
ఆషా మిలన్ 70 ఎంఎం 11-30 2-45 6-00 9-00
షాం ఎ/సి 12.15 3.15 6-30 9-15
కమల్ 12.15 3-15 6-30 9-15

అడ్వాన్సు బుకింగ్: ప్రభాత్ 70 ఎంఎం ఉ. 11.30 నుండి 1 గం. వరకు లంబాలో ఉ. 11 నుండి 1 గం. వరకు, మిగతా థియేటర్లలో ఉ. 11 నుండి 1 గం & సా. 4 నుండి 6 గం. వరకు గలదు. — శ్రీ నిత్యానంద్ ఫిలింస్ రిలీజ్


# శ్రీలంక హైకమీషనర్ జ్యోతింద్రనాథ్ దీక్షిత్ నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ప్రస్తుతం అఫనిస్తాన్‌కు రాయబారిగా వ్యవహరిస్తున్న శ్రీ జ్యోతింద్రనాథ్ దీక్షిత్‌ను శ్రీలంకకు భారత హైకమీషనర్‌గా నియమించారు. శ్రీ సుర్ బిరీ జిత్ సింగ్ బాలివాల్, ఇప్పటివరకు ఈ పదవిని నిర్వహించారు, శ్రీ దీక్షిత్ త్వరలోనే తమ నూతన పదవీ బాధ్యతలను స్వీకరిస్తారు.

# చెరువులు,బావులు ఇంకిపోయాయి బత్తాయి చెట్లు ఎండిపోతున్నాయి

కింగనమల, ఏప్రిల్ 18

ఎండలు మండుతున్నకొద్దీ కింగనమల తాలూకాలో భూగర్భజలాలు పాతాళానికి యింకిపోతున్నాయి తాలూకాలోని అనేక ప్రాంతాలలో మంచినీటి బావుల్లో నీరు అడుగంటి పోయింది. మేత దొరకని ఎండిపుల్లలు బక్కచిక్కి కసాయి కిబేళాలకు చేరుకుంటున్నాయి. దీనివలన పొలాల వంకచూస్తూ అన్నదాత రైతు గుండెలు బాదుకుంటున్నాడు.

ఈ తాలూకాలో 1981 నుంచి సగటు వర్షపాతం ఏ యేటికి ఆ ఏడు తగ్గుముఖం పడుతూనే వున్నది. 1981 లో 706 మిల్లీ మీటర్లుగా నమోదయిన వర్షపాతం 1984 లో 260 కి పడిపోయింది. వర్షాభావంవల్ల బావులలో నీరు యింకిపోయింది. బోరింగు బావుల్లోనూ నీరు లేదు. కింగనమల తాలూకాలో పేడుకెనగ, వరి, బత్తాయి ముఖ్యపంటలు. ఈ రబ్బీలో సుమారు 1500 హెక్టార్లలో వరి 12 వందల హెక్టార్లలో బత్తాయి పెట్టారు.

చిన్నసుట్టగొంది, తాయనపల్లి, పెద్దమల్లగొంది, నర్సాపురం పెరవలి, నాయనపల్లె, ముద్దలపల్లె, వెంకటాపల్లెనడిమి దొడ్డి యితర గ్రామాలలో రైతులు తమ సేద్యపు బావులలో బోర్లు వేసుకుని బత్తాయి పంట వేసుకున్నారు. బోరులు వేసిన బావుల్లోనూ నీరు లేకపోవడంతో బత్తాయిలోటలు ఎండిపోతున్నాయి.

రంగాపురం, గుడుగుంట్ల, గోవిందరాయనిపేట, పోదనపల్లె, నర్సాపురం, పెద్దమల్లగొంది, వర్షం తడితర గ్రామాలలో ప్రజలు పశువులు మందినీటికోసం అలమటించి పోతున్నారు.

తాలూకాలోని అతి పెద్దదయిన కింగనమల చెరువులో నీరు అడుగంటింది. కూడు నుంచి మెలువడేకొద్దిపాటినీరు ఏమూలకు చాలడంలేదు. ఆ చెరువుకింద నాలుగువేల ఎకరాల ఆయకట్టులో పైర్లు ఎండిపోతున్నాయి. ఈ చెరువుకు నీరు వదిలితే రైతుకూలీలు, పశువులు యింతగా అందోళన చెందాల్సిన పనిపుండదు. తిమ్మంపల్లె, చెన్నపల్లె చెరువులో నీరు బొత్తిగా లేదు. (కం)

డా అంబేద్కర్ పాటల రికార్డును ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి ఎన్ టి. ఆర్. సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీమతి ప్రతిభా భారతి, ఆర్ టి. సి. చైర్మన్ శ్రీ ఎ. కోటయ్య. న్యాయమూర్తి శ్రీ రామస్వామి చిత్రంలో ఉన్నారు


ఆంధ్రపత్రిక

12-18 ఏప్రిల్ సంచిక

ముఖ చిత్రం:
చిరంజీవి

కథలు: కృతజ్ఞత
రమ్య
బాధ్యత

సీరియల్స్: పడమట సంధ్యారాగం
రాగ సంధ్య
ప్రేమించవే మనసా....
మౌన విపంచి

వ్యాసాలు, శీర్షికలు:
నామోమితెని ద్విభాషి
జయదేవుడు బాషి
బానుమతి రామకృష్ణకు
కళాసాగర్ సత్కారం
న్యూఢిల్లీ లేఖ
ధర్మపథం;
వ్యక్తిగతం;
సినిమా విశేషాలు; మొ....

త్వరలో ప్రారంభం:
కొత్త సీరియల్
మల్లిక
రచన: యార్లగడ్డ మీరా